ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, ఏప్రిల్ 30, 2026 | సంపుటి - 22 | సంచిక 211 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# 95.1 శాతం ఉత్తీర్ణత



- తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల
- 96.26 శాతం ఉత్తీర్ణతతో ముందున్న బాలికలు
- ములుగు జిల్లా ఫస్ట్.. హైదరాబాద్ లాస్ట్

2లో

## నేడు ఏపి టెన్త్ ఫలితాలు విడుదల

- ఎక్స్ వేదికగా వెల్లడించిన మంత్రి లోకేశ్
- మనమిత్ర వాట్సాప్ నెం.9552300009 ద్వారా ఫలితాలు

# ఐదు రాష్ట్రాల్లో హ్యాట్రిక్ విజయం

- బిజెపి అధికారంలోకి రాబోతోంది
- మే4న ఫలితాలతో ఇది రూఢీ కానుంది
- బెంగాల్లో ఓటింగ్ పెరగడం ప్రజల ఉత్సాహానికి సంకేతం
- గంగా ఎక్స్‌ప్రెస్‌వేను ప్రారంభించిన ప్రధాని మోదీ



**లక్నో, ఏప్రిల్ 29(నినాదం):** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్‌లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, గత ఎన్నికల తరహాలో కాకుండా ఎలాంటి భయాలు లేని వాతావరణంలో ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకుంటున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రజాస్వామ్య పటిష్టతకు ఇది సంకేతమని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రజలంతా ఉత్సాహంతో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మే 4న ఐదు రాష్ట్రాల్లో బీజేపీ గెలిచి హాట్రిక్ సాధించనుందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని హర్దోయ్ లో 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను ప్రధాని బుధవారంనాడు ప్రారంభించారు.



రిటైర్డ్ ఉద్యోగులకు

## తీపి కబురు

- బకాయిల చెల్లింపులకు వేయికోట్ల విడుదల
- ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థిక శాఖ

**హైదరాబాద్, నినాదం:** ఇటీవల కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయం మేరకు తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా తొలివిడతలో బుధవారం వేయికోట్లను ఆర్థికశాఖ విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది.

2



సర్కార్ వారి

## మెట్రో

- ప్రభుత్వ పరమైన హైదరాబాద్ మెట్రో
- వందశాతం షేర్ల బదిలీ పూర్తి

**హైదరాబాద్, నినాదం:** హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ పరమైంది. ఎల్ అండ్ టీతో షేర్ల కొనుగోలు ఒప్పందం పక్రియ పూర్తయ్యింది. రూ.1,461.47 కోట్ల విలువైన వంద శాతం షేర్ల బదిలీ జరిగింది. ఈ ఒప్పందంపై హెచఎంఆరఎల్ తరపున ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, ఎల్ అండ్ టీ లిమిటెడ్ తరపున డీకే సేన్, ఎలఅండ్‌టీ మెట్రోరైలు హైదరాబాద్ లిమిటెడ్ తరపున కేవీబీ రెడ్డి సంతకాలు చేశారు.

2

వదంతులను నమ్మి

## అనవసర ఆందోళన వద్దు

- రాష్ట్రంలో తగినన్ని పెట్రో,డీజిల్ నిల్వలు
- అనూహ్యంగా పెరిగిన ఇంధన విక్రయాలు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం

### రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత లేదు

- కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

తుమ్మిడిహట్టి బ్యారేజ్ నిర్మాణానికి

# కార్యాచరణ

### 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రకు సమస్యరాదు

### ముంపు వాటిల్లితే పరిహారానికి ప్రభుత్వం సిద్ధం

- అధికారుల పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- కిషన్‌రెడ్డితో మాట్లాడి మహారాష్ట్రను ఒప్పించాలి
- మంత్రి ఉత్తమ్‌ను ఆదేశించిన సీఎం రేవంత్
- ప్రాణహితపై వెనక్కి తగ్గేది లేదు
- మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నాం
- ప్రతిపాదనలు సిద్ధం చేశాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణ కార్యాచరణ వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 150 మీటర్ల ఎత్తున నిర్మిస్తే మహారాష్ట్రలో పెద్దగా ముంపు ప్రభావం ఉండదని సిఎం అన్నారు. ఒకవేళ ముంపు వాటిల్లితే పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ బ్యారేజ్‌పై అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

2

**హైదరాబాద్,ఏప్రిల్ 29(నినాదం):** ప్రాణహిత`చేవెళ్ల ప్రాజెక్టుపై రూ.11 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. తుమ్మిడిహట్టి బ్యారేజ్ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి లేఖ రాయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సీఎం సూచించారు. ఇక్కడి నుంచి నీళ్లు తరలించడం సులవుగా ఉంటుందని అన్నారు. నీటి లభ్యత కూడా ఎక్కువేనని అన్నారు. అయితే ప్రాణహిత`చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.



పంచాయతీ అధికారులకు

## పదోన్నతులు

- సర్కార్ పచ్చజెండా

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ అధికారుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. గ్రామ పంచాయతీ అధికారుల పదోన్నతులకు తెలంగాణ సర్కార్ పచ్చ జెండా ఊపింది. జూనియర్ అసిస్టెంట్లు, జీపీవోలకు 60:40 నిష్పత్తిలో సీనియర్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు కల్పించాలని నిర్ణయించింది.

2



## జోరుగా ధాన్యం కొనుగోళ్లు

- 90 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం
- 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా
- మొత్తం 8,525 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- మిల్లులకు చేరిన 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం
- పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్

2



## 90శాతం పోలింగ్

- బెంగాల్లో ముగిసిన రెండోదశ ఎన్నికలు
- మరింత పెరిగే ఛాన్స్ ఉన్నట్లు వెల్లడి

**కోల్‌కతా, నినాదం:** పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ముగిసింది. 90 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. అయితే 6 గంటల లోపు క్యూలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం ఈసీ కల్పించడంతో పోలింగ్ శాతం పెరిగే అవకాశం ఉంది. పోలింగ్ సందర్భంగా చెదురుమదురు హింసాత్మక సంఘటనలు చేటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించడంతో ఓటింగ్ ఆలస్యంగా మొదలైంది. పలుచోట్ల బిజెపి, టిఎంసి కార్యకర్తలు ఘర్షణలకు దిగారు. సిఆర్‌పిఎఫ్ పోలీసుల అప్రమతతో ఉండడంతో పెద్దగా ఘర్షణలు చోటు చేసుకోలేదు.



అతిపెద్ద బ్రూయింగ్ కంపెనీ

## ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఏప్రిల్ 29(నినాదం):** ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్రూయింగ్ కంపెనీ హైనెకెన్ హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్టిక్ట్ లో 'హైనెకెన్ బిజినెస్ సర్వీసెస్ ఇండియా' పేరిట ఏర్పాటయ్యింది. దాదాపు 76వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన గ్లోబల్ కేపబిలిటీ 2లో..



జైళ్లశాఖ పాత్ర సమాజంలో

## కీలకం

2

ఖైదీలను సరిదిద్దే ప్రధాన బాధ్యత

ఢిల్లీ జైలు సిబ్బందికి శిక్షణ కార్యక్రమంలో డిజిపి

దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా

## కాంగ్రెస్‌దే విజయం

- బిజెపి కులమతాల పిచ్చి రేపుతోంది
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్



**నిజామాబాద్,ఏప్రిల్ 29(నినాదం):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బుధవారం ఉదయం నిజామాబాద్‌లో నూతన కాంగ్రెస్ కార్యాలయ భవనానికి మహేశ్ గౌడ్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని పదవిని కూడా రాహుల్ గాంధీ త్యాగం చేశారని.. దేశం మొత్తం ఆయనవైపు చూస్తోందన్నారు. దేశంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

తరువాయి 2లో..

# పార్టీ కోసం కష్టపడ్డవారికే పదవులు

- ఎంత సీనియర్ అయినా పట్టించుకోను
- ప్రజలకోసం పాటుపడుతూ..పార్టీ కోసం కష్టపడాల్సిందే
- దేశంలో అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ టిడిపి
- పార్టీ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు లోకేశ్ విశేష కృషి
- సామాన్య మహిళా కార్యకర్తకు పొలిట్‌బ్యూరోలో స్థానం కల్పించాం
- వచ్చే ఎన్నికల్లో ఇప్పటికన్నా రెట్టింపు ఓట్లు రాబట్టుకునేలా కృషి
- టిడిపి కార్యవర్గ ప్రమాణస్వీకారంలో చంద్రబాబు పిలుపు



**అమరావతి, నినాదం:** తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, రాష్ట్ర పురోగతికి కృషి చేసిన వారికే పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని తెలుగుదేశం అధ్యక్షుడు , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# అధికారం రావడం.. పోవడం రొటీన్



- హామీలు గుప్పించి..ప్రజలను మోసం చేస్తున్న రేవంత్
- కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగం అవుతామని కెసిఆర్ ఆనాడే హెచ్చరించారు
- సీఎంతో నాకేమీ వ్యక్తిగత పంచాయితీ లేదు..
- బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, నినాదం:** అధికారం రావడం పోవడం రొటీన్‌గా జరిగే తంతు అని బిఆరఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. నాయకులు, ప్రభుత్వాలు మారుతుంటాయి. ప్రజల స్థితిగతులు మారుతున్నాయా లేదా అని ఆలోచించడం లేదని తెలిపారు. బుధవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జాయినింగ్ కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. అధికారం తమకు కొత్తేం కాదని వెల్లడించారు. మొన్ననే తమ పార్టీ ఏర్పడి 25 ఏళ్లు పూర్తిచేసుకుందని గుర్తు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీతోపాటు బీఆరఎస్ మాత్రమే నిలబడ్డాయని చెప్పారు. అధికారంలోకి రాకుంటే కొంపలు అంటుకుపోతాయి అనుకోవద్దని నేతలకు సూచించారు.

తరువాయి 2లో..

## అధికారం రావడం.. పోవడం రొటీన్

గత ఎన్నికల సమయంలో కేసీఆర్ చిలుకకు చెప్పినట్లు చెప్పారని.. తొందరపడకండి ఆగమై ఓటు వేయకండి అని కేసీఆర్ కల్వకుర్తిలో చెప్పిన వీడియోను గుర్తు చేశారు. కేసీఆర్ రైతుబంధు ఇచ్చే సమయంలో ఆయన ఇంట్లో నుంచి ఇస్తున్నారా? అని ప్రశ్నించారు.. పెద్ద రైతులకు ఎందుకు ఇస్తున్నారు అంటూ అడిగారన్నారు. ఎన్ని విమర్శలు వచ్చినా రైతుబంధు మాత్రం కేసీఆర్ ఆపకుండా ఇచ్చేవారని తెలిపారు. ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో చూడాలని ప్రజలకు సూచించారు. చాలా నియోజకవర్గాల్లో కేసీఆర్ గెలిస్తే చాలు ఈ ఎమ్మెల్యే మాకొద్దు అనుకుని తమ ఎమ్మెల్యేలను ఓడగొట్టారని కేటీఆర్ అన్నారు. అలా బీఆరఎస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టడం వల్లే కేసీఆర్ సీఎం కాలేకపోయారని తెలిపారు. తర్వాత మనకు చాలా షాక్‌లు తగిలాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ఆ తర్వాత కేసీఆర్‌కి రెండోసారి ఫ్రాక్చర్ జరిగింది. మన పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారి వెళ్లిపోయారు. ఇక రేవంత్ రెడ్డి వి□ద నాకు గెట్టు పంచాయితీ లేదు. ఇంకా వేరే గొడవ ఏమి□ లేదు. కానీ ఇష్టం వచ్చినట్లు హామీ□లు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వాళ్లు జనాలను మోసం చేశారు. అన్న వదిన్నోకి పోతే ఉన్న వస్త్రం పోతుందని కేసీఆర్ చెప్పారు. కానీ మనం వినలేదు. ఎన్నికల ముందు కల్వకుర్తిలో సర్వే చేయించాం. మన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఓడిపోతాడని క్లియర్‌గా చెప్పారు. పదేళ్ల అధికారంలో ఉన్నారు కాబట్టి అధికార మార్పిడి కావాలని చాలా మంది జనాలు భావించారని కేటీఆర్ వివరించారు. బీఆరఎస్ ఎమ్మెల్యేలను ఓడగొట్టడం వల్లే కేసీఆర్ సీఎం కాలేకపోయారని కేటీఆర్ వెల్లడించారు.

## 95.1 శాతం ఉత్తీర్ణత

హైదరాబాద్,ఏప్రిల్29(నినాదం):తెలంగాణ పదో తరగతి పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం మధ్యాహ్నం ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం 95.1 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది 5 లక్షల 28 వేలకు పైగా విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాశారు. టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయిగా నిలిచింది. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 94.07 శాతం ఉత్తీర్ణత పొందారు. 5,731 స్కూళ్లలో వంద శాతం ఉత్తీర్ణత నమోదవగా.. 6 పాఠశాలల్లో సున్నా శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు విద్యాశాఖ వెల్లడించింది. పదో తరగతి ఫలితాలను 8096958096 అనే మీ సేవా వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చు. మీ సేవా వాట్సాప్ నెంబర్‌కు విద్యార్థులు హాయ్ అని మెసేజ్ టైప్ చేయాలి. తర్వాత ఎసఎస్సి రిజల్ట్స్ అని టైప్ చేసి హాల్ టికెట్ నెంబర్‌ను ఎంటర్ చేస్తే ఫలితాలను చూడొచ్చు. ఇకపోతే సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత సాధించారు. తెలుగుమీ డియం విద్యార్థుల్లో 89.14 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల్లో 95.86 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఉర్దూ మీడియం విద్యార్థుల్లో 86.71 శాతం నమోదయ్యింది. ములుగు జిల్లాలో అత్యధికంగా 99.30 శాతం ఉత్తీర్ణత సాధించారు. హైదరాబాద్ జిల్లాలో అత్యల్పంగా 89.23 శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. గ్రేడ్స్ మాత్రమే కాకుండా స్జబెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు.

## నేడు ఎపి టెన్త్ ఫలితాలు విడుదల

అమరావతి, నినాదం: ఏపీలో పదో తరగతి పరీక్ష ఫలితాలు గురువారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్.. ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. గురువారం ఉదయం 11 గంటలకు ఫలితాలు విడుదలవుతాయని మంత్రి వెల్లడించారు. స్కూల్ లాగిన్ ద్వారా హెడ్ మాస్టర్లు నేరుగా మార్కుల మెమోలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. విద్యార్థులు తమ ఫలితాలను వెబ్ సైట్‌లో చూసుకోవచ్చని మంత్రి తెలిపారు. అలాగే మనమిత్ర వాట్సాప్ నంబర్ 9552300009కు 'హాయ' మెసేజ్ చేసి ఫలితాలను చూడవచ్చన్నారు. లీప్ యాప్ ద్వారా కూడా విద్యార్థులు తమ రిజల్ట్స్‌ను తెలుసుకోవచ్చని మంత్రి లోకేశ్ వెల్లడించారు. ఈ ఏడాది రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 6.30 లక్షల మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాశారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పది పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షల ఫలితాల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఫలితాలు విడుదలైన వెంటనే అధికారిక వెబ్‌సైట్లలో హాల్ టికెట్ నంబర్ ఎంటర్ చేసి చెక్ చేసుకోవచ్చు.

## రిటైర్డ్ ఉద్యోగులకు తీపి కబురు

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టమైన ఆదేశాల మేరకు, ఉద్యోగుల పెండింగ్ బకాయిల కోసం రూ. 1000 కోట్ల నిధులను ప్రభుత్వం బుధవారం విడుదల చేసింది. ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా ఈ మేరకు నిధుల విడుదల చేయటం జరిగింది. గత ఏడాది ఉద్యోగ సంఘాలతో జరిగిన చర్చల సందర్భంగా ప్రభుత్వం నెలకు రూ. 700 కోట్లు విడుదల చేస్తామని హావి ఇచ్చింది. ఆ ప్రకారంగా మార్చి 2026 వరకు ప్రతినెల ఉద్యోగులకు ఇచ్చిన మాటను ప్రభుత్వం అమలు చేసింది. అయితే, ఉద్యోగుల ఆర్థిక అవసరాలను, వారు పడుతున్న ఇబ్బందులను స్వయంగా గమనించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఈ ఆర్థిక సంవత్సరం నుంచి ఆ మొత్తాన్ని రూ. 1000 కోట్లకు పెంచాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే ఏప్రిల్ నెలకు సంబంధించిన వెయ్యి కోట్ల రూపాయలను యుద్ధ ప్రాతిపదికన విడుదల చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల జీపీఎఫ్ బకాయిలను సర్కార్ చెల్లించింది. దీంతో 2025 అక్టోబర్ వరకు బకాయిలను ప్రభుత్వం క్లియర్ చేసింది. గతంలో ఉద్యోగులకు ఇచ్చిన హావి□ మేరకు ఇప్పటివరకు ప్రతి నెల ఉద్యోగుల బకాయిల కోసం ప్రభుత్వం రూ.700 కోట్ల చొప్పున చెల్లిస్తూ వస్తోంది.ఏప్రిల్ బకాయిల చెల్లింపులను రూ.700 కోట్ల నుంచి రూ.1000 కోట్లకు పెంచింది. మిగిలిన ఉద్యోగులకు సంబంధించి త్వరలోనే నెలకు వెయ్యి కోట్ల చెప్పున విడుదల చేస్తూ బకాయిలన్నింటినీ క్లియర్ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. ఉద్యోగుల మెడికల్ బిల్లులను కూడా ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా ప్రభుత్వం చెల్లిస్తోంది. అక్టోబర్ 2025 వరకు పెండింగ్‌లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలన్నింటినీ ఈ నిధులతో పూర్తిగా క్లియర్ చేశారు. తమ పదవీ విరమణ ప్రయోజనాల కోసం ఎదురుచూస్తున్న వేలాది మంది సీనియర్ సిటిజన్లకు ఇది గొప్ప ఊరటనిచ్చే అంశం. ఉద్యోగుల ఆరోగ్య అవసరాలకు సంబంధించి మెడికల్ బిల్లులను ఒక్క రోజు కూడా ఆలస్యం చేయకుండా, ప్రాధాన్యత క్రమంలో ఎప్పటికప్పుడు చెల్లించాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ప్రస్తుతం మెడికల్ బిల్లుల చెల్లింపులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. ఉద్యోగుల ఆరోగ్య భద్రత విషయంలో రాజీ పడకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్క రోజు కూడా జాప్యం లేకుండా మెడికల్ బిల్లుల చెల్లింపులు రెగ్యులర్ గా జరిగేలా యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఉపముఖ్యమంత్రి చొరవతో పెద్ద మొత్తంలో నిధులు విడుదల కావడం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

## పంచాయితీ అధికారులకు పదోన్నతులు

జిల్లా స్థాయిలో రొటేషన్ పద్ధతిలో ఈ పక్రియ సాగనుంది. ఈ కొత్త నిబంధనలు 2026 ఫిబ్రవరి 12 నుంచి అమలులోకి రానున్నాయి. దీనివల్ల వేలమంది అధికారులకు లబ్ధి చేకూరడమే కాకుండా, గ్రామాల్లో పాలన మరింత పటిష్టం కానుంది. అధికారులు వెంటనే ఈ పక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది.

## 90శాతం పోలింగ్

ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఓటేశారు. ఎండలను సైతం లెక్కచేయకుండా పోలింగ్‌లో పాల్గొన్నారు. కాగా, పోలింగ్ పూర్తయిన వెంటనే టీఎంసీ గెలుపుపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. తమకు అందిన సమాచారం ప్రకారం బీజేపీ బెంగాల్‌లో ఓటమి చవిచూడనుందని, మ□డింట రెండు వంతుల మెజారిటీతో టీఎంసీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని తెలిపారు. దీనికి ముందు తాను అభ్యర్థిగా నిలబడిన భవానీపూర్ నియోజకవర్గంలో తన ఓటు హక్కును మమతా బెనర్జీ వినియోగించుకున్నారు. సీఆర్‌పీఎఫ్, కేంద్ర బలగాలపై నిప్పులు చెరిగారు. ఒక్క పోలింగ్ బూత్‌కు కూడా సురక్షితంగా లేదన్నారు. అన్ని పోలింగ్ బూత్‌లు సీఆర్‌పీఎఫ్ గుప్పిట్లోకి వెళ్లిపోయాయని, ఎక్కడా కూడా రాష్ట్ర పోలీసులు బూత్ వద్ద కనిపించలేదని చెప్పారు. అర్ధరాత్రి నుంచే సీఆర్‌పీఎఫ్ బలగాలు, కేంద్ర పరిశీలకులు దౌర్జన్యాలకు పాల్పడ్డారని, టీఎంసీ కార్యకర్తల ఇళ్లల్లో చొరబడ్డారని, టార్చర్ పెట్టారని ఆరోపించారు. 1984 నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్నప్పటికీ ఈ తరహా ప్రజాస్వామ్యం, దౌర్జన్యాలు తానెప్పుడూ చూడలేదన్నారు.

## కాంగ్రెస్‌దే విజయం

బీజేపీ.. కుల, మతాల చిచ్చు రేపుతోందని మహేశ్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వంద సీట్లు రావటం ఖాయమన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. కేసీఆర్ పాలన తెలంగాణను 50 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని మహేశ్ విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి మరో పార్టీ పోటీ లేదన్నారు. మంచి నమనాతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా వెనక్కి తగ్గేది లేదని మహేశ్ కుమార్ స్పష్టం చేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ ఎంతో అభివృద్ధి చేసిందని.. ఏడాది కాలంలో 4 లక్షల ఇండ్లు కట్టించి ఇచ్చామని మంత్రి సీతక్క వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతి రెడ్డి పాల్గొన్నారు.

# తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణానికి కార్యాచరణ



మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడి హట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా నాలుగు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తెచ్చారని వివరించారు. ప్రతీ ప్రతిపాదనకు అయ్యే ఖర్చు, అనుకూల, ప్రతీ కూలతలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమీక్షా సమావేశంలో దీనిపై సమగ్రంగా చర్చించినట్లు వెల్లడించారు. అధికారులు సూచించిన ప్రతిపాదనలను సిఎం పరిశీలించారని అన్నారు. మెడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పునరుద్ధరణకు అవసరమైన పరీక్షలను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతీ 1.5 మీటర్ల దూరంలో ఎస్పీటీ టెస్టులు నిర్వహించాలి. ప్రతీ 3 మీటర్ల దూరంలో పెర్మిబిలిటీ టెస్టులు జరపాలి. బోర్లు వేస్తున్న సమయంలో రాయి వచ్చినప్పటికీ రాయి లోపటికి 5 మీటర్లు లోతుగా బోర్లు వెయ్యాలి. బ్యారేజ్ ల పునరుద్ధరణ కోసం నియమించిన సమన్వయ కమిటీ బ్యారేజ్‌లను సందర్శించి టైంలైన్‌ను ఫిక్స్ చేసుకోవాలి. డైరెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉంటూ పునరుద్ధరణకు అవసరమైన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి. పునరుద్ధరణ కోసం జరుగుతున్న పురోగతి పనుల వివరాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా సమాచారం అందించాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఇరిగేషన్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమావేశం లో ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు ఆ శాఖ అధికారులతో భేటీ అయ్యారు.

### ప్రాణహితపై వెనక్కి తగ్గేది లేదు

ప్రాణహిత`చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. మంత్రి బుధవారం మీడియాతో మాట్లాడారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి నీటిని తరలించి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించేందుకు భగీరథ ద్వారా ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లికి ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఆర్వీ అసోసియేట్స్, ఐఐటీ హైదరాబాద్ సమిష్టిగా నాలుగు ప్రతిపాదనలు ప్రభుత్వం ముందుకు తెచ్చారని వివరించారు. ప్రతీ ప్రతిపాదనకు అయ్యే ఖర్చు, అనుకూల, ప్రతీ కూలతలపై క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరగనున్న సమీక్షా సమావేశంలో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. మెడిగడ్డ, సుందిళ్ల, అన్నారం పునరుద్ధరణకు అవసరమైన పరీక్షలను వర్షాకాలం లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతీ 1.5 మీటర్ల దూరంలో ఎస్పీటీ టెస్టులు నిర్వహించాలి. ప్రతీ మ డు మీటర్ల దూరంలో పెర్మిబిలిటీ టెస్టులు జరపాలి. బోర్లు వేస్తున్న సమయంలో రాయి వచ్చినప్పటికీ రాయి లోపటికి 5 మీటర్లు లోతుగా బోర్లు వెయ్యాలి. బ్యారేజ్ ల పునరుద్ధరణ కోసం నియమించిన సమన్వయ కమిటీ బ్యారేజ్‌లను సందర్శించి టైంలైన్‌ను ఫిక్స్ చేసుకోవాలి. డైరెక్టర్ క్షేత్ర స్థాయిలో ఉంటూ పునరుద్ధరణకు అవసరమైన పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలి. పునరుద్ధరణ కోసం జరుగుతున్న పురోగతి పనుల వివరాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా సమాచారం అందించాలి.' అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు.

### జోరుగా ధాన్యం కొనుగోళ్లు

హైదరాబాద్,ఏప్రిల్ 29(ఆరఎనఎ): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి వరి ధాన్యం కొనుగోలు పక్రియ అత్యంత వేగంగా, పారదర్శకంగా సాగుతోందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడించారు. రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ, ఎక్కడా ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ఆయన స్పష్టం చేశారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'ప్రభుత్వం ఈ సీజన్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మొత్తం 8,525 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించగా, ఇప్పటికే 6,500కు పైగా కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఐకేపీ ఆధ్వర్యంలో 2,623, వివిధ సొసైటీల ద్వారా 3,278 కేంద్రాలు నడుస్తున్నాయి. సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు 6,500 లారీలను సిద్ధం చేశారు. ఇప్పటికే 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు చేరింది. ధాన్యం నిల్వ కోసం ముందస్తుగా 20 కోట్ల గన్నీ సంచులను సిద్ధంగా ఉంచారు. ఇప్పటివరకు రూ. 2,031 కోట్ల విలువైన 8.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. రైతులకు ఇప్పటికే రూ. 323 కోట్ల నగదును వారి ఖాతాల్లో జమ చేశారు. 3.46 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేయడం ద్వారా 64,779 మంది రైతులకు లబ్ధి చేకూరింది. అలాగే, 30,220 మెట్రిక్ టన్నుల సెనగ కొనుగోలు పక్రియ పూర్తయ్యిందని అన్నారు. రాష్ట్రంలో వరి ధాన్యం కొనుగోళ్లు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ యాసంగి సీజన్‌లో మొత్తం 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. అందులో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించే లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలను నెలకొల్పింది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు నిర్వహించేందుకు నిరుటి కంటే ఈసారి కేంద్రాల సంఖ్యను పెంచిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపాదించిన 8,525 కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే 6,500కు పైగా కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఐకేపీ ఆధ్వర్యంలో 2,623 కేంద్రాలు, సొసైటీల ద్వారా 3,278 కేంద్రాలు, ఇతర సహకార సంస్థల ద్వారా 353 కేంద్రాలు పని చేస్తున్నాయి. అన్ని జిల్లాల్లో దాదాపు 43,000 మంది శిక్షణ పొందిన సిబ్బంది కొనుగోళ్లలో పాల్గొంటున్నారు. ఇప్పటివరకు మంగళవారం నాటికి సుమారు 8.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు పూర్తయింది. కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యంలో దొడ్డు, సన్న రకాలుగా విభజించి సేకరణ కొనసాగుతోంది. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటవెంటనే మిల్లులకు తరలించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 6,500 లారీలను అందుబాటులో ఉంచారు. ఇప్పటివరకు 7 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం మిల్లులకు తరలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఆటోమేటెడ్ □డైయర్లు, క్లీనర్లు, మాయిశ్చర్ వి□టర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచారు. అదనంగా, సుమారు 20 కోట్ల గన్నీ సంచులు ముందుగానే నిల్వ ఉంచారు, తద్వారా కొనుగోళ్లు ఎక్కడా నిలిచిపోకుండా చర్యలు తీసుకున్నారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరుగుతున్నాయి. దాదాపు రూ.2031 కోట్ల విలువైన ధాన్యం సేకరించగా.. ఇప్పటికే దాదాపు రూ.323 కోట్లు రైతులకు చెల్లించారు. వెంట వెంటనే చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ధాన్యంతో పాటు రాష్ట్రంలో ఇతర పంటల కొనుగోళ్లు కూడా కొనసాగుతున్నాయి. ఈసారి 43.20 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న దిగుబడి అంచనాలున్నాయి. ఇప్పటివరకు 3.46 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరిగాయి. దాదాపు రూ.830.69 కోట్ల విలువైన కొనుగోళ్లతో 64,779 మంది రైతులు లబ్ధి పొందారు. 1.25 లక్షల మెట్రిక్ టన్నుల సెనగ పంట దిగుబడి ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇప్పటివరకు 30,220 మెట్రిక్ టన్నుల కొనుగోలు జరిగింది. దీనివల్ల 15,933 మంది రైతులు లబ్ధి పొందారు. పొద్దుతిరుగుడు పంటకు 19,808 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా వేయగా, ఇప్పటివరకు 3,492 మెట్రిక్ టన్నుల కొనుగోలు పూర్తయింది. 2,512 మంది రైతుల నుంచి కొనుగోళ్లు జరిగాయి. అన్ని జిల్లాల్లో పంట ఉత్పత్తుల కొనుగోళ్లు పారదర్శకంగా, వేగంగా కొనసాగుతున్నాయి. రైతులకు కనీస మద్దతు ధర అందించటంతో పాటు సౌకర్యవంతమైన సేవలు, తక్షణ చెల్లింపులు జరిగేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

## ఐదు రాష్ట్రాల్లో హ్యాట్రిక్



ఈ సందర్భంగా ఆయన బెంగాల్‌లో జరుగుతున్న పోలింగ్‌ను ప్రస్తావించారు. 'బెంగాల్‌లో ప్రస్తుతం రెండో విడత పోలింగ్ జరుగుతోంది. ఓటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నట్టు తెలుస్తోంది. మొదటి విడతలో మాదిరిగానే ప్రజలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొంటున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద భారీ క్యూలు కనిపిస్తున్న ఫోటోలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. గత ఆరేడు దశాబ్దాల్లో ఎవరూ ఊహించని విధంగా భయరహిత వాతావరణంలో ఓటింగ్ జరుగుతోంది. ఓటింగ్ ముగియడానికి మరికొద్ది గంటలే ఉన్నాయి. ప్రజలు ఇదే ఉత్సాహంతో ప్రజాస్వామ్య పండుగలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరుతున్నాను అని మోదీ అన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, గుజరాత్ మున్సిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ ఐదు రాష్టా ల అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచి హ్యాట్రిక్ సాధించనుందని ప్రధాని ధీమా వ్యక్తం చేశారు. మే 4న ఫలితాలతో అభివ ద్ధి భారత్ సంకల్పానికి మరింత బలం చేకూరనుందని చెప్పారు. 594 కిలోమీటర్ల పొడవైన 'గంగా ఎక్స్‌ప్రెస్‌వే'ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. గంగా మాత ఆశీర్వాదంతో ఎక్స్‌ప్రెస్‌వే ప్రాజెక్ట్ సాకారమైందని అన్నారు. గంగా ఎక్స్‌ప్రెస్‌వేను యపీ అభివద్ధికి కొత్త జీవన రేఖగా ఆయన అభివర్ణించారు. పశ్చిమ బెంగాల్‌లో భారీ ఆధిక్యంతో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాగా, సుమారు 36,230 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గంగా ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం జరిగింది. భారతదేశపు అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు ప్రాజెక్టులలో గంగా ఎక్స్‌ప్రెస్‌వే కూడా ఒకటి. ఉత్తరప్రదేశ్‌లో అత్యంత పొడవైన ఎక్స్‌ప్రెస్‌వే ఇదే కావటం విశేషం. గంగా ఎక్స్‌ప్రెస్‌వే ఆరు లైన్‌ల యాక్సెస్`కంట్రోల్డ్ కారిడార్. 8 లైన్ల వరకు విస్తరించుకునే అవకాశం ఉంది

## అతిపెద్ద బ్రూయింగ్ కంపెనీ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

సెంటర్ ను బుధవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. ఇది ఫైనాన్స్, డిజిటల్, టెక్నాలజీ, అనలిటిక్స్ రంగాల్లో గ్లోబల్ సర్వీసులను అందించే స్టాటజిక్ సెంటర్ గా పని చేయనుంది. ప్రస్తుతం 300 మందికి పైగా నిపుణులకు కొత్తగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 1600కు చేరుకోనుంది.ప్రపంచ బ్రూయింగ్ రంగంలో 150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఒక దిగ్గజ సంస్థ హైనెకెన్. ప్రపంచ వ్యాప్తంగా 190కి పైగా దేశాల్లో హైనెకెన్ ఉత్పత్తులు అమ్ముడవుతున్నాయి. 70కి పైగా దేశాల్లో 165 కంటే ఎక్కువ బ్రూవరీలను హైనెకెన్ కలిగి ఉంది.

## సర్కార్ వారి మెట్రో

వాస్తవంగా మార్చి 31ని మెట్రో స్వాధీన తేదీ అనుకున్నప్పటికీ.. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆరఎఫ్‌సీ) నుంచి రుణం మంజూరు ఆలస్యం కావడంతో గడువును ఏప్రిల్ 30కి పొడిగించారు. ఎల్ అండ్ టీ, మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ సంస్థ 2017 నవంబర్ నుంచి మూడు కారిడార్లలో మొత్తం 69 కిలోమీటర్ల నెట్‌వర్క్‌తో హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్`ఎను నిర్వహిస్తోంది. మెట్రోలో ప్రస్తుతం రోజుకు సుమారు 4.50 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఫేజ్`ఎను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడంతో ఫేజ్`ఎ, ప్రతిపాదిత ఫేజ్`ఎఎ నెట్‌వర్క్ రూపకల్పన, పనులు, సేవల అమలు సులభతరమవుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

## డిజిటల్ అరెస్ట్ మోసాలపై జాగ్రత్త

**వీడియో షేర్ చేసిన మంత్రి పెమ్మసాని**

అమరావతి : డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సూచించారు. పోలీసు అధికారులుగా నటిస్తూ, సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి డబ్బులు వసూలు చేస్తారని తెలిపారు. ఇలాంటి మోసాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలపై 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ఇలాంటి నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఒక వీడియోను ఎక్స్ వేదికగా షేర్ చేశారు. 'డిజిటల్ అరెస్ట్ మోసాలతో జాగ్రత్త!. ఇటీవలి కాలంలో సైబర్ నేరగాళ్లు డిజిటల్ అరెస్ట్ పేరుతో కొత్త రకం మోసాలకు పాల్పడుతున్నారు.

## జైళ్లశాఖ పాత్ర సమాజంలో కీలకం




**హైదరాబాద్, నినాదం:**

జైళ్ల శాఖ పాత్ర సమాజానికి అత్యంత ముఖ్యమని, ఇది సులభమైన పని కాదని డిజిపి శివధర్ రెడ్డి పేర్కొన్నారు. జైలు సేవ అనేది కేవలం నాలుగు గోడల మధ్య తాళాలు వేసే పని కాదని, అది ఖైదీలను సరిదిద్దుతూ సమాజంలో తిరిగి కలిపే బాధ్యత అని చెప్పారు. శిక్షణార్థులు క్రమశిక్షణ, నిష్పక్షపాతిత్వం మరియు వ□త్తిపరమైన నైపుణ్యాలను పాటిస్తూ ఖైదీలను గౌరవంతో చూడాలని సూచించారు. వారికి తన శుభాకాంక్షలు తెలియజేశారు. ఢిల్లీ జైళ్ల సిబ్బందికి ప్రవేశ శిక్షణ కార్యక్రమాన్ని సికాలో తెలంగాణ డీజీపి శివధర్ రెడ్డి ప్రారంభించారు. ప్రాథమిక ప్రవేశ శిక్షణ కార్యక్రమాన్ని ఈరోజు చంచల్‌గూడలోని స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కరెక్షనల్ అడ్మినిస్ట్రేషన్ (సికా)లో ప్రారంభించారు. శిక్షణ కార్యక్రమం రాష్ట్రాల మధ్య సమన్వయం మరియు సంస్కరణ పరిపాలనలో పరస్పర సహకారానికి ప్రతీకగా నిలుస్తోంది. 2026 సంవత్సరంలో మొత్తం 381 మంది ఢిల్లీ జైళ్ల సిబ్బంది దశలవారీగా శిక్షణకు ఎంపికయ్యారు. నేడు ప్రారంభమైన మొదటి దశలో 62 మంది శిక్షణార్థులు పాల్గొంటున్నారు. వీరిలో 61 మంది ఢిల్లీ జైళ్ల శాఖకు చెందినవారు, 1 తెలంగాణ జైళ్ల శాఖ వార్డర్ ఉన్నారు. ఇది అంతర్రాష్ట్ర సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. తొమ్మిది నెలల సమగ్ర శిక్షణ కార్యక్రమం శిక్షణార్థుల్లో వ□త్తిపరమైన నైపుణ్యం, క్రమశిక్షణ మరియు మానవతా ద□క్పథాన్ని పెంపొందించేలా రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంతర్గత శిక్షణ, జైలు నియమాలు, క్రిమినాలజీ, విక్టిమాలజీ / పెనాలజీ, సైకాలజీ, సోషియాలజీ / సోషల్ వర్క్, క్రిమినల్ చట్టాలు, రాజ్యాంగ విలువలు / మానవ హక్కులు, జైలు పరిపాలనలో సాంకేతికత. బాహ్య శిక్షణ శారీరక వ్యాయామం, బిపిఆర్ / డి ప్రమాణాల ప్రకారం పరేడ్, యోగా / ధ్యానం తదితర అంశాలపై శిక్షణ ఇస్తారు. శిక్షణార్థులు సికా ఆధునిక సదుపాయాలను వినియోగించుకోనున్నారు. వీటిలో సదుపాయాలుతో కూడిన తరగతి గదులు, ఎయిర్ కండిషన్ ఆడిటోరియం, సమ□ద్ధిగా పుస్తకాలతో కూడిన గ్రంథాలయం, 400 మందికి వసతి గల హాస్టళ్లు, ప్రత్యేక శిక్షణ మైదానాలు, జిమ్ మరియు పరిశుభ్రమైన భోజనశాల ఉన్నాయి. S. సౌమ్య మిశ్రా మాట్లాడుతూ శిక్షణ మరియు అంతర్రాష్ట్ర సహకారం సంస్కరణ వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలకమని పేర్కొన్నారు. ఢిల్లీ జైళ్ల డైరెక్టర్ జనరల్ సికాపై విశ్వాసం ఉంచి ఇంత పెద్ద సంఖ్యలో సిబ్బందిని శిక్షణకు పంపడం గర్వకారణమని తెలిపారు. ఇది సికా ఉన్నత ప్రమాణాలపై ఉన్న నమ్మకాన్ని సూచిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా జైళ్ల శాఖ అధికారులు మరియు సిబ్బంది శివధర్ రెడ్డి 60వ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు, ఆయన సేవలను స్మరించుకున్నారు.

# రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత లేదు

**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత ఏమాత్రం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పెట్రోల్ డీజిల్ కొరతపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. సోషల్ విOడియా ఇన్ ఫ్ల్యు యెన్సర్లు విషయం తెలుసుకోకుండా తప్పుడు ప్రచారం చేయొద్దన్నారు. నేతలు, సోషల్ విOడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు గందరగోళంలో పడొద్దన్నారు. తొందరపడి పెట్రోల్,డీజిల్ ను ఇండ్లలో నిల్వ ఉంచుకోవద్దన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. రాష్ట్రంలో ప్రజల అవసరాలకు కావాల్సినంత స్టాక్ ఉందన్నారుకేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. తెలంగాణలో రోజుకు 6వేల 400 కిలో లీటర్ల పెట్రోల్ అవసరం ఉండగా.. ఈ రోజు 10వేల 300 కిల లీటర్ల పెట్రోల్ సప్లయ్ జరిగిందన్నారు. డీజిల్ 8వేల కిలో లీటర్ల అవసరం ఉండగా..19వేల 300 కిలో లీటర్ల సప్లయ్ చేశామన్నారు. అమెరికా , ఇరాన్ యుద్ధం కారణంగా పెట్రోల్ డీజిల్ దిగుమతిలో కొంత సమస్య ఏర్పడింది వాస్తవమే.. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో దేశంలోగానీ, రాష్ట్రంలో గానీ పెట్రోల్ డీజిల్ కొరత లేదన్నారు. 88 శాతం చమురు ఉత్పత్తులను ప్రపంచ దేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్నాం..మనకు కావాల్సినంత స్టాక్ ఉందన్నారు కిషన్ రెడ్డి. ఒకవేళ స్టాక్ లేకపోతే పజలకు చెప్తాం.. కావాలనే ప్రతిపక్ష నేతల రేట్లు పెరుగుతాయనిప్రచారం చేస్తున్నారు వారి మాటల నమ్మొద్దన్నారు. రాహుల్ గాంధీ లాంటి ప్రతిపక్ష నేతలు రాజకీయ నేతలు చేస్తున్న పానిక్ కామెంట్లతో ప్రజలు గందరగోళానికి గురవతున్నారు. పెట్రోల్, డీజిల్ ను ఇండ్లలో స్టాక్ పెట్టుకుంటున్నారు.. అసలే ఎండాకాలం ఇది మంచిది కాదని కిషన్ రెడ్డి ప్రజలకు సూచించారు.

### వదంతులను నమ్మి అనవసర ఆందోళన వద్దు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత మండు రోజుల నుంచి పెట్రోల్, డీజిల్ కొరతతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లోని పెట్రోల్ బంక్‌ల్లో పెట్రోల్, డీజిల్‌కు కొరత ఏర్పడడంతో పలు బంక్‌లు మూతబడ్డాయి. దీంతో వాహనదారులు తీసి ఉన్న బంక్‌ల వద్ద బారులు తీరారు. తాజాగా, పెట్రోల్, డీజిల్ కొరతపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతనిచ్చింది. రాష్ట్రంలో ఎక్కడా కొరత లేదని, కావాల్సినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో ఇంధన విక్రయాలు అనూహ్యంగా పెరిగాయి. పారిశ్రామిక డీజిల్ ధరలు పెరగడంతో, బల్క్ వినియోగదారులు కూడా రిటైల్ బంకులపై ఆధారపడటం వల్ల సాధారణ బంకులపై ఒత్తిడి పెరిగింది. దీనికి తోడు ధరలు పెరుగుతాయన్న వదంతులతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పరిస్థితిని సమీక్షించిన ప్రభుత్వం, ఇంధన సరఫరాలో అంతరాయం కలగకుండా హై అలర్ట్ ప్రకటించాం. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 4,536 బంకుల ద్వారా నిరంతర సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటోంది. ఇంధన సరఫరాలో సమస్యలు ఉన్నా లేదా ఫిర్యాదులు చేయాలన్నా 1967 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేయండి. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు జిల్లాల్లో ఇంధన నిల్వలపై ప్రభావం పడకుండా ప్రభుత్వం ప్రత్యేక నిఘా పెట్టింది. రాష్ట్రంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయి. వదంతులను నమ్మి అనవసరంగా ఆందోళన చెందవద్దని అన్నారు.






# రాష్ట్రాన్ని బ్రోకర్లు పాలిస్తే రైతులకు న్యాయం జరుగుతుందా?

## ఉగ్రవాదుల కన్నా కాంగ్రెసోల్లే దారుణం..

- చివరి గింజ వరకు కొనాలి..
- రైతు పక్షాన లాటి దెబ్బలైనా భరిస్తా..
- ప్రజా పాలన కాదు క్యూలైన్ల పాలన..
- రైతులకు సీలింగ్ పెడతారా...?
- రైతు బంధు బోనస్ ను బొంద పెట్టారు..
- బిఆర్ఎస్ పై ద్వేషాన్ని రైతులపై చూపకండి..
- ప్రజా ప్రతినిధులు విఫలమయ్యారు..
- నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి





**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 29 (నినాదం)**

రాష్ట్రాన్ని బ్రోకర్లు పాలిస్తే బ్రోకర్లకె న్యాయం జరుగుతుంది కానీ రైతులకు ఎలా న్యాయం జరుగుతుందంటూ నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. రాత్రి కురిసిన వడగండ్ల వర్షానికి మార్కెట్లో ఉన్న మొక్కజొన్న పంట తడిసి ముద్దయింది గత నెల రోజులుగా (గన్ని బ్యాగ్స్) సంచులు ఇవ్వడం లేదంటూ తంబు తీసుకోవడం లేదంటూ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తరుణంలో నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ శ్రేణులు బుధవారం వ్యవసాయ



మార్కెట్ యార్డులో తడిసిన మొక్కజొన్న పంటను పరిశీలించి ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయా యి ఈ సందర్భంగా మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ. గతంలో తాను చేసిన వ్యాఖ్యలను కొంతమంది తప్పు బట్టారని తల్లిదండ్రులను తనయులను చివరికి రైతులను కూడా కాంగ్రెస్ వాళ్లు వదిలి పెట్టరని అందుకే ఉగ్రవాదుల కన్నా కాంగ్రెసొల్లే దారుణమని అన్నానని గుర్తు చేశారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మార్కెట్లో పోసి రాత్రింబవళ్లు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని రాత్రి కురిసిన భారీ వర్షానికి తడిసి ముద్దైన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేపు ఒక్కరోజు గడువు ఇస్తున్నామని ఈ లోపు ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనాలని లేదంటే బి ఆర్ ఎస్ పార్టీ అగ్ర నాయకులు కేటీఆర్ హరీష్ రావు లతో కలిసి మార్కెట్ యార్డు వద్ద బైట ఇస్తామని హెచ్చరించారు. ప్రతిపక్ష పార్టీగా పాలకులను ప్రశ్నిస్తే వెంటనే పోలీసులను ఇంటికి పంపిస్తున్నారని రైతుల పక్షాన నిలబడ్డ మాకు చివరికి లాఠీ దెబ్బలైనా భరిస్తాం కానీ రైతుకు అన్యాయం జరగనివ్వమని రైతులు అధైర్య పడొద్దు అంటూ రైతులకు ధైర్యం కల్పించారు. ఆరు గ్యారెంటీలు 420 అమలు కాని హామీలు కల్లబొల్లి మాటలతో గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ రైతులు తంబు వేయాలన్న గన్ని బ్యాగులు కావాలన్నా యూరియా కావాలన్నా క్యూలైన్లో రోజుల తరబడి గంటల తరబడి నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇది ప్రజా పాలన కాదు క్యూ లైన్ ల పాలనా అని ఎద్దేవా చేశారు. మోసం అంటే కాంగ్రెస్ అంటే మోసమని అన్నారు. ముఖ్యమంత్రికి వ్యవసాయ శాఖ మంత్రి కి అవగాహన లేక 25 క్వింటాళ్లు మాత్రమే రైతు పండించాలని సీలింగ్ పెట్టారన్నారు. రైతు విత్తనాలు వేసి పంట పండించే వరకే రైతు చేతుల్లో ఉంటుంది కానీ పంట ఎంత దిగుబడి వస్తుంది అనేది ప్రకృతిపై ఆధారపడి ఉంటుందని అందుకే రైతు పండించిన పంటను సంపూర్ణంగా కొనాలని లేదంటే రాబోయే రోజుల్లో ప్రజలు మీకు సీలింగ్ పెడతారని హెచ్చరించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో సాగునీటి కొరత కరెంటు కొరత లేకుండా రైతు రాజ్యాంగ తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కానీ కాంగ్రెస్ పాలనలో ఆరుగాలం కష్టపడి పంట పండించడం ఒక ఎత్తు అయితే దాన్ని మార్కెట్లో అమ్ముకోవడం మరో ఎత్తు అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు బోనస్ ను బొంద పెట్టారన్నారు. రైతు కంట కన్నీరు పెట్టించిన ఏ ప్రభుత్వం బాగుపడలేదని అన్నారు. గత ప్రభుత్వంలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు 24 గంటల కరెంటు ఇచ్చి రైతులకు ఎలాంటి కష్టాలు లేకుండా చేసిన బి ఆర్ ఎస్ పార్టీ పై ద్వేషాన్ని రైతులపై చూపించవద్దని కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా దుందుభి వాగు లో ఎన్ని లారీల ఇసుక తరలిస్తున్నారో ఇక్కడున్న ఎమ్మెల్యే తెలుసు కానీ రైతులు ఎంత పంట పండించారు ఎన్ని లారీలు పంపించాలి అని ఆయన కు తెలియదని వాగుల్లో తీసిన ఇసుక లెక్కలు తెలుసు కాని రైతులు ఎంత పంట పండించారో లెక్కలు ఎమ్మెల్యేకు తెలియని ఎద్దేవ చేశారు. ఇక్కడి ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని కలెక్టర్ వెంటనే స్పందించి తడిచిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జాతీయ రహదారి పనులు పాదదర్శకంగా పూర్తి చేయాలి

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 29 ( నినాదం)**

నాగర్ కర్నూల్ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు మరియు 167 కే జాతీయ రహదారి భూసేకరణ పనులను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ భూ సేకరణ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రాజెక్టుల భూసేకరణ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్, రెవిన్యూ నీటిపారుదల జాతీయ రహదారి శాఖల భూసేకరణ నిర్మాణా పనులతీరును సమగ్రంగా సమీక్షించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, డిండి బాలెన్సింగ్ రిజర్వాయర్, అచ్చంపేట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కు సంబంధించిన నిర్మాణ పనులు, భూసేకరణ, పరిహారం చెల్లింపులపై అధికారులను ప్రశ్నించి వివరాలు తెలుసుకున్నారు. ప్రాజెక్టుల పనులు ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని, ముఖ్యంగా భూసేకరణ ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సముచిత పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. నాగర్ కర్నూల్ జిల్లా గుండా ప్రయాణించే 167 కే జాతీయ రహదారి విస్తరణకు సంబంధించిన భూసేకరణ పనులు కూడా ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, సంబంధిత శాఖల మధ్య సమన్వయం పెంపొందించి, అభివృద్ధి పనులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు తమ తమ విభాగాల పురోగతిపై నివేదికలు సమర్పించగా, పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ పడకుండా ప్రజలకు ప్రయోజనం చేకూరేలా పనిచేయాలని కలెక్టర్ హితవు పలికారు. ప్రజల సమస్యలకు వెంటనే స్పందిస్తూ పారదర్శక పాలనను అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు.

ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవోలు, రెవెన్యూ, ఇరిగేషన్, భూసేకరణ అధికారులు, రహదారి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పది ఫలితాల్లో ఎస్.ఆర్ విద్యార్థులకు అత్యుత్తమ ఫలితాలు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం)**

ఎస్సెస్సీ ఫలితాలలో నిజామాబాద్‌లోని ఎస్.ఆర్ విద్యాసంస్థలు అత్యుత్తమ ఫలితాలను కనబరిచాయి. ఎస్.ఆర్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 600 మార్కులకు గానూ అత్యధికంగా 584/600 బి.సాయిశ్రీ, 580/600 కె పవిత్ర, 579/600 యం.ప్రణతి రెడ్డి, 579/600 విష్ణు తేజ, 569/600 యం.జెస్సింత సాధించారు. 580కి పైగా ఇద్దరు విద్యార్థులు, 570కి పైగా 10 మంది, 560కి పైగా 17 మంది, 550కి పైగా 37 మంది, 500కి పైగా 201 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులందరూ 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులను ఎస్ఆర్ విద్యాసంస్థల ఛైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్లు సంతోష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, జోనల్ ఇంచార్జి ప్రణీత్ కుమార్, ప్రిన్సిపాల్స్ ఇషాక్ అహ్మద్, సరళ, మేరి, విద్యార్థులు వారి తల్లిదండ్రులను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు.



# సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విజయకేతనం

## వరుసగా మూడో ఏడాది 100% ఉత్తీర్ణత

**కొత్తగూడెం, ఏప్రిల్ 29(నినాదం)**

తెలంగాణ ఎసఎస్సి 2025--26 ఫలితాల్లో రుద్రంపూర్ లోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచి పాఠశాల కీర్తిని దశదిశలా చాటారు. ఈ ఏడాది కూడా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, వరుసగా మూడో సంవత్సరం కూడా ఈ రికార్డును నిలబెట్టుకుని సెయింట్ జోసెఫ్ పాఠశాల విజయ పరంపరను కొనసాగించింది. పాఠశాల విద్యార్థిని జి.భార్గవ అదితి 566/600 మార్కులతో టాపర్‌గా నిలవగా, ఎండి. సోహైల్ కరీం (554), జన్నతుల్ ఫిర్దౌస్ (549), జస్మిత (547), మరియు రియాన్ (546) అగ్రశ్రేణి మార్కులతో తమ ప్రతిభను చాటారు. ఈ ఫలితాల్లో మరో విశేషమేమిటంటే, ఏకంగా 29 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి పాఠశాల స్థాయిని ఉన్నత శిఖరాలకు చేర్చారు. గత సంవత్సరాలతో పోలిస్తే ఈసారి ఫలితాల్లో మరింత పురోగతి సాధించి, అన్ని పాఠశాలల కంటే ముందంజలో నిలవడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ అద్భుత విజయానికి అంకితభావంతో పనిచేసిన అధ్యాపక బృందం, పాఠశాల అనుసరిస్తున్న అత్యాధునిక విద్యా విధానాలు మరియు కచ్చితమైన అకాడమిక్ ప్రణాళికే మూలస్తంభాలని ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి గర్వంగా ప్రకటించారు. క్రమశిక్షణతో కూడిన బోధన, విద్యార్థుల నిరంతర కృషి కలగలిసి సెయింట్ జోసెఫ్ పాఠశాలను విజయాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చాయని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు.

# పదిలో సత్తా చాటిన ఆర్మూర్ నారాయణ పాఠశాల విద్యార్థులు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం)**

ఆర్మూర్ నారాయణ స్కూల్ పది ఫలితాల్లో మరోసారి అద్భుత ఫలితాలతో మెరిసింది. 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు విశిష్ట ప్రతిభ కనబరిచి పాఠశాల ఖ్యాతిని మరింత పెంచినట్లు పాఠశాల ఏజీఎం శివాజి పటేల్ అన్నారు. ఈ ఏడాది టాపర్‌గా థౌడ్ శెట్టి సన్నిధి 585/600 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. అనంతరం అస్మి వైద్య 577/600 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు.



మూడవ స్థానం రిత్విక్ గటాడి 576/600 మార్కులతో సాధించారు. ఈ విజయాల సందర్భంగా ఏజీఎం శివాజీ పటేల్ మాట్లాడుతూ విద్యార్థులను అభినందిస్తూ,వారి క్రమశిక్షణ, కృషి, ఉపాధ్యాయుల నిరంతర మార్గదర్శకత్వమే ఈ ఫలితాలకు కారణమని అన్నారు. ప్రిన్సిపాల్ రజని కుమారి కూడా విద్యార్థుల విజయాన్ని కొనియాడుతూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా నారాయణ స్కూల్, ఆర్మూర్ శాఖ 10వ తరగతి ఫలితాలలో 100 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసి తన ఉన్నత విద్యా ప్రమాణాలను మరోసారి నిరూపించింది. విద్యార్థులందరూ విజయవంతంగా ఉత్తీర్ణులవడం పాఠశాల గర్వకారణంగా నిలిచింది.

# సీడ్ ఆర్గనైజర్లు, కంపెనీలు ఒప్పందంతో ముందుకెళ్లాలి

## కంపెనీలు సకాలంలో డబ్బులు చెల్లించకంటే తగు చర్యలు తీసుకుంటాం

### ఎరువులు, విత్తన దుకాణాలను వ్యవసాయ అధికారులు తనిఖీలు చేస్తుండాలి

### టాస్క్ ఫోర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





**గద్వాల ప్రతినిది ఏప్రిల్ 29(నినాదం)**

జోగులాంబ గద్వాల జిల్లా విత్తన పత్తి పంటకు ఎంతో ప్రసిద్ధి చెందిందని, సీడ్ ఆర్గనైజర్లు, కంపెనీలు ఒప్పందంతో ముందుకెళ్తే రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఐడిఓసి సమావేశపు మందిరంలో బుధవారం టాస్క్ ఫోర్స్, సీడ్ కాటన్‌పై సీడ్ ఆర్గనైజర్లు, కంపెనీలు, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పలు కంపెనీలు కొన్ని నెలలుగా బకాయిలను చెల్లించకపోవడంతో అటు ఆర్గనైజర్లు, ఇటు రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. సీడ్ కంపెనీలు ఎలాంటి ఆలస్యం లేకుండా పెండింగ్ డబ్బులను వెంటనే చెల్లించాలని, లేదంటే యాజమాన్యాలకు షోకాజు నోటీసులు ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే కంపెనీలు నిర్ణీత గడువులోనే విత్తనాల సర్టిఫైడ్ పరీక్షలు పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. రైతులు, ఆర్గనైజర్లు, కంపెనీల మధ్య త్రైపాక్షిక ఒప్పందాలు తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఒప్పందాలలో చెల్లింపుల గడువులు, బాధ్యతలు, గడువులోపు డబ్బులు చెల్లించుకుంటే జరిమానాలు, తదితర అంశాలు స్పష్టంగా ఉండాలని సూచించారు. ఒప్పందం లేకుండా విత్తన కొనుగోలు లేదా ఉత్పత్తి కార్యకలాపాలు అనుమతించబోమని తెలిపారు. సీడ్ కంపెనీలు రైతులకు తగిన శిక్షణ, సాంకేతిక మార్గదర్శకాలు అందించడం లేదని గుర్తించామని, ఇకనైనా క్షేత్రస్థాయి సందర్శనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రైతుల విత్తన పత్తి పంటల ఉత్పత్తి నాణ్యత పెరగడానికి ఇది కీలకమని పేర్కొన్నారు. జిల్లాలో వేలాది మంది రైతులు సీడ్ ఉత్పత్తికి ప్రతి ఏటా పెద్ద ఎత్తున విత్తన పత్తి పంటను సాగు చేస్తున్నారని, కంపెనీలు ఆర్గనైజర్లతో సమన్వయం లేకపోతే మొత్తం వ్యవస్థ దెబ్బతింటుందని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ టాస్క్ ఫోర్స్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై మాట్లాడారు. జిల్లాలోని ఎరువులు, విత్తనాల దుకాణాలలో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తరచు తనిఖీలు చేయాలన్నారు. ఆయా దుకాణాల వద్ద యజమానులు విధిగా స్టాక్ వివరాలు, ధరల పట్టిక, తదితర ప్రదర్శించడమే కాక ఇతర రికార్డులను పక్కాగా నిర్వహించాలన్నారు. అనుమతులు ఉన్న కంపెనీల ప్యాకెట్లు కాకుండా విడిగా ఎవరైనా విత్తనాలు అమ్మితే కేసులు నమోదు చేయాలని, ఫెయిల్ అయిన విత్తనాలను విడిగా ఉంచాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలు జిల్లాలోకి రాకుండా చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట తనిఖీలు నిర్వహించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నిబద్ధతతో పనిచేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శంకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, ఇతర అధికారులు, సీడ్ ఆర్గనైజర్లు, కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పారమిత పాఠశాల పదో తరగతి ఫలితాల్లో విశిష్ట ప్రతిభ

## 100 శాతం ఉత్తీర్ణతతో మెరుగైన ఫలితాలు టాపర్లకు అభినందనలు

**కరీంనగర్, ఏప్రిల్ 29 (నినాదం)**

బుధవారం రోజున విడుదలైన పదో తరగతి ఫలితాల్లో పారమిత ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పారమిత విద్యాసంస్థ స్థాపనకు 30 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వచ్చిన ఈ ఫలితాలు యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులకు ఆనందాన్ని కలిగించాయి. ఈ ఫలితాలు సంస్థకు చెందిన రాష్ట్ర పాఠ్య ప్రణాళిక విభాగానికి సంబంధించినవి.ప్రతి విద్యార్థి ప్రతిభను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న పారమిత పాఠశాల, ఈ సంవత్సరం కూడా 100 శాతం ఉత్తీర్ణత సాధించి తన ప్రత్యేకతను మరోసారి చాటుకుంది. ఫలితాల్లో రాచమల్ల ఆధ్య, రామక కార్తికేయ తలో 583 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. గట్టు సంప్రీతి 582 మార్కులతో తదుపరి స్థానాన్ని దక్కించుకుంది. మొత్తం 84 మంది విద్యార్థులు 90 శాతం పైగా,



173 మంది 80 శాతం పైగా, 198 మంది 70 శాతం పైగా, 99 శాతం మంది విద్యార్థులు 60 శాతం పైగా మార్కులు సాధించారు. విషయాల వారీగా గణితం, సామాజిక శాస్త్రం, తెలుగు విషయాల్లో పూర్తి మార్కులు సాధించగా, ఆంగ్లం, సాధారణ శాస్త్రంలో 99, హిందీలో 98 మార్కులు అత్యధికంగా నమోదయ్యాయి. ఈ సందర్భంగా పాఠశాల ఛైర్మన్ డా. ఇనుగంటి ప్రసాదరావు ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన తల్లిదండ్రులకు ఛైర్మన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రస్మిత, వినోదరావు, రాకేశ్, వి.యు.యం. ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత, సమన్వయకర్త శ్రీనాథ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# పది ఫలితాల్లో కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం) :**

పదో తరగతి పరిక్ష ఫలితాలలో నిజామాబాద్ కాకతీయ ఒలంపీయాడ్ స్కూల్ విద్యార్థులకు స్టేట్ ర్యాంకులు దక్కాయి. బుధవారం వెలువడిన ఎస్ ఎస్ సీ రిజల్ట్ లో కాకతీయ ఒలంపీయాడ్ విద్యార్థులు మారియా అరీష 589/600,సిహెచ్ వర్ష 588/600,బి.శ్రీకర్ 585/600, జాహ్నవి 583/600, కే.అక్షర 583/600 మార్కులతో స్టేట్ ర్యాంకులు దక్కించుకున్నారు. ఈ సంధర్బంగా పదో తరగతి ఫలితాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సిహెచ్ రామోజీరావు అభినంధించారు. ఈసంధర్బంగా మాట్లాడుతూ కాకతీయ ఒలంపియాడ్ స్కూల్లో స్కూల్ స్థాయి నుండి ఐఐటి ఉండటం వలన, ప్రణాళికా బద్దంగా ఉండటం వలను స్కూలు తరువాత ఇంటర్మీడియట్ లో జాతీయ స్థాయి ఐఐటి మెడికల్ పరీక్షలలో రాణిస్తు అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారు అన్నారు. అందుకు 2025, 2026 ఐఐటి జేఈఈ మెయిన్స్ ఫలితాలే నిదర్శనమని ఈ రోజు విడుదలైన ఎస్ఎస్ సి ఫలితాలలో స్టేట్ ఫస్ట్తో పాటు వివిధ స్టేట్ ర్యాంకులు సాధించిన కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులను అభినందించిన డైరెక్టర్ సి.హెచ్.రామోజీ రావు తెలిపారు. ఇంటర్మీడియట్ లో అశ్రుత పడితే జాతీయ స్థాయి ఐఐటి మెడికల్ పరీక్షలలో రాణించలేరని స్కూలు స్థాయి నుండే ఐఐటి ఫౌండేషన్ ఉదయం రెగ్యులర్ సిలబస్ తో పాటు మద్యాహ్నం ప్రతిరోజు ప్రతి సబ్జెక్టుని కాలేజి ఎంసెట్ స్థాయి లెక్చరర్ లతో శిక్షణ ఇప్పించడం వలనే ఉన్నతమైన ర్యాంకులు సాధించ గలుగుతారు అని తెలిపారు. అందుకే విద్యార్థుల తల్లిదండ్రులు స్కూలు స్థాయిలోనే త్వరపడాలి. విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని డైరెక్టర్ సి.హెచ్.తేజశ్విని తెలిపారు.అనుభవం ఉన్న అధ్యాపకులు, విద్యార్థులపై అను నిత్యం తమ పర్యవేక్షణ కలిగియున్న ఇన్ చార్జులు, నాన్ టీచింగ్ సిబ్బంది, తల్లిదండ్రుల ప్రోత్సాహం, విశేష అనుభవం కలిగిన యాజమాన్యం ఇంతటి అద్భుతమైన విజయాలను సాధించిన కాకతీయ విద్యార్థినీ, విద్యార్థులందరికి కాకతీయ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ ఎం.డి.ఫరీదుద్దిన్ శుభాకాంక్షలు తెలిపారు.ఇంతటి అద్భుతమైన ఫలితాలను కారకులైన కాకతీయ విద్యార్థనీ, విద్యార్థులకు శుభాకాంక్షలు. విశేషమైన కృషినందించిన ఉపాధ్యాయులకి, ప్రోత్సాహాన్ని అందించిన తల్లిదండ్రులకు, సిబ్బందికి చైర్ పర్సన్ సి.హెచ్.విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకతీయ కళాశాలల ప్రిన్సిపాల్స్ సందీప్ కులకర్ణి, వి, రణధీశ శర్మ,, కాకతీయ ఒలంపియాడ్ స్కూల్ ప్రిన్సిపాల్స్ నటరాజ్, , చంద్రశేఖర్, సుచరిత,వైస్ ప్రిన్సిపల్స్ కవిత, ఫనీంధర్ ,సిబ్బంది పాల్గొన్నారు.




# పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి

**కల్వకుర్తి ఏప్రిల్ 29 (నినాదం)**



తెలంగాణ రాష్ట్రంలో వెలువడిన పదవ తరగతి ఫలితాలలో తలకొండ పల్లి మండలం లో విజయ ఢంకా మోగించి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి చదువులలో కూడా ఇదేవిధంగా మీ ప్రతిభను కనబరిచి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని ఆశిస్తూ రాబోయే రోజుల్లో కూడా ఇదేవిధంగా పలు పోటీ పరీక్షలలో మీ ప్రతిభను కనబరిచి మీ ప్రాంతానికి మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు మీ ఉపాధ్యాయులకు ఇలాగే మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరుకుంటూ మీ పదవ తరగతి మార్కుల ఆధారంగా మీరు నిర్ణయించుకున్న గ్రూప్ లకు అప్లై చేసుకోగలరు అదేవిధంగా పదవతరగతి పరీక్షలు ఫెయిల్ అయిన విద్యార్థిని విద్యార్థులు జీవితంలో గెలుపోటములు సహజం అని వాటిని సరిదిద్దుకోని ముందడుగు వేయడం విజయానికి తొలిమెట్టు అన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఎవరు కూడా అధైర్య పడకుండా కష్టపడి చదువుకొని సప్లమెంటరీ పరీక్షలో ఉత్తీర్ణత పొందాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన బాల్కొండ మండల విద్యార్థులు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం) :**



పదవ తరగతి ఫలితాలలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం చాటి 10వ తరగతి ఫలితాల్లో, నిజాంబాద్ జిల్లా బాల్కొండ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా మాట్లాడడం జరిగింది జిల్లాలో 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఉత్తీర్ణత సాధించారు. బాలికలు అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. 100% పాఠశాల ఫలితాలు సాధించిన పాఠశాలలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వన్ ఎల్ బి 38/38, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్టాపూర్ 15/15 మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల65/65, 100%.తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల26/26. తెలంగాణ మోడల్ స్కూల్ బాల్కొండ 74/78 . 94.87 కస్తూరిబా బాలికల పాఠశాల93.87, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ 67/77 87.01% , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిసాన్ నగర్ 58.33% ప్రైవేట్ పాఠశాలల విషయానికొస్తే కృష్ణవేణి ఉన్నత పాఠశాల84/84 100%. శాంభవి ఉన్నత పాఠశాల18/18 ,100% మదర్ తెరిసా ఉన్నత పాఠశాల 62/63 ,98.41%, నియో ఇండియా ఉన్నత పాఠశాల 06/07 95.48% ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రభంజనం సృష్టించారని మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,మండలంలో 531 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు మంది పరీక్షలు రాయగా 507 మంది ఉత్తీర్ణులు కావడం జరిగిందన్నారు. దీంతో బాల్కొండ మండలంలోని అన్ని పాఠశాలలు 95.48% శాతము సాధించడం జరిగిందన్నారు. ఉత్తీర్ణత చెందిన, ప్రతిభ కనపరిచిన విద్యార్థినీలకు ప్రధానోపాధ్యాయుల తో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల ఆయన అభినందనలు తెలియజేశారు.

# పది ఫలితాల్లో నిజామాబాద్ నారాయణ పాఠశాల ప్రభంజనం

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం)**



నారాయణ స్కూల్, నిజామాబాద్ శాఖలో 10వ తరగతి ఫలితాలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సంవత్సరం పాఠశాల టాపర్‌గా గన్నారం శ్రీనిధి (హాల్ టికెట్ నం. 2605103083) 584 మార్కులు సాధించి మొదటి స్థానం పొందారు. అలాగే రెండవ స్థానం ఎరవేని దక్ష ( హాల్ టికెట్ నం.2605104525) 581 మార్కులతో సాధించారు. ఈ సందర్భంగా ఏజీఎం శివాజీ పటేల్ విద్యార్థులను అభినందిస్తూ, వారి కృషి, పట్టుదల,గురువుల మార్గ దర్శకత్వం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ చందన విద్యార్థులను అభినందించి,భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నారాయణ స్కూల్ నిజామాబాద్ శాఖ 10వ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణతను నమోదు చేసిందన్నారు. విద్యార్థులందరూ విజయవంతంగా ఉత్తీర్ణులవడం పాఠశాల యొక్క ఉన్నతమైన విద్యా ప్రమాణాలను మరోసారి నిరూపించిందన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర వహించాలి

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్





**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 29 (నినాదం)**

గ్రామాల సమగ్రాభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అన్నారు.

బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని 460 గ్రామపంచాయతీల కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ చిన్న ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై అధికారులు తో విస్తృతంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పల్లెల సర్వతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, గ్రామీణ జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ఈ నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తూ, గ్రామ సర్పంచులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, మౌలిక వసతులు, హరితహారం, నిధుల వినియోగం వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం మాత్రమే పనులు చేపట్టాలని, నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలని స్పష్టం చేశారు.

తాను త్వరలోనే క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తానని, పంచాయతీ కార్యదర్శుల పనితీరును నేరుగా అంచనా వేస్తానని, ప్రజలకు అందిస్తున్న సేవలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయడం అత్యవసరమని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో చురుకుగా ఉండాలని సూచించారు. ప్రజల నమ్మకం సంపాదించాలంటే సేవాభావంతో పనిచేయాలని, అప్పుడు మాత్రమే మంచి గుర్తింపు లభిస్తుందని, పంచాయతీ కార్యదర్శులు తమ స్వంత జిల్లాల్లోనే సేవలు అందించడం ఒక ప్రత్యేక అవకాశం అని పేర్కొంటూ, తమ ప్రాంత అభివృద్ధికి మరింత కృషి చేయాలని సూచించారు. స్థానిక సమస్యలపై అవగాహనతో త్వరితగతిన స్పందించి, గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని, అధికారులు లేదా ప్రజలు ఫోన్ ద్వారా సంప్రదించినప్పుడు వెంటనే స్పందించి సరైన సమాచారం ఇవ్వాలని, ఎక్కువ సమయం తమ తమ పంచాయతీ పరిధిలోనే గడుపుతూ ప్రజలకు చేరువ కావాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను (కేజీబీవీలు) అధికారులు తరచుగా సందర్శించాలని, విద్యార్థులకు అందిస్తున్న విద్యా సదుపాయాలు, వసతి, తాగునీరు, పారిశుద్ధ్యం, ఆరోగ్య పరిరక్షణ చర్యలను సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం మరియు వసతి గృహాల్లో అందించే ఆహారం నాణ్యత, పరిశుభ్రత, పోషక విలువలను ప్రత్యేకంగా తనిఖీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని మౌలిక వసతులు సక్రమంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామ పరిధిలో వచ్చే ప్రజా ఫిర్యాదులను సాధ్యమైనంత వరకు గ్రామస్థాయిలోనే త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. స్థానికంగా పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు ఉపశమనం కల్పించాలని, మీ పరిధిలో లేని అంశాలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి వెంటనే తీసుకువెళ్లి, సమస్యల పరిష్కారానికి సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.

# హైదరాబాద్‌లో ఎంటిఆర్ మినిట్ ఫ్రెష్ బ్యాటర్ శ్రేణి ప్రారంభం

**హైదరాబాద్, ఏప్రిల్ 29 (నినాదం)**



ఎంటిఆర్ ఫుడ్స్ తమ కొత్త మినిట్ ఫ్రెష్ బ్యాటర్ శ్రేణిని హైదరాబాద్‌లో విడుదల చేసింది. నగరంలో పెరుగుతున్న సౌకర్యవంతమైన అల్పాహార అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఈ ఉత్పత్తులను ప్రవేశపెట్టింది. ఈ శ్రేణిలో దోసె బ్యాటర్ మరియు రైస్ రవ్వ ఇడ్లీ బ్యాటర్ అందుబాటులోకి తీసుకొచ్చింది . దోసె పిండి 425గ్రా (₹60), 850గ్రా (₹98), 1.5కేజీ (₹150) ప్యాక్స్‌లో లభిస్తుండగా, రైస్ రవ్వ ఇడ్లీ పిండి 750గ్రా ప్యాక్ ₹98కి అందుబాటులో ఉంచారు. దక్షిణ భారత అల్పాహారాల అనుభవంతో, రుచి మరియు సౌలభ్యాన్ని కలిపి ఈ ఉత్పత్తులను రూపొందించినట్లు సంస్థ తెలిపింది. హైదరాబాద్ వినియోగదారుల అభిరుచులను దృష్టిలో ఉంచుకుని, వేర్వేరు వంటకాల కోసం వేర్వేరు బ్యాటర్లను అందిస్తోంది. ఈ ఉత్పత్తులు నగరంలోని క్విక్-కామర్స్ మరియు ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో లభ్యమవుతాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు, ఈ సౌకర్యంతో పాటు ప్రామాణిక రుచిని అందించడమే తమ లక్ష్యమని..ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లో 15 శాతం మార్కెట్ వాటా కలిగి ఉన్నామని చెప్పారు. గుంటూర్లో 11,200 టన్నుల సామర్థ్యం కలిగిన తయారీ ప్లాంట్ ఉందన్నారు. తెలంగాణలో లోనూ యూనిట్ ఉందన్నారు.





# పార్టీ కార్యాలయ నిర్మాణం కార్యకర్తల సమన్వయానికి కేంద్రంగా మారుతుంది

## పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం)**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన నిర్వహించారు. పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ ఆలీలు ముఖ్య అతిథులుగా హాజరై నూతన భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నిజామాబాద్‌లో కొత్త కార్యాలయం నిర్మాణం పార్టీ కార్యకలాపాలకు కొత్త ఊపు తీసుకువస్తుందని కార్యకర్తల సమన్వయానికి ఇది కీలక కేంద్రంగా మారుతుందని అన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతామని పేర్కొన్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పార్టీ బలపాటుకు కార్యాలయాల నిర్మాణం అవసరమని, నిజామాబాద్‌లో నిర్మించబడుతున్న ఈ భవనం కార్యకర్తలకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ప్రజా పాలనలో పారదర్శకత, బాధ్యతాయుత సేవలను అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి ఇది ఒక కీలక మైలురాయి అని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తల కోసం ప్రత్యేకంగా కార్యాలయం నిర్మాణం జరగడం ద్వారా ప్రజలకు మరింత సమీపంగా సేవలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందనిఈ కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కారానికి కేంద్రంగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి, మేయర్ ఉమారాణి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నగేష్ రెడ్డి, సిటి కాంగ్రెస్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, రాష్ట్ర మైనింగ్ డెవలప్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సీడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, అగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్ రాజ్, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక చింతనతో ఐక్యత, ఆనందాన్ని కలిగిస్తుంది

## రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ ప్రతినిధి ఏప్రిల్ 29 (నినాదం )**

దేవాలయాల నిర్మాణం ప్రజలను ఐక్యంగా ఉంచి, ఆనందకరమైన వాతావరణాన్ని కల్పిస్తుందని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.బుధవారం ఆయన నల్లగొండ పట్టణంలోని 41వ డివిజన్ పరిధిలోని పద్మావతి నగర్ కాలనీ పార్క్‌లో నూతనంగా నిర్మించనున్న శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మించడం ఎంతో శుభపరిణామమని అన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు ఆ స్వామిని దర్శించుకునే సందర్భంలో స్థానికంగా ఆలయం నిర్మించుకోవడం ఈ ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మికంగా ఎంతో మేలు చేస్తుందన్నారు. పార్క్ అభివృద్ధి కోసం రూ.70 లక్షలతో పనులు ప్రారంభించామని, ఇప్పటికే అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు ఇదే పార్కులో కాలనీవాసులు సుమారు రూ.2 కోట్లతో నిర్మిస్తున్న ఈ దేవాలయానికి తన వంతు సహకారం అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.నల్గొండ అభివృద్ధి తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్న మంత్రి, మేయర్ పట్టణంలోని ప్రతి వార్డులో తిరుగుతూ పచ్చదనం, చెట్ల పెంపకంపై అవగాహన కల్పిస్తున్నారని ప్రశంసించారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఇలాంటి దేవాలయాల నిర్మాణం ప్రజలను ఐక్యంగా ఉంచి, ఆనందకరమైన వాతావరణాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి , స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటీసి గుమ్మల మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు వేణుగోపాల్ రెడ్డి, కవిత, పద్మావతి కాలనీ అధ్యక్షులు నేతి రఘుపతి, కార్యదర్శి ఆంజనేయులు ,ఉపాధ్యక్షులు వెంకటరమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# వర్షానికి ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**నల్లగొండ ప్రతినిధి నవంబర్ 29 (నినాదం)**

వర్షానికి కొనుగోలు కేంద్రాలలో దాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దారులు, మండల స్థాయి అధికారులతో పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఇప్పటివరకు 50 శాతానికి మించని మండలాలు గురువారంలోగా 50% చేరుకోవాలన్నారు. అలాగే 50 నుండి 70 శాతం మధ్య ఉన్న మండలాలు వేగం పెంచాలని చెప్పారు. పెట్రోల్, డీజిల్ పై సమీక్షిస్తూ ఎక్కడ "నో" స్టాక్ బోర్డు పెట్టకుండా చూడాలని , తహసిల్దార్లు వారి పరిధిలోని పెట్రోల్ బంకులను తనిఖీ చేసి అనవసరంగా ఎక్కువ మొత్తంలో ఎవరు పెట్రోల్ కొనకుండా చూడాలని చెప్పారు. సాదా బైనామా దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, తహసిల్దార్ స్థాయిలో ఉన్న అన్ని దరఖాస్తులు ఆర్డీవో లాగిన్ కి రావాలని, ఆర్డీవోలు ప్రతిరోజు రెండు ,మూడు మండలాలను సమీక్షించాలని, ఈ అంశంపై త్వరలోనే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి సమక్షించనున్న దృష్ట్యా దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. దరఖాస్తులను పూర్తిగా చదివిన తర్వాత పరిష్కారం చేయాలని, అనవసరంగా తిరస్కరించవద్దని, రాష్ట్ర ప్రభుత్వం సాదా బైనామ దరఖాస్తుల పరిష్కారానికి ఇది చివరి అవకాశమని , పట్టాదారుకు మేలు జరిగే విధంగా తహసిల్దార్లు చూడాలని, సాదా బైనామ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ దరఖాస్తుల పురోగతిపై వివరించారు.

# మూడేళ్లలో నియోజకవర్గంలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తాం

## త్వరలోనే జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్య పరిష్కరిస్తా

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్లగొండ ప్రతినిధి ఏప్రిల్ 29 (నినాదం)**



రానున్న మూడేళ్లలో నల్లగొండ నియోజకవర్గంలో 10 వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు . బుధవారం ఆయన నల్లగొండ పట్టణం41వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మించుకున్న ఇంటిని ఇంటి యజమానులు శ్రీనివాసరావు,పద్మ దంపతుల చే గృహప్రవేశం చేయించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా తెలంగాణలో ప్రభుత్వం ఒక్కో గృహానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తుండటం విశేషమన్నారు. ఇతర రాష్ట్రాల్లో కేవలం రూ.1.70 లక్షల వరకు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు.నల్గొండ పట్టణంలో ఇప్పటికే సుమారు 700 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టామని, ఎల్ 2, ఎల్ 3 కేటగిరీలకు సంబంధించిన సమస్యలను క్యాబినెట్‌లో చర్చించి త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.ఇంకా అవసరమైతే అదనంగా 5000 ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామన్నారు. పట్టణములో దేవరకొండ రోడ్డు, నార్కట్‌పల్లి రోడ్డు, తిప్పర్తి రోడ్డు ప్రాంతాల్లో స్థలాలను పరిశీలిస్తున్నామని, అన్ని అంశాలు పరిశీలించిన తర్వాత ఇందిరమ్మ కాలనీ నిర్మాణం చేపడతామని చెప్పారు. గతంలో కలెక్టరేట్ వెనుక భాగములో జర్నలిస్టులకు 8 ఎకరాల స్థలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో క్యాబినెట్లో పరిశీలించడం జరిగిందని, త్వరలో కలెక్టర్ తో మాట్లాడి అవసరమైతే సీఎం దృష్టికి తీసుకుపోయి జర్నలిస్టులకు ఇండ్లు కట్టించి ఇస్తామన్నారు ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఓపిక పాటించాలని,మిల్లర్లు తేమ శాతం అధికంగా ఉందని ఇబ్బందులు పెడుతున్న నేపథ్యంలో కొనుగోలు ప్రక్రియ కొంత ఆలస్యమైందని, ఇప్పటికే 50 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేసేలా అధికారులతో, కలెక్టర్‌తో నిరంతరం సమీక్ష చేస్తున్నామని వెల్లడించారు. మేయర్, అధికారులతో సమన్వయం చేస్తూ ట్యాంకులను నింపడం, అవసరమైన చోట బోర్లు, మోటార్లు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎలాంటి నీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నామని చెప్పారు.మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి,మాజీ జడ్పీటీసీ గుమ్మల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్ , కార్పొరేటర్లు వేణుగోపాల్ రెడ్డి, మామిడి కార్తీక్, తదితరులు ఉన్నారు.





# అర్జీ ఏదైనా.. పరిష్కారం పక్కా!

## మూడు నెలల్లోగా పెండింగ్ సమస్యలన్నీ క్లియర్

- **సాదాబైనామాలకు 45 రోజుల్లోనే విముక్తి**
- **త్వరలో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ**
- **ఆరెంపుల క్లస్టర్ 'ప్రజాదర్బార్'లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం)**

ప్రజా ప్రభుత్వం ప్రజల ముంగిటకే వచ్చిందని, ప్రజలు ఇచ్చే ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

**గడువులోగా పరిష్కారం.. అధికారులకు ఆదేశం**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "సాధారణ సమస్యలను వారం రోజుల్లోనే పరిష్కరించాలని అధికారులకు సూచించాం. ఇక ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న దీర్ఘకాలిక సమస్యలకు గరిష్ఠంగా 3 నెలల గడువు విధిస్తున్నాం. ఈలోపు ప్రతి దరఖాస్తుకు ఒక స్పష్టమైన పరిష్కారం చూపడమే మా లక్ష్యం" అని ప్రకటించారు. ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న సాధాబైనామా సమస్యలను 45 రోజుల్లోనే కొలిక్కి తెస్తామని కీలక ప్రకటన చేశారు.

**పేదల సొంతింటి కల.. మా బాధ్యత**

గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇళ్లు లేక ఇబ్బంది పడ్డ పేదలకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. మొదటి విడతలో 4.5 లక్షల ఇళ్లను మంజూరు చేశాం. ప్రతి సోమవారం బిల్లులు విడుదల చేస్తూ పారదర్శకత పాటిస్తున్నాం అని తెలిపారు. త్వరలోనే రెండో దశ ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి శ్రీకారం చుడతామన్నారు. రూరల్ మండల పరిధిలోని 12 గ్రామాల్లో గత రెండున్నరేళ్లలో రూ.386 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు.

**అన్నదాతకు వెన్నుదన్నుగా..**

రైతుల సంక్షేమంలో తమ ప్రభుత్వం రాజీ పడదని మంత్రి స్పష్టం చేశారు. రూ. 20,656 కోట్లతో 25 లక్షల మందికి రైతు రుణమాఫీ పూర్తి చేశామని, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తున్నామని గుర్తు చేశారు. కొత్త రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్ల కోసం వేచి చూస్తున్న అర్హులకు త్వరలోనే శుభవార్త చెబుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, విద్యుత్, ఇరిగేషన్, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖల చీఫ్ ఇంజనీర్లు, జిల్లా స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ వేగవంతం చేయాలి

## హమాలీ కూలీలను పెంచి నాణ్యమైన ధాన్యం సేకరణకు ఆదేశాలు

- **ఉపాధి హామీ పనుల్లో కూలీలకు ఎండల నుంచి రక్షణ చర్యలు చేపట్టాలి**
- **గుండారం ఐకెపి సెంటర్, ఎన్ఆర్ఈజీఎస్ (ఎస్సారెస్పీ కెనాల్) పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**మంథని ఏప్రిల్ 29 (నినాదం)**



నాణ్యమైన ధాన్యం సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.మంథని లోని వ్యవసాయ మార్కెట్లో ఐకెపి కేంద్రాన్ని కమాన్‌పూర్ మండలంలోని గుండారం ఐకెపి సెంటర్‌ను, ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం సేకరణలో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ ఎక్కువ మంది హమాలీ కార్మికులను సమకూర్చి వేగవంతంగా కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి తీవ్రత దృష్ట్యా రైతులకు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, త్రాగు నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు.అనంతరం ఉపాధి హామీ పనుల కింద చేపట్టిన ఎస్సారెస్పీ కెనాల్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రదేశాల్లో కూలీలకు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీరు, నీడ, విశ్రాంతి సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కాళిందిని,సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో నిర్మల్ జిల్లాకు ఉత్తమ స్థానం

## రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానం.. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం)**



పదవ తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానాన్ని కైవసం చేసుకుని సరికొత్త రికార్డు సృష్టించింది. జిల్లా సాధించిన ఈ ఘనవిజయాన్ని పురస్కరించుకుని బుధవారం అధికారుల సమక్షంలో సంబరాలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్నతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్, మరియు పరమేశ్వర్ తదితరులు పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ.. జిల్లా విద్యార్థులు కనబరిచిన ప్రతిభ గర్వకారణమని, విద్యాశాఖ అధికారులు మరియు ఉపాధ్యాయుల సమిష్టి కృషి వల్లే నిర్మల్ జిల్లా రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానంలో నిలిచిందని కొనియాడారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ మరియు సబ్ కలెక్టర్ సంకేత్ మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించడం జిల్లా విద్యా వ్యవస్థకు లభించిన గౌరవమని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న జిల్లా సాధించిన ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

# మే 1వ తేదీన మహబూబ్ నగర్‌లో జాబ్ మేళా

**గద్వాల భ్యూరో ఏప్రిల్ 29( నినాదం)**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఉమ్మడి జిల్లా స్థాయిలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 1వ తేదీన ఉదయం 9:00 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేళాలో జోగులాంబ గద్వాల జిల్లా యువతతో పాటు మహబూబ్‌నగర్, నారాయణపేట, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు చెందిన అభ్యర్థులు కూడా పాల్గొనవచ్చని తెలిపారు. ప్రభుత్వం 6 మార్చి 2026 నుండి 12 జూన్ 2026 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ద్వారా గ్రామీణ స్థాయిలో అవగాహన పెంపొందించడం, యువజన మరియు క్రీడా అంశాల అమలును బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మే 18 నుండి 23 వరకు యువజన మరియు క్రీడలపై అవగాహన కల్పిస్తూ వారోత్సవాలు నిర్వహించబడతాయన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా ఆయా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మే 23వ తేదీన నియామక పత్రాలు అందజేయబడతాయన్నారు. అర్హత కలిగిన జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# విద్యార్థులు బాధ్యత గల పౌరులుగా ఎదగాలి

## ఉన్నత లక్ష్యాలతోనే ఉజ్వల భవిష్యత్తు

- **టీనేజ్‌లో ఆకర్షణలపట్ల అవగాహన అవసరం**
- **వ్యసనాలకు దూరంగా ఉంటేనే మంచి భవిష్యత్తు**
- **విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల బ్యూరో ఏప్రిల్ 29( నినాదం)**





విద్యార్థులు టీనేజ్ లో కలిగే ఆకర్షణల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవగాహనతో ముందుకెళ్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం గోనుపాడులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు బాలల భద్రత, రక్షణ, దత్తత, ఆఫ్టర్ కేర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత క్షణికావేశంలో దారి తప్పితే వారి జీవితం మొత్తం అంధకారం అవుతుందన్నారు. విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉంటే మంచి పౌరులుగా ఎదగవచ్చన్నారు. గత రెండేళ్లుగా జోగులాంబ గద్వాల జిల్లాలో పోక్సో కేసులు పెరుగుతున్నాయని, చిన్నారుల భద్రత విషయంలో తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందన్నారు. అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు వృత్తి విద్య కోర్సులను అవగాహనతో నేర్చుకుంటే ఉద్యోగాలే కాకుండా ఇతర వృత్తుల్లోనూ రాణించవచ్చన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు ప్రతి ఒక్కరికి రాకపోయినా నిరుద్యోగులు ప్రైవేట్ రంగంలోనూ రాణించేందుకు ప్రభుత్వం అనేక ఉపాధి అవకాశాలను కల్పిస్తోందన్నారు. గద్వాలలో అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను ప్రారంభించడం జరిగిందని, విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాల్లో రాణించేందుకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తమ తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులు కేరీరును మలుచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అనంతరం డ్రగ్స్ నివారణ పై, పిల్లల భద్రతపై ముద్రించిన పలు గోడ పత్రికలను కలెక్టర్, ఇతర అధికారులు విడుదల చేశారు. అంతకుముందు పలువురు విద్యార్థులు మాట్లాడారు. సైకియాట్రిస్ట్ డాక్టర్ ప్రదీప్ విద్యార్థులకు డ్రగ్స్, ఇతర అంశాలపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ సునంద, కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్, బాలల సంరక్షణ అధికారి నరసింహా, ఇతర అధికారులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్య స్ఫూర్తి...!

సంపాదకీయం

కవులు ఎల్లప్పుడూ సమాజాన్ని మేల్కొలుపుతూనే ఉంటారు. సమాజ రుగ్మతలను ప్రశ్నిస్తూనే ఉంటారు. ప్రజలను చైతన్యం చేస్తూనే ఉంటారు. ఇలా ఎందరో తమ రచనల ద్వారా...సమాజహితం కోసం కవిత్వాన్ని రాస్తూ వస్తున్నారు. కాలమేదైనా తమకు అనుభవంలోకి వచ్చిన విషయాలను గమనించి వారు ఆయా కాలాల్లో ప్రజా చైతన్య దీపికలుగా వెలుగొందారు. అలాంటి వారిలో శ్రీరంగం శ్రీనివాసరావు ముందుంటారు. ఆయననే మనం శ్రీశ్రీగా పిలుచుకుంటాం. పాడవోయి భారతీయుడా అని శ్రీశ్రీ రాసిన ఓ సినిమా పాటలో స్వాతంత్ర్యం వచ్చెనని, సభలో పెట్టి, సంబరపడిపోకు అంటారు. అవినీతి, బంధుప్రీతి, చీకటి బజారు.. నిరుద్యోగ సమస్య ఇలా అన్నింటిని కలగలిపి రాసిన ఆ పాట నేటికి స్ఫూర్తి దాయకం. నిజంగా నేటికీ అది నిత్య నూతనం. కాలం మారింది. పాలకులు మారారు. కానీ పరిస్థితులు మారలేదు. ఇవన్నీ కూడా ముందే ఊహించి రాసిన మహాస్రష్ట మన శ్రీశ్రీ. తొలినాళ్లలో సంప్రదాయ ఛందస్సుతో భక్తి గీతాలు రాసినా, వెండితెరపై భావుకత పండించే సినీ గీతాలు రచించినా.. ఆయన అసలు సిసలు రూపం మాత్రం సామాజిక చైతన్యం లోనే ఆవిష్కృతమైంది. తాను జీవించిన కాలం నాటి సమాజ అవసరాలకు, మార్పులకు అనుగుణంగా స్పందిస్తూ, తన కలాన్ని అభ్యుదయ పథం వైపు మళ్ళించిన తీరు సాటిలేనిది. మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు, అందరి ప్రీతిపాత్రమైన 'శ్రీ శ్రీ' జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకోవడం మన కర్తవ్యం. 1910 ఏప్రిల్ 30న విశాఖపట్నంలో జన్మించిన శ్రీ శ్రీ, తన అక్షరాలతో తెలుగు సాహిత్యానికి కొత్త దిశను చూపించిన విప్లవ కవి, హేతువాది, అభ్యుదయవాది. ఆయన రచనలు సామాన్యుడి జీవన సమస్యలను, సమాజంలోని అసమానతలను, అణచివేతలను ప్రతిబింబించి, చైతన్యాన్ని రగిల్చాయి. శ్రీ శ్రీ సాహిత్యం తెలుగు కవిత్వంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. సాంప్రదాయ, ఛందోబద్ధ కవిత్వాన్ని ధిక్కరించి, సామాన్యుడి భాషలో, సమాజ సమస్యలను చర్చించే అభ్యుదయ కవిత్వానికి శ్రీ శ్రీ బాటలు వేశారు. ఆయన అత్యంత ప్రసిద్ధ రచన మహాప్రస్థానం (1950) తెలుగు సాహిత్యంలో ఒక మైలురాయిగా నిలిచింది. మరో ప్రపంచం, మరో ప్రపంచం, మరో ప్రపంచం పిలిచింది! పదండి ముందుకు, పదండి త్రోసుకు! అంటూ కార్మిక, కర్షక, శ్రామిక వర్గాలను ఉత్తేజపరిచే ఈ కవితా సంపుటి, ఆధునిక తెలుగు సాహిత్యాన్ని 'మహాప్రస్థానానికి ముందు, మహాప్రస్థానానికి తర్వాత' అని విభజించేలా చేసింది. శ్రీ శ్రీ కేవలం కవిగా మాత్రమే కాక, తెలుగు సినిమా పాటల రచయితగా కూడా తనదైన ముద్ర వేశారు. అల్లూరి సీతారామరాజు సినిమాలో తెలుగు వీర లేవరా, దీక్ష బూని సాగర అనే పాట తెలుగు సినిమా పాటకు జాతీయ స్థాయి గౌరవాన్ని తెచ్చిపెట్టింది. ప్రాస, శ్లేష, అల్పాక్షరాల్లో అనల్పార్థాన్ని స□ష్టించడంలో శ్రీ శ్రీ మేటి. ఆయన పాటలు సందర్భానుసారంగా ఆలోచనను రేకెత్తించేలా ఉంటాయి. శ్రీ శ్రీ ఒక హేతువాది, నాస్తికుడు, అభ్యుదయ వాది. ఆయన అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడిగా, విప్లవ రచయితల సంఘం స్థాపక అధ్యక్షుడిగా సామాజిక మార్పుకు క□షి చేశారు. 1955 సార్వత్రిక ఎన్నికలలో కమ□్యూనిస్టుల తరపున ప్రచారం చేసిన శ్రీ శ్రీ, 1969లో తెలంగాణ ఉద్యమ సమయంలో సమైక్యవాదాన్ని సమర్థిస్తూ ప్రదర్శనలు చేశారు. వ్యక్తికి బహువచనం శక్తి అనే ఆయన వాక్యం సమాజంలో చైతన్యాన్ని నింపింది. రాజవీధుల్లో, పండితుల చర్చాగోష్ఠుల్లో, రాజదర్బారుల్లో మాత్రమే వెలుగొందిన తెలుగు సాహిత్యాన్ని సామాన్యుడి చెంతకు తీసుకొచ్చిన మహాకవి శ్రీ శ్రీ అని చెప్పనక్కర్లేదు. నాదొక స్వర్గం! అనర్గళం, అనితర సాధ్యం, నా మార్గం! అంటూ ఆయన చాటిన ఆత్మవిశ్వాసం, తెలుగు జనాన్ని చైతన్య వంతులను చేస్తోంది. ఆయన కవితలు పరుగులు పెడతాయి, సూదుల్లా గుచ్చుకుంటాయి, ఆలోచనను రేకెత్తిస్తాయి. ఆయన సాహిత్య ప్రస్థానాన్ని, బహుముఖీన వ్యక్తిత్వాన్ని ప్రముఖ సినీ కవి వేటూరి శ్రీశ్రీ పుట్టుకతో మనిషి, వ□ద్ధాప్యంలో మహర్షి, మధ్యలోనే కవి, ఎప్పటికీ ప్రవక్త అన్న వేటూరి మాటలు శ్రీశ్రీ జీవిత కాలక్రమానికి నిలువుటద్దం. సాహితీ లోకంలో ఎన్నో మార్పుల గాలులు వీయవచ్చు, సిద్ధాంతాల తుఫానులు చెలరేగవచ్చు, కానీ శ్రీశ్రీ అనే మహాకవి సృష్టించిన అభ్యుదయ భావజాలం అనే సంతకాన్ని ఏ గాలీ చెరిపేయలేదని, దానికి కాలమే కాపలాగా నిలుస్తుందని గుర్తించాలి. శ్రీశ్రీ ద□ష్టిలో కవిత్వం అంటే కేవలం పదాల పొందిక కాదు. అది ఒక సామాజిక బాధ్యత. కవితా ఓ కవితా! నీ వెలుగుల వెంట పరుగెత్తుతా!' అని పాడుకున్నా, ఆ వెలుగును ఆయన సామాన్యుడి గుడిసెలో వెతకడానికే ప్రయత్నించారు. భావ కవిత్వపు సుకుమారత్వం నుండి 'మరో ప్రపంచం మరో ప్రపంచం మరో ప్రపంచం పిలిచింది' అనే గర్జన వైపు సాగిన ఆయన ప్రయాణం ఒక చారిత్రక అవసరం. 'కాయకష్టం చేసేవాడికి, చెమట చుక్కలు చిందించేవాడికి నా కవిత్వం అంకితం' అని ప్రకటించి నప్పుడు, ఆయన కేవలం ఒక కవిగా కాకుండా సామాజిక విప్లవకారుడిగా అవతరించారు. కుల మతాల చట్రంలో ఇరుక్కుపోయిన సమాజానికి ఆయన అక్షరాలు ఒక శస్త్రచికిత్స వంటివి. 'జగన్నాథ రథచక్రాల్ వస్తున్నాయ్ వస్తున్నాయ్ పతితులార భ్రష్టులార బాధాసర్పదష్టులార' అంటూ ఆయన ఇచ్చిన పిలుపు సామాన్యుడి గుండెల్లో ఒక ధైర్యాన్ని నింపింది. ఒక కవిగా ఆయన తన సౌందర్యారాధనను కూడా శ్రమలో వెతుక్కున్నారు. అందుకే శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనే లేదు అంటూ శ్రామికుడి చెమట చుక్కలో ప్రపంచాన్ని చూశారు. అలాగే యువతను చైతన్య పరచడంలో శ్రీశ్రీ శైలి అనన్యం. సోమరితనాన్ని నిరసిస్తూ ఆయన చేసిన హెచ్చరిక ఇప్పటికీ మార్మోగుతూనే ఉంటుంది. ఎముకలు కుళ్లిన, వయస్సు మళ్లిన సోమరులారా చావండి.. నెత్తురు మండే, శక్తులు నిండే సైనికులారా రారండి! అని పిలుపునిచ్చినప్పుడు, ఆయనలోని ప్రవక్త స్పష్టంగా కనిపిస్తారు. గాలి ఎటు వీచినా, కాలం ఎటు మళ్లినా తన నిబద్ధతను మార్చుకోని ఆ అక్షర యోధుడు, నిప్పులు కురిపించే కన్నులతోనే వెన్నెల లాంటి స్వచ్ఛమైన అభ్యుదయాన్ని కలగన్నారు. కాలం మారుతున్నా, లోకం కొత్త పుంతలు తొక్కుతున్నా, తెలుగువాడి గుండె చప్పుడై వినిపించే శ్రీశ్రీ సంతకం అక్షర సత్యమై నిలిచి ఉంటుంది. నేను సైతం ప్రపంచాగ్నికి సమిధ నొక్కటి ఆహుతిచ్చాను అని ప్రకటించిన ఆ మహనీయుడు, తన రచనల ద్వారా సామాన్యుడికి ఆత్మ గౌరవాన్ని ప్రసాదించారు.




## భారతీయ ఆరోగ్య యవనికపై
# 'ఆయుష్మాన్' సంతకం

**పేదవాడి ముంగిట కార్పొరేట్ వైద్యం**
**ఆయుష్మాన్ భారత్ దివస్ ప్రత్యేక కథనం**

**భారతదేశ సామాజిక, ఆర్థిక ముఖచిత్రంలో ఆరోగ్య రంగం ఒక కీలకమైన పాత్రను పోషిస్తోంది. ఒక దేశాభివృద్ధికి ఆ దేశ ప్రజల ఆరోగ్యమే ప్రాధాన్యత కావాలనే 'ఆరోగ్యమే మహాభాగ్యం' అనే ఆర్యోక్తిని అక్షరాలా నిజం చేస్తూ భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన విప్లవాత్మకమైన పథకమే 'ఆయుష్మాన్ భారత్'.**

ఏప్రిల్ 30న జరుపుకునే 'ఆయుష్మాన్ భారత్ దివస్' కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, దేశంలోని ప్రతి పౌరుడికి వైద్యం ఒక హక్కుగా మారాలనే ఆశయానికి ప్రతిరూపం. 2018 సెప్టెంబరు 23న జార్ఖండ్ రాజధాని రాంచీ వేదికగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ పథకం, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ ప్రాయోజిత ఆరోగ్య భద్రతా పథకంగా ఖ్యాతి గడించింది. వైద్యం అంటే కేవలం నయం చేయడం మాత్రమే కాకుండా, నివారణ మరియు సంరక్షణ అనే రెండు ముఖ్యమైన స్తంభాలపై ఈ పథకం నిర్మించబడింది.

చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే, భారత దేశంలో వైద్య ఖర్చులు భరించలేక ప్రతి ఏటా సుమారు ఆరు కోట్ల మంది ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువకు వెళ్తున్నట్లు అంచనాలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, పట్టణాల్లోని అట్టడుగు వర్గాల ప్రజలు గుండె జబ్బులు, క్యాన్సర్, మూత్ర పిండాల వ్యాధుల వంటి ప్రాణాంతక వ్యాధులకు గురైనప్పుడు ఆస్తులు అమ్ముకోవడం లేదా అధిక వడ్డీలకు అప్పులు చేయడం నిత్యకృత్యంగా ఉండేది. ఈ గడ్డు పరిస్థితులను రూపుమాపే లక్ష్యంతో 'నేషనల్ హెల్త్ పాలసీ 2017' సిఫార్సుల మేరకు ఆయుష్మాన్ భారత్ ఆవిర్భవించింది. దీనిని ప్రధానంగా రెండు భాగాలుగా విభజించారు. మొదటిది, దేశవ్యాప్తంగా 1.5 లక్షల 'ఆరోగ్య మరియు సంక్షేమ కేంద్రాల' ఏర్పాటు. ఇవి కేవలం చికిత్సకే పరిమితం కాకుండా, యోగా, వ్యాయామం, గర్భిణీ స్త్రీలకు పోషకాహార సలహాలు మరియు అంటువ్యాధుల నియంత్రణ వంటి విధులను నిర్వహిస్తూ ప్రాథమిక ఆరోగ్య రక్షణను పటిష్టం చేస్తున్నాయి. రెండవది, 'ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన'. ఇది ఒక బీమా రక్షణ కవచంలా నిలిచి, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి ఐదు లక్షల రూపాయల వరకు నగదు రహిత చికిత్సను అందిస్తుంది.

సాంకేతిక పరిజ్ఞానాన్ని వైద్యంతో అనుసంధానించడంలో ఆయుష్మాన్ భారత్ అద్భుతమైన ప్రతిభను కనబరిచింది. గతంలో ఏదైనా పథకం లబ్ధి పొందాలంటే అనేక పత్రాలు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది. కానీ ఈ పథకంలో 'పేపర్ లెస్' మరియు 'క్యాష్ లెస్' విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా పారదర్శకతను పెంచారు. సామాజిక ఆర్థిక కుల గణన ఆధారంగా లబ్ధిదారులను గుర్తించి, వారికి 'ఆయుష్మాన్ కార్డులు' అందజేయడం వల్ల ఎక్కడికైనా వెళ్లి వైద్యం చేయించుకునే వెసులుబాటు కలిగింది. 'పోర్టబిలిటీ' అనే అంశం ఈ పథకంలో హైలైట్ అని చెప్పవచ్చు. అంటే, ఒక రాష్ట్రానికి చెందిన వ్యక్తి దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలోనైనా ఈ పథకం కింద నమోదైన ఆసుపత్రిలో ఉచితంగా చికిత్స పొందవచ్చు. వలస కూలీలకు, నిరంతరం ప్రయాణించే శ్రామిక వర్గానికి ఇది ఒక వరంలా మారింది. అధికారిక గణాంకాల ప్రకారం, ఇప్పటివరకు 30 కోట్లకు పైగా ఆయుష్మాన్ కార్డులు జారీ చేయబడ్డాయి మరియు 6 కోట్లకు పైగా ఆసుపత్రి అడ్మిషన్ల ద్వారా ప్రజలు లబ్ధి పొందారు. దీని ద్వారా ప్రభుత్వం సుమారు 75,000 కోట్ల రూపాయలకు పైగా ప్రజల సొంత ఖర్చులను ఆదా చేసింది.

వైద్య రంగంలో ఉన్న అసమానతలను తొలగించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశ్యం. వైద్య సదుపాయాలు కేవలం కార్పొరేట్ శక్తులకు లేదా సంపన్నులకు మాత్రమే పరిమితం కాకుండా, సామాన్యుడి ముంగిటకు చేరవేయడంలో ఆయుష్మాన్ భారత్ సఫలీకృతమైంది. ముఖ్యంగా మహిళలు, పిల్లలు మరియు వృద్ధుల ఆరోగ్యంపై ఇది సానుకూల ప్రభావం చూపింది. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు చేసే కీమోథెరపీ, గుండె శస్త్రచికిత్సలు, మోకాలి చిప్పల మార్పిడి వంటి ఖరీదైన వైద్య సేవలు ఈ పథకం పరిధిలోకి రావడంతో మధ్యతరగతి మరియు పేద కుటుంబాలు ఊపిరి పీల్చుకున్నాయి. సుమారు 1,900 రకాల వైద్య ప్రక్రియలు ఈ పథకం కింద అందుబాటులో ఉన్నాయి. ఇది కేవలం ప్రభుత్వ ఆసుపత్రులకే పరిమితం కాకుండా, వేలాది ప్రైవేట్ ఆసుపత్రులను కూడా ఇందులో భాగస్వాములను చేయడం ద్వారా రోగులకు మెరుగైన సేవల ఎంపికను కల్పించింది. ఫలితంగా ప్రైవేట్ రంగంలో కూడా ఆరోగ్య సేవల నాణ్యత పెరగడమే కాకుండా, పోటీ తత్వం పెరిగి సామాన్యుడికి మేలు జరుగుతోంది.

అయితే, ఇంతటి బృహత్తర పథకం అమలులో కొన్ని సవాళ్లు ఎదురవ్వడం సహజం. భారత



దేశం వంటి అపారమైన జనాభా కలిగిన దేశంలో, ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించడం ఒక పెద్ద సవాలు. మారుమూల గ్రామాల్లో నివసించే ప్రజలకు ఇప్పటికీ తమకు ఉన్న హక్కుల గురించి పూర్తిస్థాయిలో తెలియదు. అలాగే కొన్ని చోట్ల ప్రైవేట్ ఆసుపత్రులు బిల్లింగ్‌లో అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ లోపాలను సరిదిద్దడానికి ప్రభుత్వం 'నేషనల్ హెల్త్ అథారిటీ' ద్వారా కఠినమైన పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డేటా అనలిటిక్స్ ఉపయోగించి మోసపూరిత క్లెయిమ్‌లను గుర్తించడం, తద్వారా పారదర్శకతను కాపాడటం జరుగుతోంది. అదనంగా, 'ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్' ద్వారా ప్రతి పౌరుడికి ఒక ప్రత్యేక హెల్త్ ఐడిని సృష్టించడం ద్వారా వారి వైద్య చరిత్రను డిజిటలైజ్ చేస్తున్నారు. దీనివల్ల రోగి ఏ ఆసుపత్రికి వెళ్లినా పాత రిపోర్టులు వెంట తీసుకెళ్లాల్సిన అవసరం లేకుండా, డాక్టర్లు వారి అనారోగ్య చరిత్రను సులభంగా తెలుసుకునే వీలు కలుగుతుంది.

ఆయుష్మాన్ భారత్ పథకం కేవలం రోగాల నివారణకే పరిమితం కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా పరోక్షంగా ప్రభావం చూపుతోంది. ఆరోగ్యవంతుడైన పౌరుడు దేశాభివృద్ధిలో చురుగ్గా పాల్గొనగలడు. ఒక కుటుంబంలోని సంపాదించే వ్యక్తి అనారోగ్యం పాలైతే ఆ కుటుంబం మొత్తం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతుంది. ఆయుష్మాన్ భారత్ అటువంటి కుటుంబాలకు భరోసా కల్పిస్తూ, వారిని పేదరికం నుండి కాపాడుతోంది. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్' అనే నినాదానికి ఆయుష్మాన్ భారత్ ఒక ప్రయోగాత్మక రూపం. భవిష్యత్తులో ఈ పథకాన్ని మరింత విస్తరించి, మధ్యతరగతి ప్రజలను కూడా పూర్తిగా కవర్ చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే వైద్యుల సంఖ్యను పెంచడం, నర్సింగ్ సిబ్బందికి మెరుగైన శిక్షణ ఇవ్వడం మరియు మందుల లభ్యతను పెంచడం వంటి చర్యలు తీసుకుంటే భారతదేశం ఆరోగ్య రంగంలో ప్రపంచ గురువుగా ఎదగడం ఖాయం.

ఆయుష్మాన్ భారత్ దివస్ అనేది ఆరోగ్య ప్రజాస్వామ్యానికి ఒక నిదర్శనం. రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును గౌరవిస్తూ, ప్రతి ప్రాణాన్ని కాపాడాలనే సంకల్పంతో ఈ పథకం ముందుకు సాగుతోంది. ఆరోగ్య రక్షణ అనేది దానం కాదు, అది ప్రజల హక్కు అనే చైతన్యాన్ని ఈ పథకం తీసుకువచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లోని లక్షలాది మందికి నాణ్యమైన వైద్యం అందడం ద్వారా సామాజిక న్యాయం చేకూరుతోంది. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలు కలిసికట్టుగా కృషి చేస్తే, 'ఆరోగ్య భారత్ – ఆనంద భారత్' అనే లక్ష్యం త్వరలోనే సిద్ధాంతం నుండి ఆచరణలోకి వస్తుంది. ఈ పథకం ద్వారా లభించే ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకున్నప్పుడే ఆయుష్మాన్ భారత్ దివస్ యొక్క అసలైన లక్ష్యం నెరవేరుతుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్**
**కాలమిస్ట్...9440595494**

## మేమే లేకపోతే మీరు ఫ్రెంచ్ మాట్లాడిల్సి వచ్చేది
**ట్రంప్‌కు బిట్రన్ రాజు ఛార్లెస్ చురకలు**



వాషింగ్టన్ : బ్రిటిష్ వారు లేకపోతే అమెరికా ప్రజలు ఫ్రెంచ్ మాట్లాడాల్సి వచ్చేదంటూ బ్రిటన్ రాజు ఛార్లెస్ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఎద్దేవా చేస్తూ చురకలు అంటించారు. మంగళవారం రాత్రి అధ్యక్ష కార్యాలయంలో జరిగిన స్టేట్ డిన్నర్‌లో ఆయన సరదాగా మాట్లాడుతూ.. రెండో ప్రపంచ యుద్ధంలో అమెరికా సహాయం చేయకపోతే య రోపియన్ దేశాల ప్రజలు జర్మన్, జపనీస్ మాట్లాడేవారని ట్రంప్ గతంలో అన్న మాటలను బ్రిటన్ రాజు గుర్తుచేశారు. 'అధ్యక్షా.. అమెరికా లేకపోతే య రోపియన్ దేశాలు జర్మన్ మాట్లాడేవని మీరు ఇటీవల వ్యాఖ్యానించారు. నేనేం చెబుతున్నానంటే ఒకవేళ మేము లేకపోతే, మీరు ఫ్రెంచ్ మాట్లాడేవారు' అని చార్లెస్ చమత్కరించారు. 250 ఏళ్ల క్రితం అమెరికాకు స్వాతంత్ర్య□ం రాకముందు.. ఈ దేశంపై పట్టు కోసం బ్రిటన్, ఫ్రాన్స్ చేసిన ప్రయత్నం గురించి ఆయన ప్రస్తావించారు. లండన్‌`వాషింగ్టన్ మధ్య ఉన్న ప్రత్యేక సంబంధాన్ని కొనియాడారు. అనంతరం ట్రంప్ మాట్లాడుతూ.. స్టేట్ డిన్నర్‌లో అద్భుతమైన ప్రసంగం చేసినందుకు బ్రిటన్ రాజును అభినందించారు. ఇరాన్‌తో యుద్ధం విషయంలో తమకు మద్దతిచ్చేందుకు ఆ దేశ ప్రధాని కీర్ స్టార్మర్ ముందుకు రాకపోవడాన్ని విమర్శించారు.

## టీడీపీ కోసం
# కష్టపడ్డవారికే పదవులు

**ఎంత సీనియర్ అయినా పట్టించుకోను**
**ప్రజలకోసం పాటుపడుతూ..పార్టీ కోసం కష్టపడాల్సిందే**
**దేశంలో అత్యంత క్రమశిక్షణ కలిగిన పార్టీ టిడిపి**
**సామాన్య మహిళా కార్యకర్తకు పొలిట్‌బ్యూరోలో స్థానం కల్పించాం**
**టిడిపి కార్యవర్గ ప్రమాణస్వీకారంలో చంద్రబాబు పిలుపు**




అమరావతి : తెలుగుదేశం పార్టీ అభివ□ద్ధికి, రాష్ట్ర పురోగతికి క□షి చేసిన వారికే పార్టీ పదవుల్లో పెద్దపీట వేస్తామని తెలుగుదేశం అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సీనియారిటీ ఉంటే పదవులు రావని, సిన్సియార్టీతో పనులు చేసేవారిని ఆదరిస్తామని అన్నారు. తనకు అత్యంత దగ్గర వారైనా కప్పు కాఫీ ఇచ్చి పంపుతానే తప్ప, పార్టీ పదవులు అప్పగించి తప్పు చేయనని స్పష్టం చేశారు. తాను గుడ్డిగా ఎవరికీ బాధ్యతలు అప్పగించనని, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేవారినే ప్రోత్సహిస్తానని చంద్రబాబు నాయుడు తేల్చి చెప్పారు. బలమైన కేడర్ కలిగిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. దేశంలో టీడీపీ లాగా క్రమశిక్షణ కలిగిన పార్టీ ఎక్కడా లేదని అభిప్రాయపడ్డారు. బుధవారం తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేత□త్వంలో పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగాచంద్రబాబు మాట్లాడుతూ..'కార్యకర్తే అధినేత అనే మన సిద్ధాంతాన్ని ఆచరణలో చూపిద్దాం. లోకేష్ పార్టీలో ప్రక్షాళన తెచ్చి కార్యకర్తలకు బీమా కల్పించారు. ప్రతి పోలింగ్ బూత్‌లోనూ మనం బలపడాలి. వచ్చే ఎన్నికల్లో 2024లో వచ్చిన ఓట్ల కంటే ఎక్కువ రావాలి. అన్ని సవి□కరణలు చూసి కార్యవర్గాన్ని ఎంపిక చేశాం. సీనియారిటీ, సిన్సియారిటీ, కమిట్‌మెంట్ చూసి పదవులకు ఎంపిక చేశాం. 4 దశాబ్దాలుగా కమిటీలను నియమిస్తున్నాం. కానీ, ఇంతవరకు ఎప్పుడూ ఇంత కసరత్తు చేయలేదు. సీనియర్లను గౌరవిస్తూ కొత్తవారికి అవకాశం ఇచ్చాం. ఒక మండల పార్టీ నేతను పొలిట్ బ్యూరో మెంబర్‌ను చేశాం. సామాన్య కార్యకర్తలకు పార్టీలో పదవులొచ్చాయి' అని అన్నారు. ఒక్క ఓటమితోనే రాజకీయ పార్టీలు చాపచుట్టేస్తున్నాయి. గెలిచినా.. ఓడినా.. సగర్వంగా ఎగిరే జెండా పసుపు జెండా. 44 ఏళ్లలో అనేక సంక్షోభాలు, సవాళ్లను చూశాం. పసుపు జెండా పౌరుషం ఎప్పుడూ తగ్గలేదు. 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే వచ్చే ఎన్నికల్లో అధికంగా రావాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తే అధినేత అనేది మన సిద్ధాంతం.. ఆచరణలో చేసి చూపించాం అని చంద్రబాబు అన్నారు. తెలుగు జాతి ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ కొనసాగుతుందని చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పార్టీ కార్యకర్తలే అసలు బలం అని పేర్కొన్నారు. తెలుగుదేశం కార్యకర్తలు ఎప్పుడూ వి□సం మెలేస్తారని, ఎవరికీ తలవంచరని అన్నారు. నూతన కమిటీలను ఎన్నో వడపోతలు, వ్యూహాలతో ఏర్పాటు చేశామని చంద్రబాబు తెలిపారు. కార్యకర్తే అధినేత అనే నినాదాన్ని కేవలం మాటలకే పరిమితం చేయకుండా విధానంగా మార్చుకున్నామని పేర్కొన్నారు. మహిళలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని, మహిళా బిల్లుకు పూర్తిగా మద్దతు ఇచ్చామని చెప్పారు. చదువుకున్న వారికి మంత్రి పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు చంద్రబాబు.. రామ్మోహన్ నాయుడు, శబరి, రాజేష్ వంటి యువ నాయకులను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషించారని, □టైనింగ్ క్లాసులు నుంచి కార్యకర్తల సంక్షేమం వరకు సమర్థవంతంగా నిర్వహించారని కొనియాడారు. రాష్ట్రానికి 20 లక్షల ఉద్యోగాలు తీసుకురావాలనే లక్ష్యంతో లోకేష్ క□షి చేస్తున్నారని చంద్రబాబు తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీకి రావడానికి లోకేష్ క□షే కారణమని పేర్కొన్నారు. ఆయన సామర్థ్యాన్ని గుర్తించి వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించామని చెప్పారు. అది పదవి కాదని, అత్యున్నత బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో టీడీపీ బలం పెరగాలని, 2024 ఎన్నికల్లో వచ్చిన ఓట్లకంటే మరింత ఎక్కువ ఓట్లు సాధించాలని పిలుపునిచ్చారు. గతంలో కార్యకర్తలు ఎదుర్కొన్న కష్టాలు తనకు గుర్తున్నాయని అన్నారు టీడీపీ అధినేత చంద్రబాబు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ కేంద్ర సహకారంతో గట్టెక్కిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఒక్కో అడుగు ముందుకు వేస్తూ వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని అన్నారు. నిలిచిపోయిన కేంద్ర పథకాలను పునరుద్ధరించామని, అప్పులను రీషెడ్యూల్ చేస్తున్నామని చెప్పారు. సూపర్ సిక్స్ హామీ□లను అమలు చేస్తున్నామని, ప్రజలకు వాట్సాప్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. గూగుల్ క్లౌడ్ ఏఐ డేటా సెంటర్ సహా పలు ఐటీ సంస్థలను తీసుకువచ్చి విశాఖపట్నాన్ని టెక్ నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రత్యర్థి పార్టీపై కూడా చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర□న్ని నాశనం చేశారని, ఇప్పుడు కూడా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వానికి నిధులు వస్తుంటే వాటిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఫేక్ ప్రచారంతో ప్రజల్లో అనుమానాలు కలిగించడంలో ప్రత్యర్థి పార్టీ ముందుంటుందని విమర్శించారు. అయితే ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, కుట్రలకు ఇక కాలం చెల్లిందని స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ చేస్తున్న విధ్వంసాన్ని అనునిత్యం ప్రజలకు చెప్పాలని అన్నారు. కిల్లింగ్ మనస్తత్వంతో ఉన్న పార్టీకి సంక్షేమం పట్టదని.. అభివ□ద్ధి అంటే గిట్టదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు తీసుకువస్తుంటే వాటిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని.. అయినప్పటికీ ప్రభుత్వంపై విశ్వాసంతో పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. ప్రత్యర్థి పార్టీ కుట్రలకు ఇక కాలం చెల్లిందన్నారు. 'ఓసీడీ అనేది ఓ వ్యాధి.. గొడ్డలి పార్టీకి ఇప్పుడు సీసీడీ వ్యాధి సోకింది. క్రెడిట్ చోరీతో గొడ్డలి పార్టీ అనారోగ్యానికి గురైంది. వీళ్లని ఇలాగే వదిలేస్తే.. దేశానికి స్వాతంత్ర్య□ం కూడా తామే తెచ్చామని చెబుతారు. ఆపరేషన్ సిందూర్‌కు డ్రోన్లు కూడా ఇచ్చామని గొడ్డలి పార్టీ చెప్పేలా ఉంది. ఫేక్ ప్రచారంతో మనకే అనుమానం వచ్చేలా చేయడంలో గొడ్డలి పార్టీ ముందుంటుందని అంటూ సీఎం చంద్రబాబు వ్యంగ్యా□స్త్రాలు సంధించారు.

## తండ్రికి విలువ ఇవ్వని కవిత
# అమ్మ ఎలా అవుతుంది

**అన్నమీద కోపంతో తండ్రిని తిడితే ఎలా**
**ఎంతయినా కెసిఆర్ ఉద్యమ కారుడు కదా**
**కెసిఆర్ లేకుంటే కవిత ఎక్కడ ఉండేవారు**
**లిక్కర్ కేసులో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదు**
**తనకు పదవి ఇస్తే మరింత బాగా పనిచేస్తా**
**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

యాదాద్రిభువనగిరి:
తండ్రికి విలువ ఇవ్వని మనిషి అమ్మ ఎలా అవుతుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కవితను ఉద్దేశించి ప్రశ్నించారు. తన అన్న వి ద ఉన్న కోపాన్ని తండ్రి వి ద చూపడం తప్పన్నారు. ఈ మేరకు టీఆరఎస్ అధ్యక్షురాలు కవితపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కవిత పార్టీ పెట్టడం.. అది కూడా టీఆరఎస్ పేరు వి దనే పార్టీ పెట్టడం హాస్యాస్పదమన్నారు. కూతురికి తండ్రి అంటే ప్రేమ ఉండాలని.. కానీ కవిత తన మొదటి సమావేశంలో తండ్రిని తిట్టి మర్యాద పోగొట్టుకున్నారని అన్నారు. ఉద్యమకారుడు కేసీఆర్‌ను తిట్టడం తనకు బాధేసిందని తెలిపారు. మద్యం కుంభకోణంలో కవితకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని.. కేసు పూర్తి కాలేదని ఎమ్మెల్యే తెలిపారు. డబ్బులు ఉన్నాయని పార్టీ పెట్టడమంటే పాన్ షాప్ పెట్టేంత సులువైందన్నారు. మంత్రి పదవిపై అధిష్ఠానం తనకు హామీ ఇచ్చిందని... మాట నిలబెట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. ఐదు రాష్ట్రా ల ఎన్నికల ఫలితాల తర్వాత కేబినెట్ విస్తరణ ఉండొచ్చని తెలిపారు. మంత్రి పదవి ఇస్తే మరింత కష్టపడి పనిచేస్తానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు, రాజకీయ చర్యలపై స్పందిస్తూ ఆయన పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. కవిత పార్టీ ఏర్పాటు విషయాన్ని రాజగోపాల్ రెడ్డి 'బిగ్ జోక'గా అభివర్ణించారు. అదే విధంగా టిఆరఎస్ పేరుతో పార్టీ పెట్టడం మరో జోక్ అని వ్యాఖ్యానించారు. కవితకు ఉన్న గుర్తింపు కేవలం ఒక ఉద్యమకారుడు బిడ్డగా మాత్రమేనని, ఆమె స్వతంత్ర రాజకీయ నాయకత్వం ఇంకా నిరూపించుకోలేదని అన్నారు. మొదటి సమావేశంలోనే తన తండ్రి అయిన కేసీఆర్‌ను విమర్శించడం సరైంది కాదని రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తండ్రిపై గౌరవం, ప్రేమ ఉండాలని, అలాంటి విలువలు లేకపోతే ఆమె వ్యక్తిత్వం ప్రశ్నార్థకమవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. తండ్రికి విలువ ఇవ్వని మనిషి అమ్మ ఎలా అవుతుందిఅంటూ ఆయన తన అసంత□ప్తిని వ్యక్తం చేశారు. అలాగే కవిత అన్నపై ఉన్న కోపాన్ని తండ్రిపై చూపడం సరికాదని అన్నారు. కుటుంబ సమస్యలను రాజకీయ వేదికపైకి తీసుకురావడం సరైన పద్ధతి కాదని ఆయన సూచించారు. కవితపై ఉన్న మద్యం కుంభకోణం ఆరోపణల విషయమై.. ఆమెకు ఇంకా క్లీన్ చిట్ రాలేదని, నిర్దోషి అని తేలలేదని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కేవలం డబ్బులు ఉన్నాయనే కారణంతో పార్టీ పెట్టడం అంత సులువు కాదని, అది పాన్ షాప్ పెట్టినంత ఈజీ కాదని వ్యాఖ్యానించారు. తనంతట తాను పోటీ చేసినా కవితకు డిపాజిట్ కూడా రాదని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. ఇక తన రాజకీయ భవిష్యత్తుపై మాట్లాడుతూ, అధిష్టానం తనకు పెద్ద పదవి ఇస్తే ఆ బాధ్యతను న్యాయంగా నిర్వహిస్తానని తెలిపారు. బుధవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కార్యాలయంలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



## ఉరి వేసుకుని పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్య



**వికారాబాద్, ఏప్రిల్ 29(నినాదం):** వ్యక్తిగత పరమైన సమస్యలతో మనస్థాపానికి గురైన మహిళా పోలీస్ కానిస్టేబుల్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన దారూర్ మండలం రైల్వే స్టేషన్ గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామస్తుల, పోలీసుల కథనం ప్రకారం దేగవత్ తుల్సిబాయి (23) పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తుంది. ఈ నేపథ్యంలో కుటుంబ సమస్యలతో మనస్థాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని అత్మ హత్య చేసుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం వికారాబాద్ ప్రభుత్వ అసుపత్రికి తరలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా విగ్రహాల ప్రతిష్టాపన



**వికారాబాద్, ఏప్రిల్ 29 (నినాదం):** నవాబుపేట మండల పరిధిలోని ఎక్ మామిడి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ శారదాంబ, శ్రీ వినాయక విగ్రహ ప్రతిష్టాపనతో పాటు నాగదేవతలు, గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బుధవారం శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ మహేందర్ రెడ్డి, చేవెళ్ళ ఎమ్మెల్యే కాలే యాదయ్య. నూతన ఆలయంలో ఏర్పాటు చేసిన యజ్ఞ హోమంలో పాల్గొని, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య రంగారెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, గాడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ జడ్పిటిసి మల్లారెడ్డి తదితరులు హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, స్థానిక సర్పంచ్ నర్మదా మల్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు దేవయ్య, వెంకట్ రెడ్డి, రఫీ, నాయకులు యాదవరెడ్డి, నరందర్ రెడ్డి, ప్రభాకర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో ప్రతిఒక్కరూ విధిగా పాల్గొనండి

### పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

### జనగణనలో వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు, ఏప్రిల్ 29 (నినాదం):** జన గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేశ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం పటాన్చెరులోని తన నివాసంలో స్వీయ జన గణనను ప్రారంభించారు. తనతో పాటు తన కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి జనగణన ఎంతో కీలకమని.. ఖచ్చితమైన వివరాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం సమర్థవంతమైన సంక్షేమ పథకాలు రూపొందించడంలో ఉపయోగపడుతుందన్నారు. ఆధునిక టెక్నాలజీ వినియోగించడం ద్వారా జనగణన ప్రక్రియ మరింత సులభతరమైందన్నారు. ప్రజలు యాప్ ద్వారా స్వీయ జనగణన సైతం చేసుకోవచ్చని తెలిపారు. అధికారులు ఇళ్లకు వచ్చిన సమయంలో పూర్తి వివరాలు అందించాలని.. ఎటువంటి గోప్యతకు చోటు ఇవ్వకూడదని విజ్ఞప్తి చేశారు. దీని ద్వారా బడుగు బలహీన వర్గాల జీవన స్థాయి ప్రమాణాలు, వెనుకబాటుతనం, విద్య స్థాయి, తదితర అంశాల పైన స్పష్టమైన సమాచారం లభిస్తుందన్నారు. ప్రజలు అందించే ప్రతి సమాచారం పూర్తి భద్రతతో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ పటాన్చెరు డిప్యూటీ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఏ ఆర్ ఓ అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# పోలీస్ విభాగంలో క్రమశిక్షణే ప్రధానం

### పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్





**సిద్దిపేట, బ్యూరో, ఏప్రిల్ 29 (నినాదం):** పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో "జెండర్ సెన్సిటైజేషన్" (లింగ వివక్షత – అవగాహన) అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమాన్ని బుధవారం రోజున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రారంభంలో 'షీ టీమ్స్' ఆధ్వర్యంలో మహిళల భద్రత, రక్షణపై రూపొందించిన పలు అవగాహన వీడియోలను ప్రదర్శించారు. అనంతరం మహిళా పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్ దుర్గ మాట్లాడుతూ.. సమాజంలో మరియు పని ప్రదేశాల్లో లింగ సమానత్వం ఎంత ముఖ్యమో వివరించారు. పని ప్రదేశాల్లో మహిళలపై జరిగే వేధింపులకు వ్యతిరేకంగా ఉన్న చట్టాలు, మహిళా హక్కులు పై న్యాయవాది రియాజుద్దీన్ సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీపీ మాట్లాడుతూ పోలీస్ విభాగం అత్యంత క్రమశిక్షణతో కూడిన విభాగం అని చెప్పారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణను పాటించాలన్నారు. పని ప్రదేశాల్లో మహిళా సిబ్బంది పట్ల వేధింపులను ఏమాత్రం సహించబోమని, ఎవరైనా ఫిర్యాదు చేస్తే వారిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తోటి సిబ్బందితో మాట్లాడేటప్పుడు ఎంతో మర్యాదగా, గౌరవంగా ప్రవర్తించాలన్నారు. విధి నిర్వహణలో ఒకరిపై ఒకరు అనుచిత వ్యాఖ్యలు చేయకూడదన్నారు. బాధితులు ఎవరైనా తమ సమస్యను చెప్పుకోవడానికి ముందుగా పోలీస్ స్టేషన్‌కే వస్తారు. కాబట్టి ప్రజలతో మరియు తోటి సిబ్బందితో ఎలా ప్రవర్తించాలో ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. పోలీస్ ఫోర్స్ అంతా ఒకే కుటుంబంలా, ఐక్యతతో పనిచేయాలన్నారు. మనం ధరించే యూనిఫాం పట్ల విధేయతతో ఉంటూ, గౌరవప్రదంగా బాధ్యతలు నిర్వర్తించాలన్నారు. చివరగా, స్టేషన్‌కు వచ్చే మహిళా ఫిర్యాదుదారులతో సానుభూతితో , గౌరవంగా మాట్లాడాలని మరియు వృత్తిపరమైన విలువలను కాపాడాలని సిబ్బందిని ఆదేశించారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఎవరూ కూడా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు, జూదం వంటి అనైతిక కార్యకలాపాలకు పాల్పడకూడదని సూచించారు. అనంతరం సీపీ పోలీస్ సిబ్బందితో నేరుగా ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లు, వ్యక్తిగత ఇబ్బందుల గురించి ఆరా తీశారు.

సిబ్బంది సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇస్తూనే, వృత్తిపరమైన బాధ్యతలను నిర్వర్తించడంలో రాజీ పడకూడదని సూచించారు. క్షేత్రస్థాయిలో సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే నిస్సంకోచంగా పై అధికారుల దృష్టికి తీసుకురావాలని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ అడ్మిన్ కుశాల్కర్, అదనపు డీసీపీ ఎ ఆర్ సుభాష్ చంద్రబోస్, ఏసిపి రవీందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్లు , ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్యసాధన దిశగా కృషి చేయాలి





### జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, బ్యూరో, ఏప్రిల్ 29 (నినాదం):** సైబర్ క్రైమ్ మరియు సమాచార మాధ్యమాల ద్వారా ఏర్పడిన చెడు స్నేహాల వలలో పడి అనర్థాలకు గురికావద్దని జిల్లా కలెక్టర్ హైమావతి యువత కి తెలిపారు. బుదవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలలో భాగంగా నర్సింగ్ కళాశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ పైన నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రక్రియ లో బాగంగా పిల్లల భద్రత, నో డ్రగ్స్ ప్రచారం పైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంటర్నెట్, టెక్నాలజీ అవసరం మేరకు వాడుకోవాలని సూచించారు. వాట్సప్, పలు సోషల్ మీడియాలో రకరకాల కొత్త వారితో ఎక్కువ మంది స్నేహాలు చేస్తూ ఉంటారు. అలా చెయ్యడం వలన సమయం, చదువు, జీవితం లో చాలా అనర్థాలకు గురవుతున్నారని అన్నారు. కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని బయట ఎంత తక్కువ మంది స్నేహితులు ఉంటే జీవితం అంత ప్రశాంతంగా ఉంటుందని తెలిపారు. పిల్లలను తల్లిదండ్రులు 20 సంవత్సరాలు పెంచారు. వారి కళలను, ఏ లక్ష్యం మేరకు చదివిస్తున్నారో ఆ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. తల్లిదండ్రులు కళలను నెరవేర్చాలన్నారు. ఆధ్యాత్మిక భావన, యోగ, ధ్యానం చేసుకుని పాసిటివ్ దృక్పథంలో కలిగిఉండాలని సూచించారు. బయట సమాజంలో ఎలాంటి సమస్యలు ఎదురైన ముందుగా కుటుంబ సభ్యులకు మాత్రమే తెలపాలని సూచించారు. విద్య పరంగా సమస్యలు ఎదురైతే ఉపాధ్యాయులుకు తెలపాలన్నారు.

కొన్ని సమస్యలకు పరిష్కారం కాలంమే నిర్ణయిస్తుందన్నారు. ఒక లక్ష్యాన్ని ఎంచుకుని లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆల్ ద బెస్ట్ తెలిపారు. సైబర్ క్రైమ్ మరియు డ్రగ్స్ బారిన పడకుండా జిల్లా సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ వారు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే పలు టోల్ ఫ్రీ నంబర్ స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి శారద, సీడీపీఓ రాము, ఇంచార్జి డిఎంఅండ్ఎచ్ఓ, వన్ టౌన్ సిఐ వాసుదేవరావు, తదితరులు పాల్గొన్నారు.

## మిరుదొడ్డి ఉన్నత పాఠశాల టాపర్‌గా మొగుళ్ళ వరుణ్



**మిరుదొడ్డి, ఏప్రిల్ 29 ( నినాదం):** మార్చి 2026 లో జరిగిన పదవతరగతి పరీక్షల్లో బుధవారం రోజున వెలువడిన ఫలితాల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల కేంద్రానికి చెందిన విద్యార్థి మొగుళ్ళ వరుణ్ 544/600 మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శీల వెంకట రమణ లింగం పత్రికా ప్రకటనలో తెలిపారు. మొత్తం 50 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 49 మంది ఉతీర్ణులైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషిచేసిన ఉపాధ్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు.

## పది ఫలితాలలో టీవీఆర్ మోడల్ హైస్కూల్ విజయకేతనం





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీకి చెందిన టివిఆర్ మోడల్ హై స్కూల్ పదవ తరగతి విద్యార్థులు 2025 --26 విద్యా సంవత్సరం పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అద్భుత ఫలితాలతో విజయకేతన ఎగురవేశారని పివిఆర్ విద్యాసంస్థల చైర్మన్ టి కోటిరెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. పివిఆర్ మోడల్ హైస్కూల్లో 141మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాశారు. 2025 -2026 10వ తరగతి పరీక్ష ఫలితాలలో 580 నుండి 585 మార్కులను ఐదుగురు విద్యార్థులు సాధించి పాఠశాల కీర్తి ప్రతిష్టలను ఆకాశానికి ఎగురవేశారు. 570 నుండి 579 మార్కులను 8 మంది విద్యార్థిని విద్యార్థులు సాధించి పాఠశాల టాపర్స్ గా నిలిచారు. 550 నుండి 578 మార్కులను 25 మంది విద్యార్థులు సాధించి పాఠశాలకు మరింత మంచి పేరు తెచ్చిపెట్టారన్నారు. 500 నుండి 555 మార్కులను 48 మంది సాధించగా, 341 నుండి 449 మార్కులను 35 మంది విద్యార్థులు సాధించారని ప్రిన్సిపల్ జయరాజ్ తెలిపారు. 2025 26 సంవత్సరంలో 10వ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యద్భుత ఫలితాలతో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు, అందుకు సహకరించిన తల్లిదండ్రులకు మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణ రెడ్డి అభినందనలు తెలిపారు .ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ కోటి రెడ్డి, కరస్పాండెంట్ టి అరుణ కుమారి, అకాడమిక్ డైరెక్టర్ సూరా రవిచంద్ర రెడ్డి, దీప్తి రెడ్డి లు అభినందించారు.

## పది ఫలితాల్లో నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రభంజనం





### వంద శాతం ఉత్తీర్ణత, 585 మార్కులతో సిహెచ్ జెస్సికా ప్రథమ స్థానం, 565 మార్కులతో బుసర ద్వితీయ స్థానం సొంతం

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 29 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, 281 రంగారెడ్డి నగర్ డివిజన్ నంద నగర్ లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు పరీక్షా ఫలితాలలో ప్రభంజనం సృష్టించారు. పదవ తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించడంతోపాటు సిహెచ్ జెస్సికా 585 మార్కులతో ప్రథమ స్థానం పొందగా, బుషర 565 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ ఫలితాలలో 32 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులను సాధించి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సత్తా చాటారని రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, అరుణోదయ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్, కె.యం.ప్రతాప్ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కేఎం ప్రతాప్ మాట్లాడుతూ.. ఎస్ఎస్ సి ఫలితాలలో ఘనవిజయం సాధించినందుకు విద్యార్థులకు శుభాకాంక్షలు, అభినందనలు, శుభాశీస్సులు అందజేశారు. చక్కటి విద్యా బోధనను అందించి,విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను అభినందించారు. పదో తరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించడంతో శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బాణ సంచాలు పేల్చి మిఠాయిలను పంచిపెట్టి సంబరాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ఇ. సుధీర్ రెడ్డి,బివి. రామకృష్ణ, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాలలో ఆర్చిడ్ స్కూల్ విజయకేతనం

### 100% ఉత్తీర్ణత, 580 మార్కులతో ఎస్. వైష్ణవి స్కూల్ టాపర్

### విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ మధు, ప్రిన్సిపల్ కవిత





**జవహర్‌నగర్, ఏప్రిల్ 29 ( నినాదం):** పదవ తరగతి ఫలితాలలో జవహర్ నగర్ లోని ఆర్చిడ్ స్కూల్ విద్యార్థులు 100 % ఉత్తిర్ణత సాధించి విజయకేతనం ఏగురవేశారు. ఆర్చిడ్ స్కూల్ నుండి 70 మంది విద్యార్థులు బోర్డు ఎగ్జామ్ వ్రాయగా 70 మంది పాసయ్యి 100 % ఫలితాలు సాధించారు. 580 మార్కులతో ఎస్. వైష్ణవి స్కూల్ టాపర్ గా నిలిచింది. 573 మార్కులతో రెండవ స్థానం లో... కే. మణిరత్నం, 572 మార్కులతో జి. సహస్ర, ఎం శ్రీ హర్షిని, లు మూడో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మధు, ప్రిన్సిపల్ కవిత లు మాట్లాడుతూ 100 శాతం ఉత్తిర్ణత సాధించడం శుభ పరిణామం అన్నారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, తల్లి తండ్రులకు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇకముందు కూడ కష్టపడి చదువుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశా భావం వ్యక్తం చేశారు.

### రసాయన శాస్త్రంలో బాలాజీరావుకు పీహెచ్.డీ.



**పటాన్చెరు, ఏప్రిల్ 29(నినాదం):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి వై. బాలాజీరావు (ఎన్.ఎఫ్.సీ. హైదరాబాదు పూర్వ జనరల్ మేనేజర్) డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'భారత అణు ఇంధన సబ్-అసెంబ్లీ తయారీ ప్రక్రియలో ఉపయోగించే యురేనియం, జిర్కోనియం, జిర్కోనియం ఆధారిత మిశ్రమ లోహాలు, ఉక్కుల రసాయన లక్షణాల నిర్ధారణ కోసం కొత్త విశ్లేషణాత్మక అనువర్తనాల అభివృద్ధికి ఒక నూతన, క్రమబద్ధమైన అధ్యయనం' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పీ.వీ. నాగేంద్ర కుమార్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. విశ్లేషణాత్మక కచ్చితత్వం, సామర్థ్యం, సుస్థిరతను మెరుగుపరచడానికి ఈ అధ్యయనం అయాన్ క్రోమాటోగ్రఫీ (ఐసీ), ఇండక్టివ్లీ కపుల్డ్ ప్లాస్మా-అటామిక్ ఎమిషన్ స్పెక్ట్రోస్కోపీ (హైసిపి-ఏఈఎస్) గ్లో డిశ్చార్జ్ ఆప్టికల్ ఎమిషన్ స్పెక్ట్రోస్కోపీ (జీడి-ఓఈఎస్) వంటి అధునాతన పద్ధతులను సమన్వయం చేస్తుందని తెలియజేశారు. విశ్లేషణాత్మక వ్యర్థాలను, నిర్వహణ ఖర్చులను తగ్గిస్తూ, వేగవంతమైన, అధిక-ఉత్పత్తి విశ్లేషణను సాధ్యంచేసే అనేక వినూత్న పద్ధతులను డాక్టర్ బాలాజీరావు అభివృద్ధి చేశారన్నారు. ఆయన చేసిన కృషి, ఘన నమూనాల విశ్లేషణ, రామన్ స్పెక్ట్రోస్కోపీని ఉపయోగించి ఆన్ లైన్ ప్రక్రియ పర్యవేక్షణ, సిఎస్-ఏ ఏఎస్ యొక్క విస్తరించిన అనువర్తనాలతో సహా, భవిష్యత్ దృష్టితో కూడిన విధానాలను కూడా ప్రతిపాదిస్తుందని తెలిపారు. డాక్టర్ బాలాజీరావు సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పదిలో మండల టాపర్స్ వీరే

### బొంరాస్ పేట్ మండల టాపర్‌గా ఆంగోత్ సరోజ (531)

### కొడంగల్ మండల టాపర్‌గా జి.ప్రవస్తి (565)



**కొడంగల్, ఏప్రిల్ 29(నినాదం):** పదోతరగతి ఫలితాలలో ప్రైవేటు పాఠశాలలు, గురుకుల పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బొంరాస్ పేట్ మండలంలో 95%రిజల్ట్,కొడంగల్ మండలంలో 97.7 రిజల్ట్ వచ్చాయి. బొంరాస్ పేట్ మండల టాపర్ గా మండల కేంద్రం లోని పిఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ఆంగోత్ సరోజ 600మార్కులకు 531మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచింది. కొడంగల్ మండలం లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కు చెందిన జి.ప్రవస్తి 600మార్కులకు 565 మార్కులు సాధించి కొడంగల్ మండల టాపర్ గా నిలిచింది.

## పదవతరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా వర్ష



**మిరుదొడ్డి, ఏప్రిల్ 29 ( నినాదం):** మార్చి 2026లో జరిగిన పదవతరగతి పరీక్షల్లో బుధవారం రోజున వెలువడిన ఫలితాల్లో మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండాపూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని వర్ష 579/600 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిందని మండల విద్యాధికారి ప్రవీణ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ద్వితీయ స్థానంలో మండల కేంద్రానికి చెందిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని భవానీ 573/600 సాధించినట్లు తెలిపారు. మూడవ స్థానంలో మండల కేంద్రానికి చెందిన తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని భువనకృతి 572/ 600 మార్కులు సాధించినట్లు తెలిపారు. మొత్తం 392 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 386 మంది ఉతీర్ణులైనట్లు వెల్లడించారు 98.4 శాతం ఉతీర్ణులైనట్లు తెలిపారు.

## ప్రమాదాలను అరికట్టే మార్గం ఎపుడో.?

### ఆలస్యం చేస్తే ప్రాణాలకే ముప్పు

### జీబ్రా క్రాస్ లైన్,ఎల్లో లైట్ ఏర్పాటు చేస్తే ప్రజల రవాణా సు"గమ్యం"

### సంబంధిత పనులను తక్షణమే మొదలు పెట్టాలని డిమాండ్



**చేర్యాల, ఏప్రిల్ 29 (నినాదం):** చేర్యాల పట్టణ కేంద్రంలోని మొండిచింత కాలనీ,శ్రీరామ్ నగర్ కాలనీ లు రెండు ఎదురెదురుగా ఊరికి చివరలో ఉన్న సిద్దిపేటకు వెళ్లే దారిలో ఉన్నాయి. ఈ మధ్యకాలం జనగాం నుండి సిద్దిపేట వరకు నేషనల్ హైవే రోడ్డు పనులు దాదాపుగా పూర్తి చేయగా రెండు కాలనీల మధ్యలో డివైడర్ నిర్మాణంలో అటువైపు ఇటువైపు వెళ్లేందుకు ఖాళీగా వదిలేశారు. మొండి చింత కాలనీలో ప్రాథమిక పాఠశాల అలాగే రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఉన్నది. ఆ పాఠశాలకు శ్రీరామ్ నగర్ కాలనీలోని విద్యార్థులు ఉదయం,సాయంత్రం తరచుగా డివైడర్ దాటి వెళ్తూ ఉంటారు. కానీ అక్కడే వచ్చింది అసలు సమస్య. చిన్నపిల్లలకు రక్షణ లేదు అని విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతూ తమ పిల్లలను రోడ్డు దాటిస్తున్నారు. సిద్దిపేట నుంచి చేర్యాలకు చేర్యాల నుండి సిద్దిపేటకు వెళ్లే నాలుగు లైన్ల రహదారి పై వాహనాల వేగం అతిగా ఉండటంతో ఆ ఏరియా వద్ద ఆక్సిడెంట్లకు అడ్డాగా మారింది. ఈ నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనులను చేపట్టి ఏండ్లు గడిచిన ఇప్పటి వరకు ఆ రెండు కాలనీలా డివైడర్ వద్ద ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరిగాయి. కారణం డివైడర్ వద్ద బారికేడ్ కానీ జీబ్రా క్రాస్ లైన్ కానీ ఎల్లో లైట్ కానీ ఏవీ లేకపోవడం. దీనితో పాటుగా వీధి దీపాలు డివైడర్ లో ఉండి పని చేయని వైనం రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి అలాగే చేతులు దులుపుకొని వదిలేసే అతనిపనిగా కళ్ళకు కట్టినట్టుగా కనబడుతుంది. దీనితో ఆ కాంట్రాక్టర్ పై అక్కడి ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ మేలుకొని ఆ కాలనీ డివైడర్ కు జీబ్రా క్రాస్ లైన్ అలాగే ఎల్లో లైట్ వీటితోపాటు వీధి దీపాల కనెక్షన్ పనులు త్వరగా పూర్తిచేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే చేర్యాల ఎస్ఐ గారు కాస్త చొరవ చూపి అత్యవసర పరిస్థితి లో ఉన్న డివైడర్ వద్ద బారికేడ్ ను ఏర్పాటు చేయాలని కోరుచున్నారు.

# 100% ఉత్తీర్ణతతో మండలం అగ్రస్థానం

## మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి





**మల్లాపూర్, ఏప్రిల్ 29 (నినాదం) :** బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో 100% ఉతీర్ణత సాధించి మండలం విద్యారంగంలో అగ్రగ్రామిగా నిలిచిందని ఇందుకు అహర్నిశలు కృషి చేసిన విద్యార్థులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు, మంచి ప్రణాళికతో ప్రోత్సహించిన జిల్లా విద్యాధికారి రాము, జిల్లా పాలనాధికారి సత్యప్రసాద్ కృతజ్ఞతలు, విద్యార్థులందరికీ మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. మొగిలిపేట కు చెందిన 574 మార్కులతో, అనువంశిక 573మార్కులతో రిశిఖ 572 మార్కులతో వరుసగా ప్రథమ , ద్వితీయ , తృతీయ స్థానాలు పొందారని తెలిపారు.

# పోలీసుల విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన సీపీ గౌస్ అలం..

## అమరవీరుల త్యాగాలను మరచిపోవద్దు: పోలీస్ కమిషనర్




**జమ్మికుంట,ఏప్రిల్ 29 (నినాదం):** హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నూతన అమరవీరుల స్మారక బ్యారక్ సిబ్బంది విశ్రాంతి భవనాన్ని ప్రారంభించిన కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం.పోలీస్ సిబ్బంది సంక్షేమం వారి వసతి సౌకర్యాలను మెరుగుపరిచే లక్ష్యంతో, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మించిన "అమరవీరుల స్మారక బ్యారక్ సిబ్బంది విశ్రాంతి భవనాన్ని" ప్రారంభించారు.ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ మాట్లాడుతూ, విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి గౌరవార్థం ఈ భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. నిరంతరం ప్రజల రక్షణ కోసం శ్రమించే పోలీస్ సిబ్బందికి మెరుగైన వసతి, మౌలిక సదుపాయాలు కల్పించడం వల్ల వారు మరింత ఉత్సాహంతో విధులు నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు. సిబ్బంది ఆరోగ్యం సౌకర్యాల విషయంలో రాజీ పడకుండా, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పని వాతావరణాన్ని ఆధునీకరిస్తామని సీపీ హామీ ఇచ్చారు. తగిన వసతి సౌకర్యాలు ఉన్నప్పుడే అధికారులు అత్యవసర సమయాల్లో ప్రజలకు సేవ చేయడంలో మరింత సమర్థవంతంగా పనిచేయగలరని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏసీపీ వి.మాధవి, స్థానిక ఇన్స్పెక్టర్లు కరుణాకర్, శ్రీనివాస్, రామకృష్ణ, ఎస్సైలు ఆవుల తిరుపతి, స్వాతి, క్రాంతి లతో పాటు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 10 ఫలితాల్లో బ్లూబెల్స్ ఘన విజయం

## 583 మార్కులతో యజ్ఞశ్రీ అగ్రస్థానం



**కరీంనగర్, ఏప్రిల్ 29(నినాదం):** కరీంనగర్ పట్టణంలోని హనుమాన్ నగర్‌లో ఉన్న బ్లూబెల్స్ హై స్కూల్ విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచారు. వరుసగా పదవ సంవత్సరంగా శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాల మరోసారి తన స్థాయిని నిలబెట్టుకుంది.ఈ పరీక్షల్లో కె. యజ్ఞశ్రీ 583 మార్కులతో మొదటి స్థానం సాధించగా, టి. రిషిత్, పి. అక్షయ శ్రీ తలో 581 మార్కులతో తదుపరి స్థానాల్లో నిలిచారు. టి. నిహాల్ (580), యం. దీపిక (579), యం. వినయ శ్రీ (576) తదితరులు కూడా ఉన్నత మార్కులు సాధించి ప్రతిభ చూపించారు.మొత్తం 54 మంది విద్యార్థుల్లో 48 మంది 500కి పైగా మార్కులు సాధించడం విశేషం. వారిలో 580కి పైగా 4 మంది, 570కి పైగా 12 మంది, 550కి పైగా 22 మంది, 530కి పైగా 34 మంది ఉన్నారు.ఈ విజయంపై పాఠశాల ప్రిన్సిపల్, నిర్వహణాధికారి శ్రీమతి జంగ సునీత మనోహర్ రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ, వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పది ఫలితాల్లో సిద్ధార్థ విద్యాసంస్థల ఘన విజయం

## ఫలితాల్లో వంద శతశాతం ఉత్తీర్ణత

### కె విశ్వక్సేన్ 592 మార్కులతో జిల్లా ప్రథమ స్థానం: సిద్దార్థ విద్యాసంస్థల ఛైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి





**కరీంనగర్, ఏప్రిల్ 29(నినాదం):** జిల్లా స్థాయి ప్రథమ స్థానం సాధించిన విద్యార్థి ఉన్నత మార్కులతో మెరిసిన శిష్యులు స్థానిక కరీంనగర్‌లోని సిద్దార్థ విద్యాసంస్థల విద్యార్థులు 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. మొత్తం 452 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై శతశాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. ఇందులో కే. విశ్వక్సేన్ 592 మార్కులతో జిల్లా ప్రథమ స్థానం సాధించి ప్రతిభను చాటాడు.అదేవిధంగా 570కు పైగా మార్కులు 31 మంది, 560కు పైగా 74 మంది, 550కు పైగా 122 మంది విద్యార్థులు సాధించి సంస్థ ప్రతిష్ఠను మరింతగా పెంచారు. మూడు దశాబ్దాల విద్యా ప్రస్థానంలో ప్రతి నలుగురిలో ఒకరు 550కు పైగా మార్కులు సాధించడం గర్వకారణంగా నిలిచింది. అదనంగా, ఇంజినీరింగ్ వైద్య ప్రవేశ పరీక్షల్లో కూడా ఈ విద్యాసంస్థ విద్యార్థులు ముందంజలో కొనసాగుతున్నారని నిర్వహణ వెల్లడించింది.ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించి తల్లిదండ్రులకు, పాఠశాలకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ స్వప్న శ్రీపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

#### ప్రజల దాహార్తి తీర్చడానికే

# చలి వేంద్రం ఏర్పాటు

## వావిలాల గ్రామ సర్పంచ్ కొండా అర్జున్...



**జమ్మికుంట, ఏప్రిల్ 29 (నినాదం) :** జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామంలో బుధవారం మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ తన తండ్రి జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ కొండా అర్జున్ జమ్మికుంట మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని ప్రజల దాహార్తి తీర్చడానికి మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ తన తండ్రి రాజ మహమ్మద్ జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. వారు ఏర్పాటు చేసిన చలి వేంద్రం రఫీ మాతృమూర్తి మహమ్మద్ అనీఫా చేతుల మీదుగా ప్రారంభించడం శుభ సూచకమని వారు చేస్తున్న సేవలను అభినందించారు. మండు వేసవిలో ప్రజలకు దాహార్తి తీర్చడానికి బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చి వెళ్లే ప్రయాణికులు సైతం వినియోగించుకుంటారని ఇలాంటి మంచి కార్యక్రమాలను నిర్వహిస్తున్న మహమ్మద్ రఫీ కుటుంబాన్ని గ్రామస్తులు ప్రశంసించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సతీష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ విద్యార్థుల ప్రభంజనం..

## పరీక్ష ఏదైనా ఫలితం కాకతీయకే సొంతం



**జమ్మికుంట, ఏప్రిల్ 29 (నినాదం)** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో విజయభేరి మోగించారు. జమ్మికుంట పట్టణంలోని కాకతీయ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించి విజయభేరి మోగించారు. పాఠశాలకు చెందిన అనిరుద్ ఆరువందల మార్కులకు గాను 592 మార్కులు, శ్రీ చందన 589 మార్కులు, హఫ్సాకైనా 587 మార్కులు, శ్రీనిత 585 మార్కులు, సాత్విక్ 583 మార్కులు, బిందు హాసిని 582 మార్కులు, వికాస్వర్ధన్ రెడ్డి 581 మార్కులు, అభినయ 581 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఛైర్మన్ సుధాకర్ రావు పుష్పగుచ్ఛాల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎస్ఎస్సి ఫలితాలలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం ఆనవాయితీగా వస్తుందని ఈ సంవత్సరం కూడా తమ పాఠశాలలో చదివిన విద్యార్థులు 5 92 మార్కులు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. అత్యధిక మార్కులు రావడానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# పందులతో వేగలేం... ప్రశాంతంగా ఉండలేం...

## పోలీస్ క్వార్టర్స్‌లో పందుల స్వైర విహారం.. మున్సిపల్ చైర్మన్‌గారు స్పందించండి..



**జమ్మికుంట, ఏప్రిల్ 29 (నినాదం) :** శాంతి భద్రతల పరిరక్షణ కొరకు నిత్యం తమ విధులను నిర్వహిస్తూ ప్రజల ప్రాణాలకు భద్రత కల్పిస్తున్న పోలీసులకు మాత్రం ప్రశాంతత లేకుండా పోయింది. విధి నిర్వహణలో 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పిస్తున్న జమ్మికుంట పోలీసులకు మాత్రం కంటిమీద కునుకు లేకుండా పోతుంది. పోలీస్ క్వార్టర్స్ లో నివాసముంటున్న సిబ్బందికి ప్రతిరోజు పందులతో ఇబ్బంది ఏర్పడుతుంది. గతంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పందుల స్వైర విహారం మాత్రం ఆగడం లేదని సిబ్బంది వాపోతున్నారు. ప్రతిరోజు గుంపులు గుంపులుగా పందులు పోలీస్ క్వార్టర్స్ లోకి వచ్చి అక్కడ నివాసముంటున్న వారికి ఇబ్బందులు కలిగిస్తున్నాయని ముఖ్యంగా పిల్లలు అక్కడ ఉండలేని పరిస్థితి ఏర్పడిందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు శిథిలావస్థలో పోలీస్ క్వార్టర్స్ ఉన్నప్పటికీ ఉన్న వాటిని కాపాడుకుంటూ పరిశుభ్రంగా ఉంచుకోవాలనుకున్న వారికి పందులతో తలనొప్పి గా మారింది. మున్సిపల్ అధికారులు సిబ్బంది వెంటనే స్పందించి పోలీస్ క్వార్టర్స్ లోకి పందులు రాకుండా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. నీ విషయంపై మున్సిపల్ చైర్మన్ కమిషనర్ స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు.

# శ్రీ గ్లోబల్ ప్రభంజనం



**బుగ్గారం,ఏప్రిల్ 29 (నినాదం):** ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో శ్రీ గ్లోబల్ హైస్కూల్ పాఠశాల విద్యా ర్థులు 100% ఉత్తీర్ణతతో సంచలనం సృష్టించారు. పరీక్షలు రాసిన 25 మందిలో 24 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్టను ఇనుమడింపజేశారు.వరుసగా 100% ఫలితాలు సాధించడంతో పాటు అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు మండలంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకు న్నారు. విద్యార్థుల విజయం పట్ల పాఠశాల కరెస్పాం డంట్ నక్క రాజు, ప్రిన్సిపాల్ స్వాతి హర్షం వ్యక్తం చేశారు.

# హుజురాబాద్‌లో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

## మొత్తం ఉత్తీర్ణత 97.25 శాతం - అభినవ శ్రీకు ప్రథమ స్థానం




**హుజురాబాద్, ఏప్రిల్ 29(నినాదం ):** బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 97.25గా నమోదైందని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ తెలిపారు.మండల పరిధిలోని 13 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 291 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, వారిలో 283 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలుర ఉత్తీర్ణత శాతం 96.79 కాగా, బాలికలది 97.78 శాతం.ఇక 4 రెసిడెన్షియల్ పాఠశాలల నుంచి హాజరైన 235 మంది విద్యార్థులు శాతం 100 ఉత్తీర్ణత సాధించడం విశేషంగా నిలిచింది. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను కలిపి చూసుకుంటే, మొత్తం 526 మంది హాజరుకాగా, 518 మంది ఉత్తీర్ణులై 98.48 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలుర ఉత్తీర్ణత 98.43 శాతం, బాలికలది 98.55 శాతం.ప్రైవేట్ పాఠశాలలలో 11 పాఠశాలల నుంచి 342 మంది పరీక్షలకు హాజరై, 340 మంది ఉత్తీర్ణులయ్యారు. మొత్తం ఉత్తీర్ణత శాతం 99.42గా నమోదు కాగా, బాలురు, బాలికలు ఇద్దరూ 99.44 శాతం ఉత్తీర్ణత సాధించారు.వ్యక్తిగత ప్రతిభలో ప్రభుత్వ పాఠశాలల నుంచి జడ్పిహెచ్ఎస్ హుజురాబాద్‌కు చెందిన కల్లెపు అభినవ శ్రీ 571 మార్కు లతో ప్రథమ స్థానం సాధించారు. జడ్పిహెచ్ఎస్ చెల్పూరు విద్యార్థి గాలిబు చరణ్ 561 మార్కులతో ద్వితీయ స్థానం పొందారు.ప్రైవేట్ పాఠశాలలలో టెట్రాహెడ్రన్ మోడల్ స్కూల్ విద్యార్థిని సహస్ర 587 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, మాంటిసోరి పాఠశాల విద్యార్థి రిషి వర్ధన్ 583 మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు అధికారులు తెలిపారు.

# ఆరోగ్య విద్యా బోధకులు మోహన్ రెడ్డి

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమే: జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ




**జమ్మికుంట, ఏప్రిల్ 29 (నినాదం):** జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఆరోగ్య విద్యా బోధకులు అడిదెల మోహన్ రెడ్డి నేడు పదవి విరమణ చేయనున్నారు. ఈ సందర్భంగా ఒకరోజు ముందుగానే జమ్మికుంట పట్టణంలోని బి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆరోగ్య విద్య బోధకులు అడిదెల మోహన్ రెడ్డి పదవీ విరమణ సన్మాన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ విచ్చేసి పదవి విరమణ పొందుతున్న అడిదెల మోహన్ రెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా వైద్యరంగంలో విశిష్ట సేవలు అందించిన మోహన్ రెడ్డి క్రమశిక్షణకు,నిబద్ధతకు, నీతి, నిజాయితీ కిమారుపేరు అని అందరికీ మార్గ నిర్దేశకుడు అని ఇటువంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని అతని సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్, పి ఓ ఎం సి హెచ్ డాక్టర్ సనజవేరియా వైద్యాధికారులు డాక్టర్ వరుణ డాక్టర్ తులసీదాస్ డాక్టర్ చందన,డిప్యూటీ డెమో దుర్గారావు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేషన్ పంజాల ప్రతాప్ గౌడ్ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 10లో 100% ఉత్తీర్ణత పాఠశాలకు గర్వకారణం




**మల్లాపూర్, ఏప్రిల్ 29 (నినాదం):** ఈ ఏడాది నిర్వహించిన 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో కొత్త దాంరాజ్ పల్లి పాఠశాల విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులు విజయవంతంగా ఉత్తీర్ణత సాధించడం ఉపాధ్యా యులు, తల్లిదండ్రులు గ్రామ ప్రజలకు హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవడం, ఉపాధ్యాయుల మార్గదర్శకం, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఫలితం సాధ్యమైందన్నారు. 562 మార్కులతో పాఠశాల టాపర్‌గా పోలాస ధరణి అవ్వడతంతో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ అభినందించారు. విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో కూడా మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.

# పది ఫలితాల్లో న్యూ మిలీనియం విజయభేరి

## క్రమశిక్షణతో కూడిన విద్యా మిలీనియం సొంతం

## ఉపాధ్యాయుల మార్గ దర్శకత్వం అభినందనీయం

### విద్యార్థులను అభినందించిన చైర్మన్ తిరుపతిరెడ్డి.



**జమ్మికుంట, ఏప్రిల్ 29 (నినాదం):** పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం పాఠశాలకు చెందిన విద్యార్థులు విజయభేరీ మోగించారు. పాఠశాలకు చెందిన మేకల రామ్ తేజ 600 మార్కులకు గాను 572 మార్కులు సాధించి పాఠశాలకు మంచి గౌరవం తేవడంతో పాటు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తేవడం అభినందనీయమని పాఠశాల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన రామ్ తేజను పుష్పగుచ్ఛంతో అభినందించారు. అనంతరం చైర్మన్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ న్యూ మిలీనియం విద్యాసంస్థలు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల యొక్క సర్వతో ముఖాభివృద్ధికి శిక్షణను ఇచ్చే ఉపాధ్యాయులు ఉండడం అభినందనీయమని పేర్కొన్నారు. చదువులో క్రీడలలో సాంస్కృతిక కార్యక్రమాలలో ఏ కార్యక్రమమైనా న్యూ మిలీనియం విద్యాసంస్థల్లో చదువుకున్న విద్యార్థులు ముందంజలో ఉంటారని తమ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయుల పనితీరు ప్రశంసనీయమని కొనియాడారు. ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో పాటు పట్టుదల కృషి తో ముందుకు సాగే విధంగా విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందని విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమన్వయం వల్లనే ఉన్నత స్థానాలకు చేరుకో గలుగుతారని వెల్లడించారు. భవిష్యత్తులో మరింత ఉత్తమ ఫలితాలు సాధిస్తామని పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విశ్వనాథరెడ్డి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వసంత్ వ్యాలీ విద్యార్థుల ప్రతిభ

## ఉన్నత మార్కులతో మెరిసిన విద్యార్థులు, 100 శాతం ఫలితాలతో పాఠశాలకు కీర్తి



**కరీంనగర్, ఏప్రిల్ 29(నినాదం )** కరీంనగర్ హనుమాన్ నగర్‌లోని వసంత్ వ్యాలీ పాఠశాల పదో తరగతి ఫలితాల్లో విశేష ప్రతిభ కనబరిచింది. బి. రామ్ చరణ్ 578 మార్కులతో అగ్రస్థానంలో నిలిచాడు. వి. వర్షిత 574 మార్కులు సాధించగా, ఎం. సౌమ్య, టి. రమ్యశ్రీ, కే. రిత్వికలు తలో 570 మార్కులు పొందారు. మొత్తం.ఐదుగురు విద్యార్థులు 570కు పైగా మార్కులు సాధించగా, 15 మంది 550కు పైగా మార్కులు పొందారు. 70 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. అన్ని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు శాతం వంద ఫలితాలు తీసుకువచ్చారు.

# రేకుర్తి పారడైజ్ విద్యార్థుల ప్రతిభా ప్రతాపం

## రాష్ట్రస్థాయి మార్కులతో విద్యార్థులకు అభినందనలు: పారడైజ్ పాఠశాల ఛైర్మన్ డా. ఫాతిమా రెడ్డి




**కరీంనగర్, ఏప్రిల్ 29(నినాదం):** బుధవారం ప్రకటించిన ఎస్సెస్సీ ఫలితాల్లో రేకుర్తి పారడైజ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించి ప్రతిభ కనబర్చారని పాఠశాల చైర్మన్ డా. పి. ఫాతిమా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వి. సాయిప్రేమ్ (591), షిఫా తమన్నా (586), వి. అశ్విని (584), బి. సాహితి (584), బి. సుధీక్ష (579), బి. లక్ష్మి ప్రసన్న (578), ఎన్. స్ఫూర్తి రెడ్డి (574), బి. నక్షత్ర (574), సానియా (573), బి. జీషిత (570), ఎన్. శ్రీదేవి (570) తదితరులు విశిష్ట ఫలితాలు సాధించినట్లు పేర్కొన్నారు.ఈ విజయాన్ని పురస్కరించుకుని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ప్రతిభావంతులైన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో చైర్మన్ డా. పి. ఫాతిమా రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు టి. వసంత, ఉప ప్రధానోపాధ్యాయుడు ఎ. మధు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తెలంగాణ 10 ఫలితాల్లో

# అల్ఫోర్స్ విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన

## 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య విశేషం నిర్వాహకుల ఆనందం

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. నరేందర్ రెడ్డి





**కరీంనగర్, ఏప్రిల్ 29(నినాదం):** తెలంగాణ రాష్ట్ర పదవ తరగతి ఫలితాల్లో అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థులు మరోసారి అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు పటిష్టమైన ప్రణాళికలు రూపొందించి, లక్ష్యసాధన దిశగా ప్రోత్సహించడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకొని, తరగతిలో బోధించిన అంశాలను నిరంతరం అభ్యసిస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని సూచించారు.ఈ ఏడాది ఫలితాల్లో ఆర్. సాత్విక్ 589 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, ఓ. ఆద్య, టి. రాజు, బి. అక్షిత్ రెడ్డి 588 మార్కులు సాధించారు. మొత్తం 1274 మంది విద్యార్థుల్లో 1026 మంది 500కు పైగా మార్కులు సాధించడం విశేషం. అలాగే 48 మంది 580కు పైగా, 334 మంది 560కు పైగా మార్కులు పొందడం సంస్థ విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు.విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలకు నిరంతరం ప్రోత్సాహం అందించిన తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాలు , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. సంస్థకు నాణ్యమైన విద్య అందిస్తున్నందుకు నరేందర్ రెడ్డిని తల్లిదండ్రులు సత్కరించి అభినందించారు.

## పదో తరగతి ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో

# షైన్ విద్యార్థుల ప్రభంజనం



**హనుమకొండ, ఏప్రిల్ 29, (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో హన్మకొండలోని షైన్ విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. షైన్ విద్యా సంస్థల అధినేత ముూగల కుమార్ యాదవ్ వెల్లడించారు. 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు వారి ఉన్నతికి శ్రమించిన అధ్యాపకులకు కుమారి యాదవ్ అభినందించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో మొత్తం 600 మార్కుల గాను ఏ. అక్షర 588 మార్కులు సాధించగా ఎల్. రేవంత్,ఎండి అఫ్రోజ్ 586 మార్కులు, సమీరా నయీమ్ 585 మార్కులు వెలుదండి సిమా, జీ.సంహిత, కే. సుమిత్ 584 మార్కులు, టి. హాసిని, ఏ. ప్రశాంతి, ఏ.సుశాంత్, సిహెచ్. సిరి, 583 మార్కులు, వి.జహ్నవి, మార్క శ్రీ దస్ 582 మార్కులు, ఏ. హర్షిని, 581 పి. యతీష్, పి. హర్షిత 580 మార్కులు సాధించినట్లు షైన్ విద్యాసంస్థల అధినేత మూగల కుమార్ యాదవ్ వెల్లడించారు. 302 మంది విద్యార్థుల్లో 85% పైగా గణితంలో ప్రతిభ సాధించడం గర్వకారణమైన ఆయన కొనియాడారు. ఐఐటి ఫౌండేషన్, నీట్ తో పాటు పదవ తరగతి పరీక్షలకు ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందన్నారు. ఇటీవల వెలుబడిన ఇంటర్ ఫలితాల్లో కూడా రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని అవరోధించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మూగల రమ, షైన్ పబ్లిక్ స్కూల్ ఎర్రగట్టు బ్రాంచ్ సెక్రటరీ జక్కుల శ్రీనివాస్ యాదవ్, ఐఐటి కోఆర్డినేటర్ మూగల రమేష్ యాదవ్, ప్రిన్సిపల్స్ పీ. విశాల్, కే. దినేష్, రాజకుమార్, కవిత, ప్రగతి రెడ్డి, సబిత ,మానస, కాలేజీ ప్రిన్సిపల్ రాజు గౌడ్,పి. శ్రీనివాస్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు,

## మత్తు వద్దు భవిష్యత్తు ముద్దు : ఎస్సై రమేష్



**మహాదేవపూర్, ఏప్రిల్ 29, (నినాదం) :** మత్తు వద్దు భవిష్యత్తు ముద్దు.. డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు అంటూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. మండలంలోని సర్వాయిపేట గ్రామంలో ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే నష్టాలను ప్రజలకు తెలియ జేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తల్లిదండ్రు లు పిల్లల భవిష్యత్తు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని, పిల్లల రోజువారి అలవాట్లను పరిశీలిస్తూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలని ఆయన అన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని క్రీడలు చదువు నైపుణ్యాలపై దృష్టి పెడితే భవిష్యత్తు బంగారు మయంగా ఉంటుందని ఆయన తెలిపారు. గ్రామంలో మత్తుపదార్థాల విక్రయాలు రవాణా వినియోగం పూర్తిగా నిషేధమని చిత్త వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎం డి పి ఎస్ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల కాలేయం, గుండె, మెదడు, మానసిక వ్యాధులు రావడం బట్టి ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వాయిపేట సర్పంచ్ లంగారి రాజు, గ్రామస్తులు, యువత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టెన్త్ ఫలితాలలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన ములుగు జిల్లా

విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బందికి శుభాకాంక్షలు

కలెక్టర్, మెజిస్ట్రేట్ భోర్కడే హేమంత్ సహదేవరావు



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 29 నినాదం:** రాష్ట్రంలో వెలువడిన పదవ తరగతి ఫలితాలలో ములుగు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచి విజయకేతనం ఎగరవేయడం సంతోషకరమైన విషయ మని జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ భోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. ఈ విజయానికి కారణమైనటువంటి విద్యార్థిని విద్యార్థులకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారికి సరైన మార్గ నిర్దేశం చేస్తూ ఉత్తమ ఫలితాల సాధన కోసం కృషి చేసినటువంటి ఉపా ధ్యాయుని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేస్తున్నానని అన్నారు. జిల్లాలో మొత్తం 3287 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 3264 మంది ఉత్తీర్ణత సాధించి 99.30 శాతంతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచి విజయకేతనం ఎగరవేయడం సంతోషకరమైన విషయం అని, రానున్న రోజులలో కూడా ఇదే ఫలితాలు పునరావృతం అయ్యేలా ప్రతి ఒక్కరు శక్తివంచన లేకుండా కృషి చేస్తారని ఆశిస్తున్నానని తెలిపారు. జిల్లాలో ఏటూరునాగారం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏటూరు నాగారం విద్యార్థిని కె. కృష్ణ 589 మార్కులతో జిల్లాలో మొదటి స్థానంలో నిలవడం జరిగిందని తెలిపారు.

## ఇంచార్జి సబ్ కలెక్టర్‌గా భూపాలపల్లి ఆర్డీవో హరికృష్ణ



**కాటారం, ఏప్రిల్ 29(నినాదం) :** కాటారం ఎఫ్ఎసీ సబ్ కలెక్టర్గా భూపాలపల్లి ఆర్డీవో హరికృష్ణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. కాటారం సబ్ కలెక్టర్గా పని చేసిన ఐఏఎస్ అధికారి మయాంక్ సింగ్ ఇటీవల బదిలీల్లో బాగంగా జీహెచ్ఎంఎసీ కూకట్పల్లి జోనల్ కమీషనర్గా బదిలీ అయిన విషయం విదితమే. ప్రభుత్వం సబ్ కలెక్టర్గా ఎవరినీ బదిలీ చేయకపోవడం తో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆర్డీవో హరికృష్ణకు పూర్తి అదనపు బాధ్యతలతో సబ్ కలెక్టర్గా ఉత్తర్వులు జారీ చేశారు. సబ్ కలెక్టర్ బాధ్యతలతో పాటు జిల్లాలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ విభాగం)గా సైతం బాధ్యతలు అప్పగించారు. దీంతో సబ్ కలెక్టర్గా కార్యాలయంలో బాధ్యత స్వీకరించిన అనంతరం హరికృష్ణ పలువురు తహసీల్దార్లు, కార్యాలయ సిబ్బందితో పలు అంశాలపై చర్చించారు. అంతకుముందు డీఏవో రాజ్ ప్రకాష్, కార్యాలయ అధికారులు, సిబ్బంది బొకేలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాటారం, మల్హర్, పలిమెల మండల తహసీల్దార్లు నాగరాజు, రవికుమార్, రాజేశ్వర్రావు, సీనియర్ అసిస్టెంట్లు ఉదయ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# పిల్లలకు సెల్ ఫోన్ దూరంగా ఉంచాలి

సిడిపిఓ మమత




**మిర్యాలగూడ, ఏప్రిల్29 (నినాదం) :** పిల్లలను సెల్ ఫోన్లకు దూరంగా ఉంచాలని మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ రేఖల మమత అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99రోజులలో భాగంగా మహిళ శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బుధవారం గాంధీనగర్ సెక్టార్లో పిల్లలపై ప్రభావం చూపే ఆన్లైన్ లైంగిక వేధింపులు బెదిరింపులు అసురక్షిత షేరింగులు సైబర్ మోసాల నివారణలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మమత మాట్లాడుతూ పిల్లలు ఫోన్ వాడకానికిఎక్కువగా ఇష్ట పడుతూ కాలక్రమేణా ఫోన్ లేకపోతే జీవితమే లేదన్నట్లుగా తయారవుతున్నారన్నారు. ఇన్స్టాగ్రామ్, స్నాప్ చార్ట్ షేర్, చాట్ యాప్స్, ఆన్లైన్ గేమ్స్ పేర్లతో సైబర్ మోసాలకు గురవుతున్నారన్నారు. సైబర్ మోసాలకు గురైన పిల్లలు ఎంతోమంది పిల్లలు ప్రాణాలను కోల్పోయారు, ఎంతో మంది పిల్లలు బాల నేరస్థులు అవుతున్నారన్నారు ఇవన్నీ జరగకుండా అరికట్టాలంటే ప్రతి తల్లి తండ్రి పిల్లలు ఏం చేస్తున్నారో గమనిస్తూ వారిపై నిఘా పెడుతూ గమనించుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఎంతగానో ఉందన్నారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నజీమ మహమ్మద్, పోషణ అభియాన్ బ్లాక్ ఆర్డినేటర్ టీ.కవిత గాంధీ నగర్ సెక్టార్ అంగన్వాడీ టీచర్స్, కిశోర బాలికలు తల్లిదండ్రులు పెద్దలు పాల్గొన్నారు

## పది ఫలితాల్లో శ్రీవాణి హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం

579, 575, 572 మార్కులు సాధించిన విద్యార్థులు దీప్తి, భోజుడు, అనూకి

100శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాల






**అమరచింత, ఏప్రిల్ 29, (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు పాఠశాల నుండి 10వ తరగతి పరీక్షలు రాసిన 70 కి 70 మంది విద్యార్థులు విజయం సాధించి 100% ఉత్తీర్ణత సాధించిన పాఠశాలగా పట్టణంలో చరిత్ర సృష్టించింది. ఇందులో దీప్తి 579/600, ఎస్.కె భోజుడు 575 /600, అనూ కి, 572/600 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. 500 పైగా 34 మంది, 400కు పైగా 36 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల అడ్వైజర్ టీ.జే విశ్వేశ్వర్ ప్రిన్సిపల్ లతా, గంగాధర్ ఉపాధ్యాయులు అభినందించారు. ఇంతటి ఘనవిజయాన్ని అందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు జ్ఞానాన్ని అందించిన ఉపాధ్యాయులకు పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక అభినందనలు తెలిపింది.

## మంత్రి ఉత్తమ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన నరసింహారెడ్డిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



**హుజూర్ నగర్ ఏప్రిల్ 29 (నినాదం) :** రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పై అన్షిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గం సమన్వయకర్త వంటిది నరసింహారెడ్డి పై మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అసహనానికి గురై మఠంపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు మండల పార్టీ అధ్యక్షుడు భూఖ్య మంజు నాయక్ మాట్లాడుతూ ఒంటెద్దు నరసింహారెడ్డి హైదరాబాద్ తెలంగాణ భవన్లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో మంత్రి ఉత్తంపై అనుచిత వైఖ్యాలు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని నియోజకవర్గంలో తిరగడానికి కూడా అర్హతలేని నరసింహారెడ్డి ఈ విధంగా మాట్లాడటం ఏంటని రానున్న రోజుల్లో నియోజకవర్గంలో ఆయనను అడ్డుకుంటామని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మంజు నాయక్ మాజీ ఎంపీపీలు కొండా నాయక్ వెంకటనారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒంటి పులి శ్రీనివాస్, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు ధరావత్ నవీన్ నాయక్, వైస్ చైర్మన్ బానోతు బాబు నాయక్ పలువురు సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కరీం, భీముడు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేపట్టాలి

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



**భూపాలపల్లి ప్రతినిధి, ఏప్రిల్29 (నినాదం) :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు చేపట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని మోరంచపల్లి, గణపురం మండలంలోని కర్కపల్లి, గాంధీనగర్, మైలారం గ్రామాలలో పీఏసిఎస్, ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర రూ. 2389తో పాటుగా బోనస్ రూ. 500 ఇస్తుందని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని తెలిపారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పీఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని సూచించారు. దీని ద్వారా ధాన్యంలో తాలు ఉండదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఆదాయాన్ని సృష్టించే పశు సంపదను సంరక్షించుకోవాలి

జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్




**నల్లగొండ ప్రతినిధి, ఏప్రిల్29 (నినాదం) :** రైతులకు నేరుగా ఆదాయాన్ని సృష్టించే పశు సంపదను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మాట్లాడుతూపశువుల ద్వారా మనుషుల తో పాటు, పర్యావరణ సమతుల్యం కాపాడగలుగుతామని అన్నారు . సమాజం అభివృద్ధి చెందేందుకు పశువులు ఎంతగానో ఉపయోగపడతాయని, అలాంటి పశుసంపద జాతికి చాలా ముఖ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాంసం తినే వారి సంఖ్య ఎక్కువగా ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని లైవ్ స్టాక్ నాణ్యత కూడా చాలా ముఖ్యమన్నారు. లైవ్ స్టాక్ ను మనమే నిర్వహించుకోవాలని, అయితే జిల్లాలో పశు సంతతికి తగ్గట్టుగా సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. మే రెండవ వారంలో జిల్లాలో పెంపుడు కుక్కల దత్తత కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. పశువుల ఆసుపత్రులు, సబ్ సెంటర్లలో సౌకర్యాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, అవసరమైన చోట టాయిలెట్లు నిర్మిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 35 వేలకు పైగా కుక్కల జనాభా ఉండగా, ఒకే ఒక్క ఏబీసీ కేంద్రం ఉందని, ఇందుకు గాను మున్సిపాలిటీలలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు స్థలాలను చూడాలని ఆర్డీవో లను ఆదేశించడం జరిగిందని, పశుసంవర్ధక శాఖ అధికారులు సైతం ఇందుకు సహకరించాలని కోరారు. ఎక్కడైనా పశు వైద్యశాలలో ల్యాబ్ లు,టాయిలెట్లు,సౌకర్యాల అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ ను ఆదేశించారు. పశువుల ఇన్సూరెన్స్ పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ తో పాటు ,విశ్రాంత డివి ఏ హెచ్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, సహాయ సంచాలకులు, డాక్టర్లు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన పశుసంవర్ధక శాఖ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రాలను అందజేశారు.

## పెట్రోల్, గ్యాస్ కొరత సృష్టిస్తే చర్యలు తప్పవు





**తొర్రూరు, ఏప్రిల్29 (నినాదం) :** పెట్రోల్, గ్యాస్ కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుం టామని పౌరసరఫరాల శాఖ డీటీ పెనక సత్యనారాయణ తెలిపారు. డివిజన్ కేంద్రంలోని పలు పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలలో డీసీఐసీ జిల్లా చైర్మన్ వింజమూరి సుధాకర్ తో కలిసి పౌర సరపరాల శాఖ డీటీ తనిఖీ చేశారు. బంకుల్లో ఇంధన నిల్వలు, విక్రయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంధనం కోసం వచ్చిన వినియోగదారులతో ముఖాముఖి మాట్లాడి పరిస్థితిపై ఆరా తీశారు. జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ప్రజలకు అవసరమైన మేరకు ఇంధన సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజ లు అపోహలకు లోనుకా వద్దని, పెట్రోల్ బంకుల్లో సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తూ ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా పనిచే స్తోందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా సమస్యలు ఉంటే ఆయిల్ కంపెనీ వారిని సంప్రదించి స్టాక్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గ్యాస్ కృత్రిమ కొరత సృష్టించ వద్దని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో వినియోగదారులకు గ్యాస్ సరఫరా చేయాల న్నారు. వినియోగదారులకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం



**కోదాడ,ఏప్రిల్ 29(నినాదం):** అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన కొలిచలం వీరయ్య కుమార్తె కీర్తన, అల్లుడు అజయ్ కుమార్ లను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆశీర్వదించారు. పెళ్లి వేడుకకు వ్యక్తిగత కారణాల వల్ల హాజరు కాలేకపోయిన ఆయన, అనంతరం ప్రత్యేకంగా గ్రామానికి చేరుకుని వారి నివాసానికి వెళ్లి నూతన దంపతులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి, సుఖసంతోషాలతో, ఐశ్వర్యాలతో నిండిన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కలిసి కొద్దిసేపు మాట్లాడి, వారి భవిష్యత్తు కోసం ఆశీస్సులు అందించారు. అదనంగా నూతన దంపతులకు పట్టువస్త్రాలు బహూకరించి, తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ రాకతో గ్రామంలో ఆనంద వాతావరణం నెలకొంది.

## పది ఫలితాల్లో జిల్లా టాపర్‌గా ఆదర్శ

రాష్ట్రస్థాయి సత్తా చాటిన మనోజ్ఞ..



**భూపాలపల్లి ప్రతినిధి/ కాటారం, ఏప్రిల్ 29 (నినాదం):** పదవ తరగతి ఫలితాల్లో కాటారం ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన అలిపిరెడ్డి మనోజ్ఞ విశేష ప్రతిభ కనబరిచింది. 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి భూపాలపల్లి జిల్లా టాపర్ గా నిలవడంతో పాటు రాష్ట్ర స్థాయిలో స్థానం సంపాదించింది. అదేవిధంగా గౌతంకృష్ణ 582, ఆరాధ్య 577, సాయి చరణ్య 576, తనీష్ 576, యాష్నిక 575, చరణ్ 575, స్మిత 574, హర్షవి 573, మాధుర్య 570, 550 మార్కులకు పైగా 15 మంది, 500లకు పైగా మార్కులు 45 మంది, 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. మనోజ్ఞ సాధిం చిన ఈ ఘనతతో పాఠశాలపై మరింత బాధ్యత పెరిగిందని పాఠశాల చైర్మన్ జన గామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత అభినందనలు తెలిపారు. క్రమశిక్షణతో చదువుతూ, ఉపాధ్యాయుల మార్గ దర్శక త్వంలో కష్టపడి ఈ ఫలితాన్ని సాధించినట్లు మనోజ్ఞ తెలిపింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కాటారం కూడలిలో బాణ సంచాలు పేల్చి, స్వీట్లు పంచుతూ సంబరాలు నిర్వహించారు. మనోజ్ఞను జిల్లా విద్యాధికారి రాజేందర్, మండల విద్యాధికారిని శ్రీదేవి, పలువురు అభినందించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ వినోద్



**అమరచింత, ఏప్రిల్ 29, (నినాదం):** రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వనపర్తి జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన అమరచింత మండలంలోని పామిరెడ్డిపల్లి, నాగల్ కడుమూరు, మిట్ట నందిమల్ల, ఈర్లదిన్నె, చింతరెడ్డి పల్లె గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడంలో ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. గన్ని బ్యాగుల కొరత లేదన్నారు. ధాన్యం కొను గోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దని సిబ్బందిని హెచ్చరించారు. తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని ఐకెపి సింగిల్ విండో సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ కాశి విశ్వనాథ్ తహసిల్దార్ రవికుమార్ ఆర్ఐ గోపాల్ తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**చింతపల్లి, ఏప్రిల్29 (నినాదం) :** మండలంలోని తీదేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్ల మల్లయ్య, రేవతమ్మ ల కుమారుడు ఆంజనేయులు స్వాతి ల వివాహ వేడుకల్లో దేవరకొండ మాజీ శాసనసభ్యులు, బిఆర్ ఎస్. పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ బుధవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఆయన వెంట గ్రామ శాఖ అధ్యక్షులు సోనగంటి గొవర్ధనాచారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల పురుషోత్తం రెడ్డి, బొడ్డు యాదగిరి,మాదగోని కృష్ణ గౌడ్,రాశిక పాండయ్య,శివర్ల పర్వతాలు,శివర్ల రాములు,మర్ల మల్లయ్య, మెరిక శంకరయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం):** ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇసుక అక్రమ రవాణా సహా పలు రెవెన్యూ అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణాను అరికట్టాలన్నారు. అధికారులు ఇసుక అక్రమ రవాణాపై నియంత్రణ ఉంచాలని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం మాత్రమే ఇసుక అమ్మకాలు జరగాలని అన్నారు. ఇసుక అక్రమ త్రవ్వకాలు, రవాణా నియంత్రణపై అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భూభారతి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కు సంబంధించి ఓటర్ ప్రోజెని మ్యాపింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్విజిషన్ నాయక్వాడి జల కుమారి, సిపిఓ జీవరత్నం, ఏడి మైన్స్ హరి ప్రసాద్, ఏడి ల్యాండ్ సర్వేయర్ నరసింహ మూర్తి, తహసిల్దార్ లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కేసుల సత్వర పరిష్కారంపై దృష్టి పెట్టాలి

### జిల్లా న్యాయమూర్తి ఎ.వీరయ్య



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,ఏప్రిల్ 29(నినాదం) :** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అండర్ ట్రయల్ కేసుల సత్వర పరిష్కారం కోసం అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా న్యాయమూర్తి ఎ. వీరయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థాన సముదాయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి–జిల్లా న్యాయ సేవాధికారి వి. సంకేత్ మిత్ర, జిల్లా కలెక్టర్ కె. హరిత, జూనియర్ సివిల్ జడ్జి జె. అనంతలక్ష్మి, ప్రత్యేక సబ్ జైల్ పర్యవేక్షకులు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో ఉన్న అండర్ ట్రయల్ కేసుల పురోగతిపై సమీక్ష నిర్వహించిన న్యాయమూర్తి, కక్షిదారుల పరిస్థితి, కేసుల వివరాలను తెలుసుకున్నారు. చార్జ్ షీట్ వేసిన, వేయని కేసుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. బెయిల్ మంజూరు అయిన కేసుల్లో నిర్ణీత నిబంధనలను పాటిస్తూ సంబంధిత వ్యక్తులను వెంటనే విడుదల చేయాలని ఆయన స్పష్టం చేశారు. అండర్ ట్రయల్ కేసుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, వేగవంతమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## షీ టీమ్ ఆధ్వర్యంలో చిన్న పిల్లల మహిళల భద్రతపై అవగాహన

### పాల్గొన్న డి.ఎస్.పి వాహిదుద్దీన్




**కాగజ్ నగర్ ఏప్రిల్ 29(నినాదం) :** ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ పట్టణంలోని పాలిటెక్నిక్ ఫ్రీ కోచింగ్ సెంటర్‌లో డిఎస్పీ వాహిదుద్దీన్ ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ షీ టీమ్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించార ఈ సందర్భంగా మహిళలు మరియు చిన్నపిల్లల భద్రతపై ప్రత్యేకంగా అవగాహన కల్పించబడింది. కొత్త చట్టాలు అయిన బి.ఎన్.ఎస్ గురించి విద్యార్థులకు వివరించి మహిళల భద్రత చిన్నపిల్లల రక్షణ, లింగ సమానత్వం సైబర్ నేరాలు బాల్య వివాహాల నివారణ వంటి ముఖ్య అంశాలపై సమగ్రంగా వివరించారు అత్యవసర పరిస్థితుల్లో ఉంటే వెంటనే పోలీస్ సహాయం పొందేందుకు డయల్ 100, 112 సేవలతో పాటు 1930 సైబర్ మోసాల హెల్ప్‌లైన్ 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ టౌన్ ఎస్‌హెచ్‌ఓ కె. ప్రేమ్ కుమార్, ఎస్ఐ కె. రాజు, ఎం.ఈ.ఓ ప్రభాకర్, షీ టీమ్ ఇన్చార్జి డి. సునీత, సిబ్బంది రమాదేవి, శ్రీనివాస్, సునీత విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు

### ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అన్నదాతల

## సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం
నర్సయ్య పల్లె సర్పంచ్ జూపల్లి తిరుమలరావు
ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఐకెపి సెంటర్‌ని ప్రారంభించిన సర్పంచ్





**సుల్తానాబాద్, ఏప్రిల్ 29(నినాదం):** అన్నదాతల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమ ని, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఐకెపి సెంటర్ ప్రారంభించామని నరసయ్య పల్లె సర్పంచ్ జూపల్లి తిరుమలరావు స్పష్టం చేశారు. బుధవా రం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి ప్రాథమిక వ్య వసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నరస య్య పల్లె గ్రామంలో ఏర్పాటుచేసిన ఐకెపి వరి ధా న్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకుల తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్న దాతల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. మ్యాచర్ వచ్చేవరకు కల్లాల వద్ద ఆరబెట్టి సెంటర్ కు ధాన్యాన్ని తర లించాలని తెలిపారు. రైతుల అభ్యున్నతిని దృ ష్టిలో పెట్టుకొని పండించిన పంటలను ప్రభు త్వం కొనుగోలు చేస్తుండగా వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు సేకరిస్తామని సర్పంచ్ అన్నారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ జూపల్లి తిరుమలరావుతో పా టు ఉప సర్పంచ్ మేకల మమత,వార్డు స భ్యులు, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ జూపల్లి సందీప్ రా వు, ఐకెపి ఇన్చార్జ్ పసిడ్ల కుమార్, నబియుద్దీన్ , మాజీ ఎంపీటీసీ మద్దెల లింగమ్మ, రైతులు, స్థానిక కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొ న్నారు.

## యువత డ్రగ్స్ గంజాయి మానుకోవాలి

### ఏఎస్పీ సాయి కిరణ్




**నిర్మల్ ప్రతినిధి, లోకేశ్వరం ఏప్రిల్ 29.(నినాదం) :** లోకేశ్వరం మండలంలోని ధర్మోర గ్రామంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ సీఐ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో గంజాయి మరియు డ్రగ్స్ నిర్మూలనపై గ్రామస్తులకు అవగాహన చేశారు ఈ సందర్భంగా ఏ ఎస్పీ సాయికిరణ్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ మరియు గంజాయి వంటివి సేవించి తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువత చదువుతో పాటు ఆయా రంగాల్లో రాణించాలని మత్తు పానీయాలకు బానిస కావకూడదు అని మరిన్ని సలహాలు తెలుపుతూ అవగాహన చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్ సర్పంచ్ సంజీవరెడ్డి మాజీ సర్పంచ్ శారదా భాస్కర్ అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ ఛాంపియన్‌గా ఉమ్మడి కరీంనగర్ జట్టు

రామకృష్ణాపూర్‌లో ముగిసిన అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ ఫుట్‌బాల్ లీగ్....
ఫైనల్‌లో హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌పై 1-0తో ఘనవిజయం....
క్రీడాకారిణులను అభినందించిన అధ్యక్షులు నాయుడు,సెక్రటరీ గణపతి..




**పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 29(నినాదం):** మంచిర్యాల, రామ కృష్ణాపూర్, ఏప్రిల్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ వేదికగా గత మూడు రోజులుగా ఏప్రిల్ 27 నుండి 29 వరకు అత్యంత ఉత్సాహంగా సాగిన రాష్ట్ర స్థాయి అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ ఫుట్‌బాల్ లీగ్ బుధవారం ఘనంగా ముగిసింది. డీఎఫ్ఏ ఆదిలాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు అద్భుత ప్రదర్శనతో విజేతగా నిలిచి ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది.

**ఉత్కంఠభరితమైన ఫైనల్ పోరు**

నేడు జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టు, రంగారెడ్డి జిల్లాకు చెందిన బలమైన హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ జట్టుతో తలపడింది. ఆట ఆరంభం నుండే ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. అయితే,కరీంనగర్ క్రీడాకారిణులు వ్యూహాత్మకంగా ఆడి 1-0 గోల్ తేడాతో విజయం సాధించి రాష్ట్రస్థాయిలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ రన్నరప్‌గా నిలిచింది.

?ప్రముఖుల అభినందనలు

?రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన ఉమ్మడి కరీంనగర్ జట్టును జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు నాయుడు గారు, జనరల్ సెక్రటరీ గణపతి గారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కరీంనగర్ క్రీడాకారిణులు ప్రదర్శించిన క్రమశిక్షణ,క్రీడా స్ఫూర్తి గర్వకారణమని,రాబోయే రోజుల్లో వీరు జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**కోచ్ శ్రీనివాస్‌కు ప్రశంసలు**

జట్టును విజయపథంలో నడిపించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ మరియు కోచ్ ఎన్.శ్రీనివాస్ కృషిని అసోసియేషన్ సభ్యులు కొనియాడారు. క్రీడాకారుల నిరంతర శ్రమ, క్రమశిక్షణ మరియు సరైన శిక్షణ వల్లే ఈ విజయం సాధ్యమైందని కోచ్ శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు.

### పది ఫలితాల్లో ధర్మారం

## మండలం అద్భుత ప్రతిభ

99.3% ఉత్తీర్ణత. మెరిసిన పత్తిపాక
మండల్ టాపర్ గా మనస్విని



**ధర్మారం ఏప్రిల్ 29 (నినాదం) :** పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ధర్మారం మండలం 99.3 శాతం ఉత్తీర్ణతతో అద్భుత ప్రతిభ కనబరిచిందని మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు. ఈ ఏడాది మండలం నుండి మొత్తం 710 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరుకాగా, వారిలో 705 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. ప్రభుత్వ పాఠశాలల నుండి 177 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 173 మంది ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో పత్తిపాక ఉన్నత పాఠశాల విద్యార్థిని భైరి మనస్విని 570 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. మండలంలోని పెరుకపల్లి, మల్లాపూర్, పత్తిపాక, కటికెనపల్లి, కొత్తూరు, దొంగతుర్తి, నర్సింహులపల్లి, రచ్చపల్లి ఉన్నత పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించి ప్రత్యేక గుర్తింపు పొందాయన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ, అద్భుత ఫలితాలు సాధించిన అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయ బృందాన్ని, ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.

## సామాన్యుడిలా వరుసలో నిలబడి అంబలి సేవించిన మంచిర్యాల జిల్లా అధికారీ

### పాకాల ఫౌండేషన్ సేవలకు ప్రశంసలు



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం):** విధుల నిమిత్తం నిర్మల్ జిల్లాకు వచ్చిన మంచిర్యాల జిల్లా డీఆర్డీఓ అధికారి ఎస్. కిషన్ తన నిరాడంబరతతో అందరినీ ఆకట్టుకున్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద పాకాల ఫౌండేషన్ చైర్మన్ పాకాల రాంచందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అంబలి కేంద్రాన్ని ఆయన బుధవారం సందర్శించారు. అధికారిక వాహనంలో వెళ్తున్న ఆయన, అంబలి కేంద్రాన్ని చూసి తన వాహనాన్ని ఆపారు. హోదాను పక్కన పెట్టి ఒక సాధారణ వ్యక్తిగా క్యూలో నిలబడి అంబలి సేవించారు. ఈ సందర్భంగా కిషన్ గారు మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా పాకాల అంబలి కేంద్రం గురించి వింటున్నానని, ఇక్కడకు రావాలని అనుకున్నా ఇప్పటివరకు కుదరలేదని తెలిపారు. నేడు నిర్మల్ పర్యటన సందర్భంగా ఈ అవకాశం దక్కడం సంతోషంగా ఉందన్నారు. మండుటెండల్లో దాహార్తిని తీర్చేందుకు రెండు నెలల పాటు నిరంతరాయంగా అంబలి పంపిణీ చేయడం గొప్ప విషయమని ఆయన కొనియాడారు. గత పది ఏళ్లుగా నిర్విరామంగా ఈ సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న పాకాల రాంచందర్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఒక ఉన్నతాధికారి స్వయంగా వచ్చి సామాన్యులతో కలిసి అంబలి సేవించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**నిర్మల్ ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం):** బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాజేందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరుగుతున దృశ్య వడదెబ్బ గురించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి తెలియజేశారు, అదేవిధంగా ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్ ప్యాకెట్స్ ను ఆశాల వద్ద అందుబాటులో ఉంచాలని ఆదేశించారు అర్హులైన బాలికలకు హెచ్పీవీ వ్యాక్సిన్ తీసుకునే విధంగా అవగాహన కల్పించాలని కోరారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు అర్హులైన పిల్లలందరికి సకాలంలో టీకాలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పవన్ డిప్యూటీ జిల్లా విస్తరణ, మీడియా అధికారి బారె రవీందర్ వైద్యులు ప్రత్యూష, రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు అర్థమయ్యే విధంగా ఏఐ బోధన చేయాలి

త్వరలో రోబోటిక్స్ శిక్షణ ప్రారంభం
మంథనిలో సూపర్ సమ్మర్ ఏ ఐ కార్యక్రమం పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**మంథని ఏప్రిల్ 29 (నినాదం) :** పిల్లలకు అర్థమయ్యే విధంగా ఏఐ బోధన చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బుధవారం మంథనిలోని జడ్పీహెచ్ఎస్ (బాలికలు) పాఠశాలలో నిర్వహిస్తున్న ఏఐ శిక్షణ తరగతులను , వయోవృద్ధుల కోసం ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్ ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వేసిన డ్రాయింగ్‌లను కంప్యూటర్‌లోకి మార్చి, ఏఐ సాయంతో యానిమేషన్‌గా రూపొందించిన విధానాన్ని ఆసక్తిగా వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఏఐపై పూర్తి అవగాహన కల్పించేలా ఉపాధ్యాయులు సమయం కేటాయించి, పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధించాలని సూచించారు. భవిష్యత్ పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొనేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని తెలిపారు. రోబోటిక్స్ శిక్షణ ఎప్పుడు ప్రారంభమవుతుందనే అంశంపై కలెక్టర్ ఆరా తీసి, త్వరలోనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యాశాఖ స్టార్టప్ సూపర్ టీచర్ తో సమన్వయం చేస్తూ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇందులో 70 మంది విద్యార్థులు నమోదు చేసుకుని రెండు బ్యాచ్‌లలో శిక్షణ పొందుతున్నారని తెలిపారు. అనంతరం మంథనిలోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను పరిశీలించిన ఆయను ప్రభుత్వం వయవృద్ధులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుం దని అందులో భాగంగా మన జిల్లాలో సుల్తానాబాద్ ప్రాంతంలో వృద్ధుల ఆశ్రమం నిర్మించామని అన్నారు. వయోవృద్ధులు సమయాన్ని ఉల్లాసంగా గడిపేందుకు వీలుగా డే కేర్ సెంటర్ మంథనిలో ఏర్పాటు చేశామని, ఈ సెంటర్ కు రెగ్యులర్ గా 100 మంది పైగా వృద్ధులు వస్తూ దీనిని వినియోగించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. డే కేర్ సెంటర్లో వృద్ధులు కోసం మరిన్ని ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ ,శిశు సంక్షేమ శాఖ అధికారి వేణు గోపాల్,ఐటీ శాఖకు చెందిన టీ ఫైబర్ ప్రత్యేక అధికారి జే.ఎస్. రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం

మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ
తాళ్ళపల్లి ఆగయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం
మనోజ్ గౌడ్ ను అభినందించిన చైర్ పర్సన్




**సుల్తానాబాద్, ఏప్రిల్ 29(నినాదం):** ప్రజల, ప్రయాణికుల దాహార్తిని తీర్చ డానికి చలి వేంద్రం దోహ దపడుతుందని మున్సిపల్ చైర్ ప ర్సన్ బిరుదు రాధా కృష్ణ స్పష్టం చేశారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలో స్వర్గీయ తాళ్లపల్లి ఆగ య్య గౌడ్ స్మారకార్థం వారి కుమారుడు బీసీ సం క్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆ యన ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లా డుతూ, గత 8 సంవత్సరాలుగా తన తండ్రి స్మా రకార్థం సుల్తానాబాద్ మండల ప్రజలకు, పట్టణ ప్రజలకు వేసవిలో దాహర్తి తీరుస్తున్న తాళ్లపల్లి మనోజ్ గౌడ్ అభినందనీయులని, వేసవిలో భూ గర్భ జలాలు అడుగంటుతున్న తరుణంలో ప్రజ లు అందరూ ఇంకుడు గుంతలు తవ్వుకోవాలని భూగర్భ జలాలనుకాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో మాజీ గర్రెపల్లి పిఏసిఎస్ చైర్మన్ జూపల్లి సందీప్ రావు, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్ళపల్లి మనోజ్ గౌడ్,మాజీ కౌన్సిల ర్లు ఎండి రఫీక్,సాజిద్,నాంపల్లి, రమేష్, రాజయ్య , ఆటో డ్రైవర్లు స్తానిక నాయకులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాల్లో వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు





**కాగజ్‌నగర్, ఏప్రిల్ 29 (నినాదం) :** ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో నకిలీ విత్తనాల విక్రయాలు, రవాణాను అరికట్టడమే లక్ష్యంగా వ్యవసాయ శాఖ అధికారులు రంగం లోకి దిగారు. బుధవారం కాగజ్‌నగర్ మండలంలోని పలు ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాల్లో జిల్లా వ్యవసాయ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వ హించారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకట్ ఏడీఏ మనోహర్ మరియు ఏఓ రామకృష్ణ పాల్గొన్నారు మండలంలోని ప్రధాన ట్రాన్స్‌పోర్ట్ కేంద్రాలను సందర్శించిన అధికారులు, ఇతర ప్రాంతాల నుండి వస్తున్న పార్శిళ్లను పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధి కారి వెంకట్ ట్రాన్స్‌పోర్ట్ అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎలాంటి బిల్లులు లేకుండా వచ్చే విత్తన సంచులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఏదైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే వ్యవసాయ శాఖకు సమాచారం అందించాలని ఆదేశించారు. నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉన్నందున, రవాణా రంగం కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఖరీఫ్ సీజన్ దృష్ట్యా క్షేత్రస్థాయిలో ఏడీఏలు, ఏఓలు నిరంతరం నిఘా ఉంచాలని డీఏవో ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించి నకిలీ విత్తనాలను రవాణా చేసినా, విక్రయించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ భరోసా

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారానే పంట విక్రయం చేయాలి
జిల్లా వ్యాప్తంగా మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు



**పెద్దపల్లి రూరల్,ఏప్రిల్29 (నినాదం):** మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ భరోసా కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మొక్కజొన్న పండించిన రైతులు తమ పంటను కనీస మద్దతు ధర ఎం.ఎస్.పి,పై విక్రయించేందుకు జిల్లాలో ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్దపల్లి, పోత్కపల్లి, రేగడిమద్ది కుంట,ధర్మారం, జూలపల్లి తదితర ప్రాంతాల్లో మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించబడినట్లు తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ క్రాప్ బుకింగ్ వెబ్‌సైట్‌లో పంట నమోదు చేసుకున్న రైతులందరూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో తమ మొక్కజొన్న పంటను విక్రయించవచ్చని తెలిపారు. మొక్కజొన్న పంటను కౌలుగా పండించిన రైతులు సంబంధిత ఏఈఓ ను సంప్రదించి, గ్రామ పంచాయతీ సెక్రటరీ ద్వారా ధృవీకరించబడిన కౌలు ధృవీకరణ పత్రం, కౌలు ఒప్పంద పత్రం అగ్రిమెంట్ బాండ్,ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను ఏఈఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. అనంతరం సంబంధిత ఏఈఓలు కౌలు రైతులను ఆన్‌లైన్‌లో నిర్ధారిస్తారని తెలిపారు. తదుపరి,అదే పత్రాలను కొనుగోలు కేంద్రంలోని సెంటర్ ఇన్‌చార్జ్‌కు సమర్పించిన పక్షంలో మార్క్‌ఫెడ్ అనుమతి తీసుకుని కౌలు రైతులకు కూడా మొక్కజొన్న విక్రయానికి అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. అందువల్ల, జిల్లాలోని మొక్కజొన్న రైతులందరూ ఈ సూచనలను పాటించి, కనీస మద్దతు ధర అయిన రూ.2400 ప్రతి క్వింటాల్‌కు పొందుటకు తమ పంటను కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రజల ముంగిటకే పాలన.. సమస్యల పరిష్కారమే లక్ష్యం

## 3 నెలల్లో దరఖాస్తుల కొలిక్కి కార్యాచరణ... పాలేరు ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, ఏప్రిల్ 29 (నినాదం)**

ప్రజల సమస్యలను వారి గడప వద్దే పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పాలేరులోని జవహర్ నవోదయ విద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన 'ప్రజాదర్బార్'లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వెల్లడించిన కీలక అంశాలు ఇవే:

సమస్యలకు డెడ్‌లైన్ : ప్రజల నుంచి వచ్చిన న్యాయబద్ధమైన దరఖాస్తులన్నింటినీ మూడు నెలల్లోగా పరిష్కరించేందుకు స్పష్టమైన కార్యాచరణ రూపొందించామన్నారు.

క్లస్టర్ విధానం: పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని 3 క్లస్టర్లుగా విభజించి, ప్రతి దరఖాస్తుపై జవాబుదారీతనంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.








భూములకు 'భూధార్': భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం మనిషికి ఆధార్ లాగే, ప్రతి భూమికి 'భూధార్' నంబర్ ఇస్తున్నాం అని కూసుమంచి మండలంలో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామన్నారు.

ఇందిరమ్మ ఇళ్లు: అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. నిర్మాణ పురోగతిని బట్టి ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా బిల్లులు జమ చేస్తున్నాం అని తెలిపారు.

మెగా జాబ్ మేళా : నిరుద్యోగ యువత కోసం మే 4న ఖమ్మంలో భారీ జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. 80కి పైగా కంపెనీలు ఇందులో పాల్గొంటాయి అని తెలిపారు. నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రైతులకు భరోసా: వరి, మొక్కజొన్న పంటలను మద్దతు ధరకే కొనుగోలు చేస్తున్నామన్నారు. నిధులను రికార్డు సమయంలో రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామని తెలిపారు.

అధికారులకు ఆదేశం : భూసేకరణ వంటి పెండింగ్ అంశాలను వారం రోజుల్లోగా పరిష్కరించాలని యంత్రాంగాన్ని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో జోగులాంబ జిల్లాలో

# 93.93% ఉత్తీర్ణత

**గద్వాల ప్రతినిధి ఏప్రిల్ 29( నినాదం)**

పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో జోగులాంబ గద్వాల జిల్లా 93.93% ఉత్తీర్ణతతో రాష్ట్రంలో 29వ స్థానంలో నిలిచినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 8037 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో బాలురు 3,548 మంది, బాలికలు 4001 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. బాలికలు 95.49 శాతం, బాలురు 92.23%తో ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. పదవ తరగతి మార్చి 2026 పరీక్షల ఫలితాలను అభ్యర్థులు నిర్దేశిత వెబ్సైట్లో ఇంటర్నెట్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు. ఉత్తీర్ణత సాధించిన జిల్లా విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్



శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో మన జిల్లా రాష్ట్రంలోనే మందంజ లో ఉండేలా సంబంధిత విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలన్నారు.


ర్యాంపు కోసం బిగ్ ఫైట్
కలివేరులో ఇసుక ర్యాంపు కోసం పోట్లాట
ఎంపీ వర్గానికే అధికారుల వత్తాసు
మంకుపట్టు పడుతున్న ఎమ్మెల్యే వర్గం
సొసైటీ రిజిస్ట్రేషన్ దక్కేదెవరికి...

# ఎంపి బలరాం నాయక్‌దే పైచేయి

## కనకదుర్గా సొసైటీకే రిజిస్ట్రేషన్.. నినాదం వార్తతో 'ర్యాంపు సమస్య' కొలిక్కి

**భద్రాద్రి ఏజెన్సీ ప్రతినిధి (నినాదం)**

మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్.. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుల నడుమ పవర్ ప్రెస్టేజీకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని కలివేరు ఇసుక ర్యాంపు కేంద్ర బిందువు అయింది. ఈ ర్యాంపు సొసైటీ రిజిస్ట్రేషన్ విషయంలో ఎట్టకేలకు ఎంపి పైచేయి సాధించారు. ఎంపి బలరాం నాయక్ సపోర్టు చేసిన కనకదుర్గా గ్రూపుకే జిల్లా అధికారులు సొసైటీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేశారు. దీంతో ఇసుక ర్యాంపు ప్రారంభానికి తొలి అడుగు పడింది. ఈ ర్యాంపు కోసం ఎంపి, ఎమ్మెల్యే వర్గాలు నువ్వా నేనా అన్నట్లుగా తలపడ్డాయి. ర్యాంపు మాకంటే... మాకే అని ఇరు పక్షాల రైజింగ్ కాంట్రాక్టర్లు చెప్పుకొచ్చారు. రైజింగ్ కాంట్రాక్టర్స్ పుణ్యమా అంటూ కలివేరు గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల గిరిజనులు రెండుగా చీలిపోయారు. గొడవల మూలంగా అసలు సొసైటీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయి ర్యాంపు ప్రారంభమవుతుందా లేక ఆగిపోతుందా అని కలివేరు గిరిజనులు భయపడ్డారు. ఇంతకు ముందెన్నడు రాజకీయ గొడవలకు చోటులేని కలివేరులో ఇసుక ర్యాంపు చూపుతో గడిచిన గ్రామపంచాయతీ ఎన్నికల నుంచి విభేదాలు మొదలైనాయి. ప్రశాంతంగా ఉండే కలివేరులో ఇసుక ర్యాంపు చిచ్చుపెట్టి ప్రజలను రెండు గ్రూపులుగా చీల్చింది. ఫలితంగా బంధువులు కూడా సరిగా మాట్లాడుకోలేని పరిస్థితి. మరోవైపు ఎంపి, ఎమ్మెల్యేల రాజకీయ వత్తిడిల నేపథ్యంలో సొసైటీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ జిల్లా కోపరేటివ్ అధికారులకు కత్తిమీద సాము అయింది. ఈ నేపథ్యంలో కలివేరులో పలుమార్లు పర్యటించి సభ్యుల అభిప్రాయాలు స్వీకరించిన కోపరేటివ్ అధికారులు ఎట్టకేలకు నిబంధనల ప్రకారం కనకదుర్గా గ్రూపుకే రిజిస్ట్రేషన్ చేశారు. తదుపరి ప్రక్రియని కలెక్టర్ ఆదేశాల మేరకు టీజీఎండిసి అధికారులు ప్రారంభించనున్నారు. గ్రామంలో సమస్యని "ర్యాంపు కోసం బిగ్ ఫైట్" శీర్షికన ఈనెల 28న నినాదం పత్రిక వార్త ప్రచురించిన నేపథ్యంలో అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేశారు. ఆ మేరకు కనకదుర్గా కమిటి వారు 29వ తేది బుధవారం రిజిస్ట్రేషన్ పత్రాలు అందుకొని ఆనందంతో నినాదం మేనేజ్‌మెంట్‌కి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్య గణనీయంగా పెంచాలి

## రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- ధాన్యం కొనుగోలు ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తాం...
- బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి....



**అక్కన్నపేట / సిద్దిపేట, బ్యూరో, నినాదం**

జిల్లా పరిధిలోని అక్కన్నపేట మండల కేంద్రంలో రైతు వేదిక లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున సంక్షేమ పథకాలు , అభివృద్ధి కార్యక్రమాలపై సంబధిత అధికారులతో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 24 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద లారీ ల సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వేసవి కాలంలో తాగునీటి సరఫరా లో సమస్యలు రాకుండా అధికారులు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాత బావులు పూడిక తీత చేసి ఉపాయించుకోవాలని నీటి వనరులు ఉన్న బావుల నుండి పైప్ లైన్ ద్వారా నీరు సరఫరా చేయాలని ఆదేశించారు. మండలంలో 511 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయనీ. 470 ఇల్లులో 63 కంప్లీట్ కాగా 265 ఇళ్లు స్లాబ్ పూర్తయ్యాయన్నారు. మిగిలిన ఇల్లు పనులు వేగంగా కొనసాగించాలని ఆదేశించారు. మంజూరు అయిన 41



ఇల్లు నిర్మాణాలు ప్రారంభం కాకపోతే నోటీసులు ఇచ్చి క్యాన్సల్ చేయాలని అధికారులను ఆదేశించారు. జూన్ 2 వరకు పూర్తి చేసే ఇల్లు అధికారులకు టార్గెట్ ఇచ్చారు. నియోజకవర్గంలో విద్యుత్ లూస్ కేబుల్స్ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అక్కన్నపేట మండలంలో సోలార్ ప్యానెల్ సిస్టమ్ గా రామవరం మోడల్ విలేజ్ గా తీసుకొని పని చేస్తున్నామని అధికారులు తెలిపారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఏమున్నా విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకోవాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు. బడిబాట ద్వారా ఇంటింటికి తిరిగి పిల్లలు చేరేలా చర్యలు తీసుకోవాలనీ, ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల సంఖ్యను పెంచాలనీ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని, అవసరమైన చోట టీచర్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా పదవ తరగతి పరీక్షల్లో 97.8 శాతం ఉత్తీర్ణత సాధించిందనీ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. గత సంవత్సరం మూసివేయబడిన రేగొండ ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించుకోవడం జరిగిందనీ ఈసారి స్కూల్ లలో అడ్మిషన్ల సంఖ్య పెంచాలనీ ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో జూన్ మొదటి వారంలో జరిపే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. డ్రాప్ ఔట్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అక్కన్నపేట, కోహెడ , హుస్నాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వంటశాల ,పెయింట్స్, వాష్ రూమ్స్, బెంచెస్ అవసరమైన వాటి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అక్కన్నపేటలో 38 నర్సరీలలో మొక్కలు ఉన్నాయి. రామవరం – గౌరవెల్లి , అక్కన్నపేట రోడ్డు నూతనంగా నిర్మించిన రోడ్లకు ఇరువైపుల ఎవెన్యూ ప్లాంటేషన్ చేయాలన్నారు.. ఈ సంవత్సరం మండలంలో టార్గెట్ గా నిర్ధారించిన లక్షా 25 వేల మొక్కలు నాటాలని ఆదేశించారు. ముఖ్యమైన అంశాలపై గ్రామాల్లో ఐదుగురు సభ్యులతో కమిటీ వేశామని తెలిపారు. నియోజకవర్గంలో ఆయిల్ ఫామ్ సాగు పెంచేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. సర్పంచ్ లకు అవగాహన కల్పిస్తూ ఒక్కో సర్పంచ్ వారి గ్రామాల్లో 50 ఎకరాల వరకు ఆయిల్ ఫాం సాగు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మండలంలో ప్రతి గ్రామాల్లో హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలని ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.అర్బన్ ఫారెస్ట్ పార్క్ పనులు వేగవంతం చేయాలని సూచించారు. భైరవ స్వామి గుడి , మహా సముద్రం గండి ,అర్బన్ ఫారెస్ట్ పార్క్ ద్వారా టూరిజంగా అభివృద్ధి చెందాలని సూచించారు. నియోజకవర్గంలో పంచాయతీరాజ్ , ఆర్ అండ్ బి రోడ్లు మంజూరు అయి పనులు ప్రారంభమైనవి ఎన్ని పూర్తయినవి ఎన్ని అని ఆరా తీశారు. శంకుస్థాపన చేసుకొని పనులు ప్రారంభం కాని వాటికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు.గ్రామాల్లో ఏ సమస్య ఉన్న అధికారుల దృష్టికీ తీసుకురావాలని తెలిపారు.సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ హైమావతి, అర్ డబ్లూ ఎస్ ఎస్ ఈ వెంకట్ రెడ్డి, డిఎఫ్ఓ పద్మజా రాణి, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో రామ్మూర్తి,డి ఎం ఎస్ ఓ గోపి కృష్ణ, డి సి ఎస్ ఓ తనూజ, డి సి ఓ వరలక్ష్మి , డిఏఓ స్వరూప రాణి, డిహెచ్ఓ సువర్ణ, హౌసింగ్ పిడి పవన్ కుమార్, డి ఎం మార్కెటింగ్ నాగరాజు, డిపిఎం సాగర్, ఎలక్ట్రిసిటీ డిఈ, ఇంచార్జీ డిఎంఅండ్‌హెచ్ఓ, ఆయా మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బన్సాలీ సినిమాలో రామ్‌చరణ్ బదులు.. ధనుష్





ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజరు లీలా భన్సాలీ తన సినిమాల ద్వారా విజువల్ గ్రాండియర్‌కు కొత్త అర్థం తీసుకొచ్చిన వ్యక్తిగా పేరు పొందారు. ఆయన తెరకెక్కించే ప్రతి చిత్రం విజువల్ వండర్‌గా నిలుస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ నేపథ్యంలో భన్సాలీ ప్రొడక్షన్స్ నుంచి రాబోతున్న మరో భారీ ప్రాజెక్ట ఇప్పుడు సినీ పరిశ్రమలో హాట్ టాపికగా మారింది. భారీ బడ్జెట్‌తో రూపొందనున్న ఈ మైథోలాజికల్ జంగిల్ డ్రామాను పి.ఎస్. మిత్రన్ దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమాతో మిత్రన్ హిందీ చిత్రసీమలోకి అడుగుపెడుతున్నారు. అడవి నేపథ్యంలో సాగే పౌరాణిక గాథను అత్యాధునిక సాంకేతికతతో, భన్సాలీ స్టైల్ గ్రాండియర్‌తో తెరకెక్కించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట కోసం మొదట మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పేరును పరిశీలించినట్లు సమాచారం. ఈ పాత్రకు ఆయన సరిపోతారని భావించినప్పటికీ, పలు కారణాల వల్ల ఆ ప్రాజెక్ట ఆయన చేతిలోకి రాలేదని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ అవకాశం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్‌ని వరించిందనే వార్తలు వినిపిస్తున్నాయి. ధనుష్ తన విభిన్నమైన పాత్రల ఎంపికతో ప్రేక్షకులను ఎప్పటికప్పుడు ఆకట్టుకుంటూ వస్తున్నాడు. ప్రత్యేకంగా కంటెంట్ ఆధారిత సినిమాల్లో తనదైన ముద్ర వేసిన ఆయనకు ఈ మైథోలాజికల్ పాత్ర మరో మైలురాయిగా నిలిచే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పాత్రకు అవసరమైన నటన, యాక్షన్, భావోద్వేగాలను సమర్థంగా ప్రదర్శించగల సామర్థ్యం ధనుష్‌లో ఉందనే నమ్మకంతోనే భన్సాలీ టీమ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు టాక్.

NINADAM CINEMA



బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని అందుకున్న హనుమాన్ సినిమా చిన్న సినిమాగా మొదలై ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు సాధించి కొత్త రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రంతో నటీనటులందరికీ మంచి గుర్తింపు లభించింది. అయితే ఈ బ్లాకబేస్టర్ అవకాశాన్ని తానే మిస్ చేసుకున్నానని నటి ఫరియా అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.తాజాగా తన కొత్త సినిమా గాయపడ్డ సింహం మే 1 విడుదలవుతున్న సందర్భంగా ప్రమోషన్స్‌లో పాల్గొన్న ఫరియా, తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకుంది. 'జాతిరత్నాలు' తర్వాత ఇండస్ట్రీలోకి వచ్చిన సమయంలో కథల ఎంపికపై సరైన అవగాహన లేకపోవడం వల్ల 'హనుమాన్' వంటి మంచి ప్రాజెక్టను కోల్పోయానని ఆమె తెలిపింది. ఆ సమయంలో స్క్రిప్టులను ఎలా అంచనా వేయాలో తెలియదు. మంచి కథను

## బుర్ర తక్కువై.. హనుమాన్ వదులుకున్నా

### నటి ఫరియా అబ్దుల్లా వ్యాఖ్యలు

గుర్తించడంలో తప్పు చేశాను. నిజం చెప్పాలంటే అప్పుడు ఆలోచించకుండా 'నో' చెప్పాను. ఇప్పుడు సినిమా రిజల్ట్ చూసాక చాలా బాధగా ఉంది అంటూ ఫరియా తన మనసులోని మాటను బయటపెట్టింది. దర్శకుడు ప్రశాంత్ వర్మ, హీరో తేజ సజ్జాలను ఎక్కడ కలిసినా ఈ విషయాన్ని గుర్తుచేసుకుంటానని కూడా తెలిపింది. ఆ సమయంలో నిజంగా నాకు బ్రెయిన్ లేదు. బుద్ధిలేక నో చెప్పాను.. నిజానికి నాకు కథను ఎలా జడ్జ్ చేయాలో తెలియదు. ఇకపై కెరియర్లో కథలు ఎంచుకునే విషయంలో జాగ్రత్తగా ఆచితూచి అడుగులు వేస్తానని తెలిపింది. ఇక ఫరియా వదులుకున్న ఆ పాత్రను చివరకు అమృత అయ్యర్ దక్కించుకోగా, ఆ సినిమాతో ఆమెకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. ఇండస్ట్రీలో ఒకరు వదులుకున్న అవకాశం మరొకరికి వరంగా మారుతుందనే విషయాన్ని ఈ ఉదాహరణ మరోసారి రుజువు చేసింది. ప్రస్తుతం ఫరియా తన ఆశలన్నీ 'గాయపడ్డ సింహం' సినిమాపైనే పెట్టుకుంది.



# యశ్ టాక్సిక్ మరోమారు వాయిదా

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా, మోస్ట్ టాలెంటెడ్ డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్ తెరకెక్కిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ చిత్రం టాక్సిక్ మరోసారి వాయిదా పడింది. విడుదల తేదీపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. మొదట ఈ చిత్రాన్ని మార్చి 19న విడుదల చేయాలని ప్లాన్ చేసిన మేకర్స్, తర్వాత జూన్ 4కి వాయిదా వేశారు. అయితే ఇప్పుడు ఆ తేదీకి కూడా సినిమా విడుదల కావడం లేదని యశ్ స్వయంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన భావోద్వేగపూరితమైన ప్రకటన విడుదల చేశారు. సినిమా కాన్ ఈవెంట్‌లో 'టాక్సిక్'కు వచ్చిన అంతర్జాతీయ స్పందనతో తమ బాధ్యత మరింత పెరిగిందని యశ్ తెలిపారు. భారతీయ సినిమాను గ్లోబల్ స్థాయిలో నిలబెట్టేలా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. షూటింగ్ పూర్తయినప్పటికీ, ప్రస్తుతం గ్లోబల్ డిస్ట్రిబ్యూషన్, అంతర్జాతీయ భాగస్వామ్యాలపై పని జరుగుతోందని వెల్లడించారు. అందుకే త్వరలో కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఇక ఈ వాయిదా వెనుక మరికొన్ని కారణాలు కూడా ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. దాదాపు రూ.700 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ఓటీటీ హక్కులపై చర్చలు కొనసాగుతున్నాయి. ఒక ప్రముఖ సంస్థ రూ.110 కోట్లు ఆఫర్ చేయగా, నిర్మాతలు మాత్రం కనీసం రూ.250 కోట్లు ఆశిస్తున్నట్లు సమాచారం. ఈ డీల్ ఇంకా ఖరారు కాకపోవడం కూడా ఆలస్యానికి కారణమైందని తెలుస్తోంది. అలాగే కొన్ని ప్యాచ్ వర్క్ పనులు ఇంకా పూర్తికాకపోవడం, సెన్సార్ ప్రక్రియ ప్రారంభం కాకపోవడం కూడా వాయిదాకు దారితీసిన అంశాలుగా చెబుతున్నారు. అంతేకాకుండా పశ్చిమాసియాలో ఉన్న అనిశ్చిత పరిస్థితులు గ్లోబల్ రిలీజ్‌పై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో మేకర్స్ జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని సమాచారం. ఈ చిత్రాన్ని నిర్మిస్తున్న కేవీఎన్ ప్రొడక్షన్స్ ప్రస్తుతం ఇతర ప్రాజెక్టుల పనుల్లో బిజీగా ఉండటంతో, పూర్తి స్థాయిలో ప్రమోషన్లపై దృష్టి సారించేందుకు సమయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.



# పాత్ర కోసం రిస్క్‌కు వెనకాడని రష్మిక

పాత్ర కోసం ఎంత రిస్క్ అయినా తీసుకునే కథానాయికల్లో రష్మిక ముందు వరుసలో ఉంటారు. తాజాగా ఆమె మరోసారి నటనపై తనకున్న నిబద్ధతను చాటుకున్నారు. తాను నటిస్తోన్న 'మైసా' కోసం మునుపెన్నడూ లేనివిధంగా కష్టపడుతున్నారు. యదార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంలో రష్మిక గోండు తెగకు చెందిన మహిళగా కనిపించనున్నారు. ఈ సినిమా కోసం ఆమె చేసిన సవాలుతో కూడిన స్టంట్స్ గురించి 'మైసా' డైరెక్టర్ రవీంద్ర పుల్లె తాజాగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. రష్మిక పోషిస్తున్న పాత్ర పేరు 'మైసా'. చాలా ప్రభావవంతమైన పాత్ర. ఆమె ప్రదర్శించే కోపం, ఆవేశం ఈ సినిమాకు హైలైట్. ఇటీవలే కేరళలోని అతిరపల్లి జలపాతం వద్ద ఒక క్లిష్టమైన యాక్షన్ సీన్ చిత్రీకరించాం. రష్మిక డూప్ లేకుండా 80 అడుగుల ఎత్తు నుంచి దూకారు. ఆ సమయంలో ఆమె చేతులకు, కాళ్లకు గాయాలయ్యాయి. అయినా విరామం తీసుకోకుండా షూటింగ్‌లో పాల్గొన్నారు. ఆమె నిబద్ధత చూసి చిత్రబృందమంతా ఆశ్చర్యపోయిందని తెలిపారు. ఈ చిత్రం కోసం అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ కెచా ఖంపక్డీ ఆధ్వర్యంలో రష్మిక శిక్షణ పొందినట్లు డైరెక్టర్ వెల్లడించారు. బ్యాంకాకలో వారం రోజుల పాటు ప్రతిరోజూ 8 గంటల పాటు కఠినమైన యుద్ధ విద్యలను నేర్చుకున్నట్లు తెలిపారు.

# వారణాసికి ప్రపంచ మార్కెట్

## పక్కా ప్రణాళికతో చిత్ర బృందం అడుగులు



అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి తన సినిమాలతో పాన్ ఇండియా సహా... మరెన్నో సరికొత్త మార్కెట్లకి దారి వేశారు. ఆ దారి తెలుగు సినిమాలకు గత కొన్నేళ్లుగా రాచబాటగా మారింది. 'బాహుబలి' సినిమాల తర్వాత జపాన్ సహా ఎన్నో దేశాల్లో తెలుగు సినిమాలపై ఆసక్తి పెరిగింది. ఇప్పుడు అదే తరహాలో మరిన్న దేశాల్లో వారణాసిని తీసుకెళ్లేలా దర్శకుడు రాజమౌళి ప్లాన్ వేస్తున్నారు. మార్కెట్‌ను పెంచుకోవడం లక్ష్యంగా ప్రణాళికలు వేస్తున్నారు. వారణాసి' సినిమాతో మరిన్ని కొత్త మార్కెట్లనీ కొల్లగొట్టాలనే ప్రణాళికల్ని ఆ చిత్రబృందం సిద్ధం చేసింది. ముఖ్యంగా దక్షిణ అమెరికాతో పాటు, లాటిన్ అమెరికా దేశాల మార్కెట్‌పైన గురిపెట్టినట్టు తెలుస్తోంది. 'వారణాసి' కథ కూడా పలు దేశాల్లో ముడిపడినది కావడం, కథానాయకుడు ప్రపంచాన్ని చుట్టే సాహసికుడు కావడంతో... మరిన్ని కొత్త దేశాలకు, కొత్త మార్కెట్లకీ ఈ సినిమాని తీసుకెళ్లాలనే ప్రణాళికలతో 'వారణాసి' బృందం ఉంది. అందులో భాగంగానే ఇటీవల మెక్సికోలో జరిగిన కామిక కాన్‌లో సినిమాని ప్రచారం చేశారు. రాజమౌళి వీడియో సందేశంతోపాటు, 'వారణాసి' తెరవెనక సన్నివేశాల్ని అందులో ప్రదర్శించారు. తదుపరి బ్రెజిల్‌తో పాటు మరిన్ని దేశాల్లోనూ 'వారణాసి' సినిమాని ప్రచారం చేయనున్నట్టు తెలుస్తోంది. మహేశ్‌బాబు కథానాయకుడిగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రియాంక చోప్రా కథానాయికగా నటిస్తున్నారు. ఇటీవలే ఓ పాటని తెరకెక్కించారు. మే తొలి వారం నుంచి హైదరాబాద్‌లోనే కొత్త షెడ్యూల్ చిత్రీకరణ ప్రారంభం అవుతుంది. కథానాయకుడు మహేశ్ ఇతర తారాగణంపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కించనున్నారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787